www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 12 పుటలు : 60

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి పుష్య పూర్ణిమ
13-19 జనవరి 2025
వెల : ₹20/-

హైందవ శంఖారావం ప్రత్యేక సంచిక



# మా ఆలయాలు మాకు అప్పగించండి!

## విజయవాడ డిక్లరేషన్ డిమాండ్

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# స్వామి వివేకానంద జయంతి & మకర సంక్రాంతి శుభాకాంక్షలు

## SRI VIDYARANYA INTERNATIONAL SCHOOL

*Global competence with ancient wisdom*

**(Run by Sri Saraswathi Vidyapeetham - Telangana)**

Sri Sharadadhamam, Bandlaguda Jagir, Hyderabad -500086.
(Affiliated to CBSE, Affn No: 3630443, School Code: 56581)
Email: hr@svis.ind.in, svis.svp@gmail.com | www.svis.ind.in



- A CBSE school spread over 14.5 acres with a lush green environment and a huge playground with indoor and outdoor games.
- Student centric & Technology driven learning through interactive & centralised digital classrooms.
- World class infrastructure with spacious labs & library.

### National Youth Day

January 12

"*The poor, the illiterate, the ignorant, the afflicted - let these be your God. Know that service to these alone is the highest religion.*"

Remembering the great philosopher saint **Swami Vivekananda** on his birth anniversary...




www.svis.ind.in @srividyaranyainternationalschool Email: info@svis.ind.in # 9391420260/61/62/63

## VIDYA BHARATI VIGNANA KENDRA (VBVK)

### AN INTERNATIONAL SCHOOL

(RUN BY SRI SARASWATHI VIDYAPEETHAM, HYDERABAD)

*CBSE School with Value based Education'*



Hostel for Boys

13 Acre Campus

ADMISSIONS OPEN 2025-26

Nursery - VIII

- Football
- Basketball
- Cricket

- 400 mtr Running Track
- Skating Rink
- Volleyball

*Empowering Minds & Nurturing Hearts*

**SADACHARAM**

As a Core Subject
(Values from our Ancient Wisdom)

**SANSKRIT**

Compulsory Subject from Class - III

26,000+ Schools all over India | 1 Lakh+ Teachers | 30 Lakh+ Students



Nadergul, Badangpet Panchayath, R.R. Dist, Greater Hyderabad, Telangana - 501 510.

**Call : 90003 55433, 86390 34243** Email : vbvk.svp@gmail.com info@vidyabharatisv


యువతకు స్ఫూర్తి ప్రదాత
శ్రీ స్వామి వివేకానంద జయంతి
సందర్భంగా ప్రజలందరికీ
జాతీయ యువజన దినోత్సవ
శుభాకాంక్షలు
భోగి.. భోగభాగ్యాలతో.. సంక్రాంతి..సిరిసంపదలతో..
కనుమ..కనువిందుగా జరుపుకోవాలని..
మనసారా కోరుకుంటూ హిందూబంధువులందరికీ
మకర సంక్రాంతి
శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
( పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.3500** **సంవత్సర చందా రూ.750**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి


**జ**నవరి 5, 2025 చరిత్రాత్మక దినం. లక్షలాదిగా తరలివచ్చిన హిందువులు, దాదాపు 150 మంది సాధుసంతులు ముక్త కంఠంతో హిందూ ఆలయాలను ప్రభుత్వ పిడికిలి నుంచి విడిపించాలని నినదించారు. 'మన దీక్ష–దేవాలయ రక్ష' అని గర్జించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ సమీపంలోని కేసరపల్లిలో జరిగిన హైందవ శంఖారావం నిశ్చయంగా ఆ దీక్ష కోసం పడిన తొలి అడుగు. అందుకోసమే జరిగిన తొలి మహా సమ్మేళనం ఇదే. దేశమంతటా హిందూ దేవాలయాల నిర్వహణ హిందువులకే ఉండాలని శంఖారావం నిర్ద్వంద్వంగా ప్రకటించింది. ఈ మేరకు ఆమోదించినదే తొమ్మిది అంశాల 'విజయవాడ డిక్లరేషన్'.

హిందూ దేవాలయాల మీద దాడుల గురించి చర్చించడం అంటే వేయేళ్ల విషాదాన్ని సమీక్షించుకోవడమే. మధ్య యుగాల ముస్లిం మతోన్మాదం నుంచి, స్వతంత్ర భారతంలోను హిందూ ధార్మిక సంస్థలు, ఆలయాలు దాడులకు, వివక్షకు గురికావడం ఇంకా పెద్ద విషాదం. కానీ హిందూత్వ భావన అజరామరమైనది. కాబట్టి దెబ్బ తిన్నా తిరిగి నిలబడడం దాని చరిత్రలో ఒక భాగమైంది. తొమ్మిది అంశాల ఆ ప్రకటన న్యాయబద్ధమైనది. రాజ్యాంగబద్ధమైనది. ఎన్నో సందర్భాలలో కోర్టులే ఇచ్చిన తీర్పుల మేరకు హిందూ దేవాలయాలలో ప్రభుత్వ జోక్యం తగ్గాలని, ఆలయ ఆచారాలలో అధికారుల ఆదేశాలు తగవని, గుడులపై, శోభాయాత్రలపై దాడులు ఆపాలని కోరడం న్యాయబద్ధం కాక మరేమిటి?

సెక్యులరిజం పేరుతో హిందూత్వ మీద వివక్ష ఒక వాస్తవం. హిందూ దేవాలయాల మీద ప్రభుత్వాల అజమాయిషీ పెరిగిన క్రమం, ఫలితంగా హిందూ ఆలయాలకు ఎదురైన అస్తిత్వ సమస్య ఇందుకు నిదర్శనం. 19 శతాబ్దం ఆరంభం నుంచే హిందూ దేవాలయాల మీద ప్రభుత్వాల జోక్యం ఉంది. బెంగాల్, మద్రాస్, బొంబాయి ప్రావిన్సలలో 1810–1817 మధ్య వచ్చిన చట్టాలతో ఈ ఆధునిక గ్రహణం మొదలయింది. ఆ చట్టాల ప్రకారం ప్రభుత్వం ఆలయాల పాలనలో చొరబడవచ్చు. అదెందుకూ అంటే, ఆలయాల ఆదాయం దుర్వినియోగం కాకుండా నిరోధించడానికట. హిందువులు సాంస్కృతిక కేంద్రాలుగా, ఆధ్యాత్మిక నిలయాలుగా భావించే ఆలయాలలో నిధుల దుర్వినియోగాన్ని చూపించి దొడ్డి దోవన జోక్యం మొదలయింది. తరువాత హిందూ ధర్మ కేంద్రాలకు సెక్యులరిజం అంటించడానికి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం

శాలివాహన 1946 శ్రీ క్రోధి పుష్య పూర్ణిమ

## లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

**మా ఆలయాలు మాకు అప్పగించండి!**

6లో



ధారావాహిక నవల

**తూర్పు-పడమర**

– గన్నవరపు నరసింహమూర్తి

24లో

ప్రత్యేక వ్యాసం

**సంక్రాంతి సౌఖ్యకాంతి**



50లో

అందరికి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

# జాగృతి

## సంపాదకీయం

1863 చట్టం చేసింది. అసలు హిందూ ధార్మిక సంస్థలలో సెక్యులరిజం ప్రశ్న ఎందుకు వస్తుంది. అవి స్వతహాగా మత సంస్థలు కదా! ఆ విధంగా ఆలయాలపై ధర్మకర్తలకు ఉన్న అదుపును ప్రభుత్వం కబ్జా చేసింది. ఆలయాల నిర్వహణలో సాధారణ పరిపాలనా నియమాలను అమలు చేసేందుకు చారిటబుల్ అండ్ రెలిజియస్ ట్రస్ట్సు చట్టం (1920) తీసుకువచ్చారు. ఇంతకంటే క్రూరమైన చట్టం మద్రాస్ రెలిజియస్ ఎండోమెంట్స్ యాక్ట్ (1925). దీనితో హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్స్ బోర్డ్ పుట్టుకొచ్చింది. దీనికి చట్టబద్ధ అధికారాలు కూడా ఇచ్చారు. ఆలయాల వ్యవహారాలలో చట్టాలూ, నియమాలూ రూపొందించే

# విజయవాడ డిక్లరేషన్

అధికారం దీనితో స్థానిక పాలనా యంత్రాంగాలకి వచ్చింది. అంటే కేంద్ర స్థాయి నుంచి కింది స్థాయి వరకు వేలు పెట్టవచ్చు. స్వతంత్రం వచ్చిన తరువాత భారత లా కమిషన్ సిఫారసులతో ఒక చట్టం తెచ్చారు. అది తమిళనాడు హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్స్ (టీఎన్ హెచ్ఆర్ అండ్ సీఈ) చట్టం 1951కు పదును పెట్టడమే. దీనితోనే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాటుకు అవకాశం వచ్చింది. అదే సమయంలో బిహార్ హిందూ రెలిజియస్ ట్రస్ట్సు చట్టం, 1950ను ఆ రాష్ట్ర శాసన సభ ఆమోదించింది. అన్నీ గుడుల స్వతంత్ర ప్రతిపత్తిని హరించినవే.

ఈ ధోరణిని హిందూ సమాజం ప్రతిఘటించకుండా ఉండడం ఎలా? ప్రభుత్వ కబంధ హస్తాల నుంచి ఆలయాలకు విముక్తి కల్పించాలన్న పోరాటం ఇప్పటిది కూడా కాదు. దానికీ ఆరున్నర దశాబ్దాల చరిత్ర ఉంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1959లో ఇందుకు సంబంధించి తొలి తీర్మానం చేసింది. ప్రపంచ ప్రఖ్యాత కాశీ విశ్వేశ్వరుడి ఆలయ నిర్వహణ హిందువులకు అప్పగించాలని అఖిల భారతీయ ప్రతినిధి సభ (ఏబీపీఎస్) 1959లోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ పోరాటంలో ఒక వెలుగురేఖ 2023లో మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ అజమాయిషీ సరికాదన్న వాదన బలం పుంజుకుంటున్న తరుణంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది.

ఈ పోరాటంలో కొన్ని విజయాలు కూడా ఉన్నాయి. కానీ ప్రభుత్వాల వైఖరితో అవి మరుగున పడ్డాయి. శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా, అనైతికతకు తావు లేనంతకాలం, ఆరోగ్య రక్షణకు సహకరిస్తున్నంత కాలం స్వతంత్రంగా నిర్వహించుకునే హక్కు ఆర్టికల్ 26(డి) మేరకు హిందూ ధార్మిక సంస్థలకు ఉంటుందని శిరూర్ వర్సెస్ ఎండోమెంట్స్ కమిషనర్ మద్రాస్ కేసు (1954)లో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఆ సంస్థల పాలనను క్రమబద్ధీకరించే అధికారం మాత్రం ప్రభుత్వానికే దఖలు పరించింది. కొన్ని పరిధులు ఉన్నా రతీలాల్ ప్రాణ్‌చంద్ గాంధీ వర్సెస్ బొంబాయి రాష్ట్రం 1954 కేసులో విషయాలు కూడా కీలకమైనవి. మతాచారాల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోలేదని దీని సారాంశం. అలాగే దేశంలో లౌకికత్వానికి సవాలు విసిరే కోర్టు నిర్ణయం పన్నాలాల్ బన్సీలాల్ పిట్టి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసు (1996)లో జరిగిందనిపిస్తుంది. ఆలయాల నిర్వహణలో వంశ పారంపర్య హక్కులు ఉండవన్న చట్టాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. కానీ ఇదే చట్టాన్ని అన్ని మతాలకు వర్తింపచేయాలన్న వాదనను తోసిపుచ్చింది. ఇది వివక్ష ఎందుకు కాదు? 1977 నాటి స్టానిస్‌లస్ వర్సెస్ మధ్యప్రదేశ్ కేసులో ఆర్టికల్ 25 ప్రకారం మతాన్ని ప్రచారం చేసుకునే హక్కు ఉన్నా, అది మతాంతరీకరణలకు అనుమతించడం లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఇక 1987 నాటి చల్లా కొండయ్య సిఫారసులు తెలుగు నాట ఆలయ వ్యవస్థపై శరాఘాతమే. ఇవన్నీ హిందూ ఆలయ వ్యవస్థను బలహీన పరిచినవే.

ఈ దుస్థితి నుంచి దేవాలయాలకు విముక్తి కల్పించాలన్న శంఖారావం డిక్లరేషన్‌ను అంతా ఆహ్వానించాలి. ★






40లో

కథ

**గృహ ప్రవేశం**

– రమాదేవి కులకర్ణి





| | | |
|---|---|---|
| దేవాదాయ చట్టాన్ని రద్దు చేయండి! | – | 12 |
| వీహెచ్‌పీ యుగావసరం: ఆప్టే | – | 16 |
| పరమాచార్య చేయి పట్టుకుని సాగిన పరిషత్ | – | 35 |
| వారేవ్వా.. బూమ్ బూమ్ బుమ్రా...! (క్రీడ) | – | 42 |
| సంక్రాంతికే అసలైన సందడి! (సినిమా) | – | 46 |
| నిన్నటి మిత్రులే ఇప్పుడు శత్రువులు (అంతర్జాతీయం) | – | 52 |
| వారఫలాలు | – | 56 |
| పదరసం | – | 57 |



# ‘మా ఆలయాలు మ

## ప్రభుత్వాలకు విజయవాడ హైందవ శంఖారావం

హిందూ దేవాలయం అంటే భగవంతుడి నివాసం. హిందూధర్మానికి ఆధారం, ఆలంబన ఆలయమే. కాబట్టి హిందూ దేవాలయాలను ప్రభుత్వ అజమాయిషీ నుంచి తప్పించి, వాటి నిర్వహణ బాధ్యత హిందువులకు అప్పగించాలంటూ ప్రతిజ్ఞ చేసింది విజయవాడ హైందవ శంఖారావం. ‘మన దీక్ష–ఆలయాల రక్ష’ నినాదంతో జరిగిన సమ్మేళనం చరిత్రాత్మకమే. ఆ మూడు హిందూ దేవాలయాలను అప్పగించమంటున్నాం, అప్పగించకుంటే మా ముప్పయ్‌వేల ఆలయాలను మేం స్వాధీనం చేసుకుంటాం అని మూడున్నర దశాబ్దాల క్రితమే విశ్వహిందూ పరిషత్ చేసిన ప్రతిజ్ఞ ఈ మహా సమ్మేళనంలో ప్రతిధ్వనించింది. దాదాపు 150 మంది సాధుసంత్‌లు, పీఠాధిపతులు, ఆధ్యాత్మిక మేరువులు; మూడు లక్షల మంది హిందూ బంధువులు ఈ ప్రాంగణంలో అక్షరాల గుడుల స్వేచ్ఛ కోసం సమర శంఖం పూరించారు. ఆ భీషణ, భీష్మ ప్రతిజ్ఞకు ‘జైశ్రీరామ్’ అంటూ ముక్తకంఠంతో ఆమోదం ప్రకటించారు. ఈ మేరకు చట్ట సవరణలు జరగాలని సమ్మేళనం ప్రభుత్వాలను కోరింది. గుడులన్నీ మన పూర్వికులు నిర్మించినవి. వాటిని నిర్వహించే హక్కు, అర్హత మనవేనని పీఠాధిపతులు అక్షరాలా గర్జించారు. అన్యాక్రాంతమైన దైవమాన్యాలను సుప్రీంకోర్టు తీర్పు మేరకు తిరిగి అప్పగించాలని ఈ మహా సమ్మేళనం కోరింది. చట్టాలూ నిబంధనలు అంటూ అర్చకులను అధికారులు అవమానిస్తే, ఆచారాలను శాసిస్తే సహించేది లేదని






# ...కు అప్పగించండి!'

## ...డిమాండ్.. జాతీయ, ధార్మిక పోరుకు వీహెచ్‌పీ పిలుపు

హెచ్చరించింది. ధర్మకర్తల మండళ్లలో, ఆలయ పాలనా వ్యవస్థలలో అన్యమతస్థులను, నాస్తికులను, ఎడారి మతాల, హిందూ వ్యతిరేకులను జొప్పించి, హిందూధర్మాన్నీ, సంప్రదాయాన్నీ భంగపరిచే ప్రయత్నాలు ఇక సాగబోవని ప్రకటించింది. ఇప్పటికే తిష్ట వేసి ఉన్నవారిని తొలగించాలని ప్రభుత్వాలను కోరామని తెలియచేసింది. దసరా, వినాయక చవితి వంటి పండుగలపై ఆంక్షలు, శోభాయాత్ర కదలికల మీద నియంత్రణ సహించేది లేదని కూడా ప్రకటించింది. అన్నింటికి మించి, హిందూ ఆలయాల ఆదాయాలను ధర్మ పరిరక్షణకే వినియోగించాలని సమ్మేళనం నినదించింది. మన దేవాలయాల మీద బానిస సుల్తాన్ల ఉన్మాదాన్ని నిరోధించాం, మొగల్ పాదుషాల విధ్వంసం నుంచి కాపాడుకున్నాం.భారతీయ ధార్మిక కేంద్రాలను రక్షించుకున్నాం! కానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచిపోతున్నా, హిందూ దేవాలయాలకు మాత్రం ఎందుకు స్వేచ్ఛ ఇవ్వడం లేదని ప్రతి సాధువు, ప్రతి పీఠాధిపతి, ప్రతి ఆధ్యాత్మికవేత్త ప్రభుత్వాలను నిలదీసిన ప్రతిసారి లక్షలాది హిందూ బంధువులు 'జైశ్రీరాం' అని నినదిస్తూ వారికి సంఘీభావం ప్రకటించారు. సర్వేజనాః సుఖినోభవంతు అని దీవించే హిందూ దేవాలయాలకు ఎందుకీ బంధిఖానా? అని సాధు సమాజం ప్రశ్నించింది. విజయవాడ హైందవ శంఖారావం వేదిక నుంచి వెలువడిన తొమ్మిది సూత్రాల ప్రకటన ముమ్మాటికీ ధర్మరక్షణ పోరాటానికి మోగిన యుద్ధభేరి.






జనవరి 5, 2025, ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా సాగింది శంఖారావం కార్యక్రమం. సాంస్కృతిక కార్యక్రమాల తరువాత మధ్యాహ్నం 12.30లకు వేద పఠనంతో శంఖారావం ఆరంభమైంది. జ్యోతి ప్రజ్వలనం, శంఖారావాలతో పాటు పూర్తి సంప్రదాయ పంథాలో మూడుసార్లు ఓంకారం జపించారు. తరువాత యంవైదికా మంత్ర దృశః పురాణ అన్న శ్లోకం పఠించారు. ఆపై అయోధ్య రాములవారిని స్మరించుకుంటూ 13 పర్యాయాలు శ్రీరామ జయరామ జయజయ రామ అన్న మంత్రాన్ని అంతా కలసి ఉచ్చరించారు.

విజయవాడకు సమీపంగా, గన్నవరం విమానాశ్రయానికి చేరువలో ఉన్న కేసరపల్లి ఈ చారిత్రక ఘట్టానికి వేదికైంది. గంటగంటకు హిందూ బంధువుల సంఖ్య పెరిగిపోతూనే ఉంది. అందరిలోనూ సారూప్యంగా ధర్మరక్షణ దీక్షకు సంసిద్ధత స్ఫుటంగా కనిపించింది. వృద్ధులు పెద్ద సంఖ్యలో సమ్మేళనానికి ఓపికగా వచ్చారు. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండ. అయినా సమ్మేళనం అదే ఉత్సాహంతో దిగ్విజయంగా సాగింది. ఉర్రూతలూగించే సాధువుల, పీఠాధిపతుల, ఆధ్యాత్మికవేత్తల ఉపన్యాసాలు, వాటికి ఉప్పొంగిన జనసందోహం 'జైశ్రీరామ్' అంటూ స్పందించిన తీరు అపూర్వం. ధర్మానికి జరుగుతున్న అపచారాల గురించి స్వాములు ఏకరువు పెడుతుంటే ఆవేశంతో 'భారత్ మాతాకీ జై' వినిపించిన ఘోష అనిర్వచనీయం. హిందువులలో ఐక్యమత్యానికి మించి ఏర్పడుతున్న ఏకత్వానికి ఈ ముక్తకంఠంతో వెలువడిన నినాదాలు సాక్ష్యం పలికాయి. కాషాయ వస్త్రధారులు కొందరైతే, కాషాయ పతాకధారులు కొందరు. కాషాయ తలపాగాలతో మరికొందరు. అన్ని లక్షల మంది హాజరైనా గందరగోళం లేదు. నిర్వాహకులు ముందే విన్నవించినందుకు కాబోలు, ఎక్కడా అపరిశుభ్ర వాతావరణమూ కనిపించలేదు. ఇంతమందికి నిరంతరం మంచినీళ్లు అందించడం మరొక విశేషం. ఇవికాక మజ్జిగ, చిరుతిళ్లు కూడా నిర్వాహకులే స్వచ్ఛంద సేవకుల ద్వారా అందించి ప్రశంసలు మూటగట్టుకున్నారు. అక్షయపాత్ర వారి భోజన వసతి గురించి ఎంత చెప్పుకున్నా తరగదు. అటు శాస్త్రీయ మూలాలు ఉన్న కళారూపాలు, జానపద ప్రదర్శనలు, గిరిజన నృత్యాలు, విచిత్రవేషాలు, డప్పుల వాద్యాలు కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశాయి. మట్టివాసనతో ప్రాంగణం గుబాళించేటట్టు చేశాయి. ప్రాంగణమంతా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరలతో ప్రతివారు సంతృప్తి చెందారని అనిపిస్తుంది. స్వచ్ఛంద సేవకులే స్వయంగా వచ్చి, అందరి నొసట గంగ సిందూరం అలంకరించారు.

ముందురాత్రి నుంచి ప్రాంగణానికి హిందూ బంధువులు చేరుకోవడం కనిపించింది. ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల నుండి దాదాపు మూడు లక్షల మందికి పైగా హిందువులు పాల్గొన్నారని అంచనా. కొందరు ఆరులక్షలని అంచనా వేశారు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కోశాధికారి శ్రీ గోవిందదేవ్ గిరి మహారాజ్ ముఖ్య అతిథిగా వేంచేశారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్యవక్తగా శ్రీ శ్రీమన్నారాయణ త్రిదండి చిన్నజీయర్ స్వామి పాల్గొన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి, శ్రీ కమలానందభారతి సహా 150కి పైగా సాధుసంతులు వేదికను అలంకరించారు. అందుకే ఉప్పొంగిన కాషాయ అలలా ఉన్న ఆ వేదికకు ఎందరో దూరం నుంచే ప్రణామాలు చేయడమూ కనిపించింది. విశ్వహిందూ పరిషత్ అఖిల భారత అధ్యక్షులు శ్రీ అలోక్ కుమార్, అఖిల భారత సంస్థాగత కార్యదర్శి శ్రీ మిలింద్ పరాండే, అఖిల భారతీయ సంయుక్త కార్యదర్శి శ్రీ కోటేశ్వరశర్మ, పాల్గొ న్నారు. వీహెచ్‌పీ కేంద్రీయ కార్యకారిణి సదస్యులు వై. రాఘవులు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, సినీ గేయరచయిత అనంత్ శ్రీరామ్, కొండవీటి జ్యోతిర్మయి, వీహెచ్‌పీ ఆంధ్రప్రదేశ్ నాయకులు తనికెళ్ల సత్యరవికుమార్ సాధుసంతులకు, శంఖారావానికి విచ్చేసిన అశేష హిందూ బంధువులకు ఘనస్వాగతం పలికి, సభను నిర్వహించారు.




గోకరాజు గంగరాజు

మధ్యాహ్నం 12.30కు ప్రారంభమై సాయంత్రం ఐదుగంటల వరకు స్వామీజీలు సందేశాలు వినిపించారు. తరువాత హైందవ శంఖారావం డిక్లరేషన్‌ను వేదిక నుంచి వినిపించారు. దీనికి పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వినిపించాయి. తరువాత భరతమాతకు హారతి ఇచ్చి, సభను ముగించారు.

శంఖారావం డిక్లరేషన్ హిందూ సమాజ ఆత్మ గౌరవానికి సంబంధించిందని వేరే చెప్పనక్కరలేదు. చరిత్ర సాక్షిగా శతాబ్దాలుగా హిందూ దేవాలయాల మీద, ధర్మం మీద, హిందువుల మీద సాగుతున్న దాడులు, వివక్ష, జరుగుతున్న అన్యాయాలు ఇకపై సాగవని డిక్లరేషన్ 'సెక్యులర్' ప్రభుత్వాలను హెచ్చరించింది. అందుకే ఇది చరిత్రాత్మకం. అయోధ్య ఆలయం కోసం పోరాడాం. న్యాయపోరాటంలో గెలిచి భవ్యమందిరం కట్టుకున్నాం. ఇప్పుడు అద్భుతంగా నిర్వహించుకుంటున్నాం. కాబట్టి మిగిలిన ఆలయాలను కూడా మనమే నిర్వహించుకోవాలి. మనం కట్టుకున్నాం వాటిని, మనమే నిర్వహించుకుందాం అని ప్రకటించింది డిక్లరేషన్. ఇది హిందువులను మరొక ఆత్మ గౌరవ పోరాటం దిశగా వేగంగా అడుగులు వేయించగలిగిన స్ఫూర్తిని అందించేదే.

**తొమ్మిది అంశాలు ఇవి**

1.హిందూ దేవాలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలి.

2. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇచ్చే విధంగా చట్ట సవరణ చేసే లోగా, దేవాలయాలలో పూజ, ప్రసాద, కైంకర్య సేవలను అత్యంత భక్తిశ్రద్ధలతో నాణ్యతతో నిర్వహించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

3. హిందూ దేవాలయాలలో, ఆ ఆలయాలు నిర్వహిస్తున్న సేవా సంస్థలలో పనిచేస్తున్న అన్యమత



ఉద్యోగులను తక్షణం తొలగించాలి.

4.హిందూ దేవాలయ ట్రస్టు బోర్డులలో, హిందూ ధర్మంపై శ్రద్ధా భక్తులతో ధర్మాచరణ చేసే రాజకీయేతర ధార్మిక వ్యక్తులను మాత్రమే నియమించాలి.

5.హిందూ దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడడం, ఇప్పటికే అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకుని, ఆలయాలకు అప్పగించే బాధ్యత ప్రభుత్వం తీసుకుని, వెంటనే చర్యలు చేపట్టాలి.


6.హిందూ దేవాలయాల ఆదాయాన్ని హిందూ ధార్మిక ప్రచారానికి, హిందూ సమాజ సేవలకు, ధార్మిక సేవలకు మాత్రమే ఉపయోగించాలి. ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించరాదు.

7.హిందూ సమాజంపై, దేవాలయాలపై, ఆస్తులపై, వ్యవస్థలపై వివిధ పద్ధతులలో అన్యాయంగా, చట్టవిరుద్ధంగా దాడులు చేస్తున్న వారికి ప్రభుత్వం ,ప్రజా ప్రతినిధులు, పోలీసులు రక్షణ కల్పించే ప్రయత్నాలు చేయకూడదు. దాడులు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని, శిక్ష పడేలా చూడాలి.

8.వినాయక చవితి, దసరా, హనుమజ్జయంతి వంటి ఉత్సవాలపై ప్రభుత్వం అక్రమ ఆంక్షలు, ఆర్థిక భారాన్ని విధించరాదు. ఈ ఉత్సవాలకు ముందుగా ప్రభుత్వం హిందూ సమాజ ప్రతినిధులైన హిందూ ధార్మిక పెద్దలతో, ధార్మిక సంస్థలతో కలిసి కూర్చుని మాట్లాడి ఉత్సవాల నిర్వహణపై నిర్ణయాలు చేయాలి.

9.హిందూ దేవీదేవతల ఊరేగింపులు, శోభాయాత్రల మార్గాలు, సమయాలు, తేదీలు, విధానాలపై ప్రభుత్వం అక్రమ ఆంక్షలు విధించరాదు.

బ్రిటిష్ ఇండియా కాలంలో మసీదుల ముందు బాజాలు మోగించరాదని, శుక్రవారాలలో మసీదుల ముందుగా హిందువులు ఊరేగింపులు జరపరాదని ముస్లింలు ఆంక్షలు విధిస్తే దానికి ప్రభుత్వ సమర్థన ఉండేది. స్వతంత్ర భారతదేశంలో అంతకు మించి హిందువులు మతం విషయంలో, హక్కుల విషయంలో వివక్షను ఎదుర్కొంటున్నారు. కోర్టులు కూడా కొన్ని వివాదాలలో హిందువులకు న్యాయం చేయలేదన్న అపవాదును నెత్తిన వేసుకున్నాయి. గర్భగుడిలో ఎలాంటి సేవలు జరగాలో చెప్పడానికి సెక్యులర్ ప్రభుత్వ ప్రతినిధి ఎవరు? ఎలాంటి ప్రసాదాలు నైవేద్యం పెట్టాలో వాళ్లెలా చెబుతారు? హిందూ దేవతలను నిరంతరం దూషిస్తూ, ప్రసాదాలు తాకడానికీ ఇష్టపడని ఎడారి మతాల వారికి హిందూ దేవాలయ పాలక వ్యవస్థలో, దుకాణాలలో ఎందుకు చోటిస్తున్నారు? ధర్మకర్తల మండళ్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఎందుకు మార్చేశారు? ప్రతి హిందూ దేవాలయాన్ని వ్యాపార కేంద్రంగా ఎందుకు



తనికెళ్ల సత్యరవికుమార్

మలిచేశారు? పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడులతో పాటు దేశంలోని చాలాచోట్ల ప్రభుత్వాలు మైనారిటీలను సంతృప్తి పరచడం కోసం హిందువుల ధార్మిక జీవనం మీద ఆంక్షలు విధిస్తున్న మాట దాచేస్తే దాగని సత్యం. మత కల్లోలాలు జరిగితే హిందూ దేవస్థానాలకు ఎందుకు తాళాలు వేశారు? సంభాల్‌లో కదలిన డొంక చెబుతున్న వాస్తవాలు ఇవే కదా! పశ్చిమ బెంగాల్‌లో, కేరళలో కొన్నిచోట్ల భారత శిక్షాస్మృతిని సవాలు చేస్తూ షరియా అమలవుతున్న సంగతి ఎవరు దాచగలరు? పశ్చిమ బెంగాల్‌లో హిందువుల పండుగ, మైనారిటీల పండుగ వస్తే మైనారిటీలకు పెద్ద పీట, హిందువులకు ఆంక్షలు ఒక నిజం కాదా? రంజాన్‌లకు ప్రభుత్వాలు విందులు ఇస్తాయి. మక్కా యాత్రకు డబ్బులు పెడతాయి. కానీ ఆదాయానికి మూలం మాత్రం మెజారిటీలు. అంటే హిందువులు. ఈ దేశంలో అంతఃకరణ మేరకు మతాంతరీకరణలు జరగడం లేదన్నదీ నిజమే. విదేశాల మీద ప్రేమను పెంచుతున్నారు. భారతీయత మీద ద్వేషం పెంచుతున్నారు. దేశ విభజనకు వాతావరణం సృష్టిస్తున్నారు. ఆలయాల మీద దాడులు, హిందువుల మనోధైర్యాన్ని, నిబ్బరాన్ని పడగొడుతున్నారు. ఇది ఆగాలి. అది ఆలయాల రక్షణతో ఆరంభం కావాలి. ఆలయాలు మా పూర్వీకులు నిర్మించారు. ఇప్పుడు మేం నిర్వహించుకుంటాం అని చెబుతున్న హిందూ సమాజం. దీనికి ప్రభుత్వాలు అంగీకరించాలి. దశల వారీగా హిందూ సమాజం కోరికను తీర్చే ప్రయత్నం ఆరంభించాలి. అయోధ్యలో హిందువుల పోరాటం, విజయం కూడా చరిత్రాత్మకమే. అలాంటి మరొక చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడానికి చరిత్ర పుటలు తొందరపడుతున్నాయి. విజయవాడ డిక్లరేషన్ ఇదే గుర్తు చేస్తున్నది. హిందూ బంధువులు ఈ డిక్లరేషన్‌ను నిత్యం స్మరించుకోవాలి. ఇందుకోసం జరుగుతున్న, జరగబోయే పోరాటాలలో భాగస్వాములు కావాలి.

- డా. గోపరాజు నారాయణరావు
డా. ఆరవల్లి జగన్నాథ స్వామి






# గుడి హిందూ జీవనాడి

**ముఖ్య అతిథి, అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి, గోవింద దేవగిరి మహరాజ్**

హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద మొదటి బహిరంగ సభను హైందవ శంఖారావం పేరుతో విశ్వహిందూ పరిషత్ నిర్వహించింది. మహనీయులైన సాధుసంతులు, పీఠాధిపతులు, వీహెచ్‌పీ నేతలు ఇందులో తమ డిమాండ్‌ను స్ఫుటంగా వినిపించారు. అందుకు హేతువులను కూడా ఘాటుగానే సభ దృష్టికి అదే సమయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఇవి మనం

“నేను సభా ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఛత్రపతి శివాజీ నాటకం ఒక వేదికపై ప్రదర్శిస్తున్నారు. ఈ దేశ సమస్యలను శివాజీ మనకు ఇచ్చిన స్ఫూర్తితో సాధించడం సులభమే. ఆయన రణ, పాలనా చాతుర్యాలు ఆయన కోసం కాదు. దేశ కల్యాణం కోసం.” అంటూ ఉపన్యాసం ప్రారంభించారు, శంఖారావం ముఖ్య అతిథి, అయోధ్య తీర్థ




క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి శ్రీ గోవిందదేవ్ గిరి మహరాజ్. “తేజస్సు తూర్పు నుంచి వస్తుంది. అదే భారతదేశం ప్రపంచానికి అందించిన జ్ఞానజ్యోతి. శాస్త్రాలు, సాధువులు, గోమాత, తీర్థయాత్రలు, దేవాలయాలు అనే ఐదు అంశాల ఆధారంగా ఏర్పడింది అని అన్నారు. “దేవాలయం భగవంతుడి నివాసం. మన సంస్కృతికి మూలస్తంభం. జ్యోతి వెలుగులో అక్కడ భగవంతుడిని దర్శిస్తాం మనం. కాబట్టే అది కేవలం దేవాలయం కాదు. సాంస్కృతిక కేంద్రం. అందుకే మన దేవాలయాలను రక్షించి తీరాలని ప్రతిజ్ఞ చేయడం కోసం మనం ఇక్కడకు వచ్చాం” అని చెప్పారు. దేవాదాయ శాఖను రద్దు చేయాలని స్వామి గోవింద్ దేవ్ గిరిజీ మహరాజ్ నిర్ద్వంద్వంగా ప్రకటించారు. భారత్ భద్రతను భౌగోళిక శ్రేయస్సుతో అనుసంధానం చేస్తున్న హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. “వెలుగు తూర్పు దిక్కునే ప్రభవిస్తుంది. ఆ వెలుగే భారత్.. దానికి ఆధ్యాత్మికత జీవనాడి. అందుకు ఆధార భూతమైన, భగవంతుడి నివాసమైన ఆలయం మన సంస్కృతికి మూలాధారం. దేశంలోని ఆలయాలు దేదీప్యమానంగా వెలిగేందుకు వాటిపై ప్రభుత్వ పెత్తనం పోవాలి. ఒకనాడు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాలుగా విలసిల్లిన ఆలయాలు, వాటి పాలక మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలు కావడం శోచనీయం. ఆ విధానానికి స్వస్తి పలకాలి. వాటిపై ప్రభుత్వ అజమాయిషీ రద్దయి, హిందూ ధార్మిక సంస్థలు, ధర్మాచార్యుల పర్యవేక్షణ కిందికి రావాలి. అయోధ్య భవ్య రామ మందిరం అందుకు నమూనా. ఆలయ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం లేదు. అర్చకుల ఎంపిక నుంచి అర్చనలు, ఉత్సవాలు పూర్తి పారదర్శకంగా జరుగుతూ అయోధ్య విశ్వ సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లుతోంది. రోజుకు సగటున 2.50 లక్షల మంది భక్తులు బాలరాముడిని ప్రశాంతంగా దర్శించుకుంటున్నారు. ఆ తరహాలో హైందవులు భక్తి శ్రద్ధలతో ఆలయాలను నిర్వహించుకొనే వాతావరణం ఏర్పడాలి. విశ్వకల్యాణం కోసం పాటుపడే భారత్ సుభిక్షంగా,సురక్షితంగా ఉంటేనే ప్రపంచం సుఖశాంతులతో ఉంటుంది. వాటికోసం అహరహం ఉద్యమించిన చైతన్యదీప్తి ఛత్రపతి శివాజీ మహరాజ్. ఆయన వీరత్వం, సాధుత్వం, చాతుర్యం, లోకకల్యాణ అభిలాష భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలంటూ సనాతన ధర్మం,ఆలయ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేద్దాం” అన్నారు దేవ్‌గిరి మహరాజ్. ★






నిర్మించుకున్న దేవాలయాలు, మనమే నిర్వహించుకుందాం, ఆలయాల మీద ప్రభుత్వ అజమాయిషీని సహించం అన్నదే అందరి ఉపన్యాసాల సారాంశం. ఇవి కొత్త సాంస్కృతికోద్యమానికి వెలుగు ధారలు అవుతాయంటే అనుమానం ఉండనక్కరలేదు. స్వాముల వారి గుండె లోతుల్లోనుంచి వచ్చిన ఆ మాటలు ప్రతి హిందూ బంధువును చేరాయనే అనుకోవాలి కూడా. హైందవ శంఖారావం వేదిక మీద నుంచి పలువురు దివ్య పురుషులు ఇచ్చిన సందేశాలను క్లుప్తంగా జాగృతి పాఠకులకు అందిస్తున్నాం.


# ప్రభుత్వ పెత్తనం ఏమిటి?

**ప్రధానవక్త చిన జీయర్‌స్వామి ప్రశ్న**

“మహారాజులు, జమీందార్లు దేవాలయాలు నిర్మించి, లక్షల ఎకరాల భూములిచ్చి, లక్షల విలువైన ఆభరణాలిచ్చి ఆలయాల పోషణకు వ్యవస్థలు ఏర్పాటు చేసారు. ఆలయాలు ఎండోమెంట్స్ విభాగం చేతిలోకి వెళ్ళిపోయాక అవన్నీ కరిగిపోయాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 15లక్షల ఎకరాల భూములకు గాను 4.5లక్షల ఎకరాలు మాత్రం మిగిలాయి. ఆలయాలకు సంబంధించి నిర్ణయాలు ఎవరు చేయాలి? అది అడగడానికే మీరు వచ్చారు. అది ఎవరిని అడగాలో తెలియడానికే విశ్వహిందూ పరిషత్ ఈ సభ ఏర్పాటు చేసింది” అని అన్నారు ప్రధాన వక్త శ్రీమన్నారాయణ త్రిదండి చిన జీయర్ స్వామి. “పూజ వ్యవధి పైనా, ప్రసాదం పరిమాణం పైనా ప్రభుత్వాధికారుల ఆంక్షలు దారుణం. వారి వ్యవహారశైలి వల్లే హిందువులు ఇతర మతాల్లోకి మారిపోతున్నారు. మన గుడులు నిర్వహించుకోవడం మనకు చేతకాదా? ఆలయ నిర్వహణ ఆలయ సంప్రదాయాన్ని బట్టి, విధానాన్ని బట్టి, స్థానిక ఆచారాలు, కట్టుబాట్లను బట్టి జరగాలి. ఆలయ సంప్రదాయాలను పాటించని అధికారులను పక్కకు తొలగించవలసిందే. దేవాలయాల ఆస్తులను వెనక్కు తిరిగి ఇప్పించాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తక్షణం అమలు చేయాలి” అన్నారు. “స్థానికులు/ప్రజలు, దాతల సహకారంతో నిర్మితమైన ఆలయాలపై ప్రభుత్వ అజమాయిషీ తీవ్ర అభ్యంతరకరం. దేవుడికి అర్చన వేళలు, అర్చన విధానం, ప్రసాదాలు వంటి వాటి నిర్ణయంలో ప్రభుత్వ అధికారుల పెత్తనం కూడదు. అది అతి పెద్ద ఆలయం తిరుమల కావచ్చు.. చెట్టు కింద అమ్మవారి గుడి కావచ్చు. ఆలయ ప్రతిష్ఠాపన నిర్వహించిన ధర్మాచార్యుల సలహా సంప్రదింపుల ప్రకారమే అర్చనాదులు జరగాలి. వారు తీసుకొనే నిర్ణయాలను అధికారులు తమ పరిధికి లోబడి అమలు చేయాలి. అలాంటప్పుడు దేవాదాయ శాఖ ఉనికి పట్ల అభ్యంతరం ఉండదు. ఆలయాల నిర్వహణకు సంబంధించి నిర్ణయాలు ఎవరు చేయాలి? అని ఈ శంఖారావం స్ఫూర్తితో నిగ్గదీయాలి. అన్యాక్రాంతమైన




భూములను, ఇతర ఆస్తులను సుప్రీంకోర్టు తీర్పు మేరకు తక్షణం ఆయా ఆలయాలకు అప్పగించాలి. ఏ ఇతర మతంలోనూ లేని ‘ధార్మిక వ్యాపారం’ ఆలయాలలోకి చొచ్చుకు వచ్చింది. దైవ దర్శనంలో ధనిక, సామాన్యుల విషయంలో వ్యత్యాసం చోటు చేసుకుంటోంది. తిరుమల లాంటి క్షేత్రాలలో అతి ప్రముఖులు, ప్రముఖులకు దర్శనం సులువుగా దక్కుతుండగా, సామాన్యులు రోజుల తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి. ఈ తీరుతెన్నులతోనే ఇతర మతాలలోకి చేరికలు పెరుగుతున్నాయి” అని విమర్శించారాయన. ★



శంఖారావం వేదికపై ఆధ్యాత్మిక శిఖరాల అభివాదం.. చినజీయర్, గణపతి సచ్చిదానంద

# ఆలయాలను హిందువులే కాపాడుకోవాలి!

**గణపతి సచ్చిదానంద స్వామీజీ**

దేశంలో ప్రతి ఆలయం గొప్ప గొప్ప దాతలు కట్టించినదేనని, అలాంటి ఆలయాలను మన తరం రక్షించుకోవాలని మైసూరు దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపునిచ్చారు. హిందూ సంస్కృతికి 5120 సంవత్సరాల చరిత్ర ఉంది. హిందూరాష్ట్రం దేవలోకం అని విదేశీయులే చెబుతుంటారన్నారు. ఎన్నో పుణ్య నదులు, పర్వతాలు ఇక్కడ ఉన్నాయి కాబట్టే దేవుడే అవతారాలు దాల్చడానికి ఈ భూమిని ఎంచుకున్నాడు. ఇక్కడ పుట్టడం మన అదృష్టమని అన్నారు. హైందవ ధర్మం ఇచ్చిన ఈ పిలుపు దిగంతాలకు చేరాలని, మన ప్రార్థన పరమాత్ముడికి చేరాలని ఆకాంక్షించారు. ఒక్క నినాదం శక్తి ఆ ప్రాంతంలో దశాబ్దాల పాటు నిలిచి ఉంటుందని ప్రకటించారు.

“పతన దిశలో పయనిస్తున్న సంప్రదాయాలను పరిరక్షించుకోవడం మన సమష్టి బాధ్యత. ఎందరో రాజులు, దాతలు అందించిన ఆలయాలను కాపాడుకోవాలి. సంప్రదాయ వేడుకలను విస్మరిస్తూ, ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం, కేక్ కోయడం, జన్మదిన వేడుకల సందర్భంగా కొవ్వొత్తులను ఊదడం (ఆర్పడం) తగదు. ఆలయ పరిరక్షణ లక్ష్యంతో విశ్వహిందూ పరిషత్ శంఖారావం చేసింది. శంఖం అంటేనే విజయం. సనాతన ధర్మపరిరక్షణ లక్ష్యంతో చేపట్టిన ఈ మహోద్యమం విజయవంతం కావాలి. అవుతుంది”

# దేవాదాయ చట్టాన్ని రద్దు




**భువనేశ్వరీ పీఠాధిపతి కమలానంద భారతి**

దేవాదాయ ధర్మాదాయ చట్టం రద్దు మన ప్రథమ, ప్రధాన డిమాండ్ అని భువనేశ్వరీ పీఠాధిపతులు స్వామి కమలానంద భారతి పిలుపునిచ్చారు. అటు చెణుకులు, ఇటు అగ్గిరవ్వల సమ్మేళనంగా ఆయన ఉపన్యాసం ఇలా సాగింది.

“ఇంతకాలం ఉపేక్షించిన ప్రజలలో ప్రశ్నించే తత్వం ఈ శంఖా రావం నుంచే బలపడాలి. రాజులు, జమీందారులు కట్టించిన గుళ్లూ గోపురాలపై ప్రభుత్వ పెత్తనం ఏమిటి? చట్టం పేరులోనే లోపం ఉంది. ‘హిందూ’ శబ్దంతో చట్టాన్ని ఉచ్చరించడానికి ప్రభుత్వానికి మనస్కరించడంలేదు. దేవాలయాల స్వయం ప్రతిపత్తిని తిరిగి పొందేందుకు హిందూ బంధువుల మధ్య ఐక్యత అవసరం. అవగాహనా లోపంవల్లనే ఆలయాలపై దాడులు జరుగుతున్నాయి. ఆలయ వనరులు దోపిడీ, దుర్వినియోగ మవుతున్నాయి. భాగ్యనగరం శివారు శంషాబాద్ ప్రాంతంలో వేలాది ఎకరాలు దేవుడి మాన్యాలు ఆక్రమణల పాలు కావడం ఒక ఉదాహరణ. ఆ కేసును ప్రభుత్వం అటకెక్కించింది. దేవుడి దర్శనం, ప్రసాదాల కోసం టికెట్లను సినిమా టికెట్ల తరహాలో విక్రయించడం దారుణం. పురాణాలపరంగా పరిశీలిస్తే, శ్రీమహా విష్ణువు దశావతారాలలో ఏడు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవే. కనుక ప్రభుత్వం రాష్ట్రాన్ని ‘దేవ భూమి’గా ప్రకటించి,ఆధ్యాత్మికతను పటిష్టపరచాలి. దక్షిణాన తిరుపతి నుంచి ఉత్తరాన శ్రీకూర్మం దాకా ఆధ్యాత్మిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలి. దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనాలను సహించబోం” అని స్వామి కమలానంద భారతీ స్పష్టం చేశారు. హిందూ సమాజం అంతా కృష్ణ పరమాత్మ సుదర్శన చక్రం అవ్వాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అన్ని చోట్లా దేవాలయాల ఉనికి కనిపిస్తూనే ఉందన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా హిందువులందరూ అయోధ్య కరసేవకి కదిలారని గుర్తు చేశారు.

ప్రభుత్వం నుంచి దేవాలయాలను విముక్తి చేయాలని విజయవాడకి లక్షలాది మంది హైందవులు కదిలివచ్చారని, ఇందుకు కొందరు కుతకుత లాడిపోతున్నారని, దీనికి విజయవాడే






అన్నారు దత్త పీఠాధిపతి. మన ధర్మాన్ని మనమే పాలించుకోవాలని, మన ఆకాంక్షలను దత్తాత్రేయుడు నెరవేర్చుగాక అంటూ ఆశీర్వాదాలు అందించారు.

# చేయండి!

నిదర్శనమని పేర్కొన్నారు. దేవాదాయ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం తెలుగు రాష్ట్రాల్లో దేవాలయ బోర్డులపై హిందూ అన్న పదం తీసేశారని, దీనిపై వెంటనే ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రజల అవసరాల విషయంలో ధర్నాలు, నిరసనలు చేస్తున్నారని, కానీ.. దేవాలయాల విషయంలో ఎన్ని తప్పులు జరిగినా సమాజం నిలదీయడం లేదన్నారు. దేవాలయంలో జరుగుతున్న తప్పులపై ప్రభుత్వాలను నిలదీయాలని, ఇది వెంటనే ప్రారంభం కావాలని సూచించారు.


షామీర్‌పేటలోని రాముడి దేవాలయ భూములను అమ్మేస్తే... అందరూ ఉద్యమం చేశారని, దీనిపై జస్టిస్ వెంకట్రామిరెడ్డి కమిషన్ వేశారన్నారు. కానీ.. దానికి సంబంధించిన రిపోర్టులను ఇంకా బయటపెట్టలేదన్నారు. దేవాలయ భూముల్లో అనేక నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందని విమర్శించారు. దేవాలయాల్లో హుండీ సంస్కృతిని ప్రభుత్వం ప్రోత్సహించి, డబ్బులను లాగుతోందన్నారు. దీనిపై హిందువులు ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.

# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి!

**శైవ పీఠాధిపతి శివస్వామి**

సనాతన ధర్మంలో గోవుకు విశిష్టస్థానం ఉందని, గావో విశ్వస్య మాతరః. విశ్వానికే తల్లి గోవు అని శైవపీఠం శివస్వామీ అన్నారు. వేదాలలో 1331 సార్లు గో ప్రస్తావన వస్తుందని, క్షీరసాగర మథనంలో గోవు ఆవిర్భవించి పంచగోవులుగా మారి ఆ కామధేనువే భూమి మీద గోమాతగా జన్మ నిస్తుందని పేర్కొన్నారు.

హిందూధర్మంలో గోవుకు విశేషమైన ప్రాధాన్యం ఉందని, శ్రీకాకుళం నుంచి చెన్నై వరకూ ఎంతో గోవధ జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని రక్షించడానికి గోసంరక్షకులు ప్రయత్నించి నప్పుడు ఎన్నో నాటకాలు మొదలవుతాయని, ఫిర్యాదు చేసినవారిపైనే కేసులు పెడుతున్నారని మండి పడుతున్నారు. ఈ హైందవ శంఖారావం వేదిక మీద నుంచి ఒక సంకల్పం చేసుకుందాం.. గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలని సంకల్పం చేద్దామని, అఖండభారత నిర్మాణమే ధ్యేయంగా ప్రయత్నం చేద్దామని శివస్వామీ పిలుపునిచ్చారు. గోమాత దేవాలయ మంత పవిత్రమైంది. లోకకల్యాణం, మానవ మనుగడ కోసం నిర్వహించే యజ్ఞాలు, గృహ సంబంధిత శుభకార్యాలలో గోవు ప్రధాన పాత్ర పోషిస్తోంది. నేడు ఈ గోవుకే రక్షణ లేకుండా పోతోంది. అనేక ప్రధాన ఆలయాలకు అనుబంధంగా ఉన్న గోశాలల నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. వీటిపై ఫిర్యాదు చేసినా బాధ్యులపై చర్యలు శూన్యం. గోరక్షణకు ప్రభుత్వం ఇకనైనా దృష్టి సారించాలి. గోసేవకు, గోసంరక్షణకు ప్రతి ఆలయానికి కనీసం అయిదు ఎకరాల స్థలం కేటాయించాలి. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి అని కోరారు.






హైందవ శంఖారావం

# శంఖారావంలో 'అల్లూరి'



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వేషధారణతో, అయోధ్య రామ మందిర నమూనా రథంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సోమేశ్వరం నుంచి వచ్చిన అడబాల దుర్గాప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మోరికి చెందిన మిత్రుడు ఏలూరి సుబ్బారావుతో వచ్చిన అడబాల మాటల్లోనే... 'ఆలయాల సంరక్షణ అందరి కర్తవ్యం. వాటిని కాపాడుకోలేకపోతే మానవ మనుగడకే అర్థం ఉండదు. దేవాలయాలు, వాటి ఆస్తులను కాపాడేందుకు విశ్వహిందూ పరిషత్, ఇతర ధార్మిక సంస్థలు చేస్తున్న కృషి స్ఫూర్తితో పాదయాత్ర చేపట్టాను. గత నెల (డిసెంబర్) 8న స్వగ్రామంలో బయలుదేరి ఈ సభా స్థలానికి చేరుకున్నాను. ఈ యాత్ర దైవ సంకల్పం, అదృష్టం కూడా'







నృత్య ప్రదర్శన ఇచ్చిన 'కనకదుర్గ నృత్య మందిర్' (విజయవాడ)కు చెందిన బాలికలు



హైందవ శంఖారావం సభకు రావడం అదృష్టంగా భావిస్తున్నాం. ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఆలయాలను కాపాడుకోవాలి. మన ఆలయాల ఆదాయాన్ని హిందూ ఉద్ధరణకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలి.

– మేఘన, శ్రుతికీర్తన, ప్రేరణ.
పామూరు, ప్రకాశం జిల్లా



వయసుతో నిమిత్తం లేకుండా స్వచ్ఛంద సేవకురాలుగా శంఖారావంలో పాల్గొన్న ఒక మాతృమూర్తి.






# విశ్వహిందూ పరి
## ఆంధ్రశాఖను ప్రారంభి

"సేవ చేయడం మహాభాగ్యం. దీనజన సేవయే భగవంతుని సేవ. మనస్సులో ఈ ఆర్ద్రత ఉన్నవారు విశ్వహిందూ పరిషత్‌లో చేరాలి. ప్రపంచంలో హిందువులు ఎక్కడెక్కడ ఉన్నా వారికి మన సేవ అందించాలి. గ్రామ గ్రామాన పరిషత్ శాఖలు స్థాపించాలి. పదిమంది హిందువులుంటే అక్కడ ఒక పరిషద్ శాఖ ప్రారంభించాలి."

అని విశ్వహిందూపరిషత్ ఆంధ్రశాఖకు ప్రారంభోత్సవం చేస్తూ జగద్గురువులు కంచి కామకోటి పీఠాధిపతులు ప్రజలకు సందేశం ఇచ్చారు. ఉత్సవం రాజమండ్రిలో హిందూ సమాజం ఆవరణలో సెప్టెంబర్ 17వ తేదీ సాయంత్రం జరిగింది.

**స్వామివారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు :**

"సేవ చేయడం మహాభాగ్యం. 'పుట్టాము, పెరిగాము. దేవుడు సంకల్పించినపుడు పోతాము' అంటే లాభం లేదు. మనం జీవించడానికి భూదేవి సస్యములు ఇస్తోంది. సూర్యభగవానుడు వర్షం కురిపిస్తున్నాడు. భగవత్కృపవల్ల మనం జీవిస్తున్నాం. కనుక తినడం, చనిపోవడం సరికాదు. సేవచేసే భాగ్యం దొరకాలి. సేవ చేయడానికి ఎంతోమంది ఉంటారు. కష్టాలకు, అవమానాలకు గురవుతూన్న, దారిద్ర్యంతో బాధపడుతూన్న ప్రజలకు, దీనులకు సేవచేయడం అవసరం.

ప్రపంచంలోని ఎన్నో దేశాలలో నేడు హిందువులు అవమానాలు. హింసలు పొందుతున్నారు. దేశ విభజన సమయంలో ఎందరో హిందువులు ఎన్నో యాతనలు అనుభవించారు. ఆఫ్రికాలో, సింహళంలో, బర్మాలో మన హిందువులు ఎన్నో బాధలు

# వీహెచ్‌పీ యుగావ

వీహెచ్‌పీ జాతీయ కార్యదర్శి ఎస్ఎస్ ఆప్టే తన సందేశంలో అనేక అంశాలు పేర్కొన్నారు. రెండురోజుల కార్యక్రమాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వాటిలోని అంశాలు:

పరిషత్ ఆంధ్ర శాఖకు జగద్గురువులు కామకోటి శంకరాచార్యులవారు ప్రారంభోత్సవం చేశారు. 1200 ఏండ్ల క్రితం ఏ జగద్గురువువల్ల హిందూ సమాజంలో నవచైతన్యం జాగృతమయిందో ఆ జగద్గురువు స్థాపించిన ఒక పీఠం అధిపతులు నేడు పరిషత్‌కు ఆశీస్సులు ఇచ్చారు.

దీని అర్థం గుర్తించండి. ఈ 1200 ఏండ్ల కాలంలో ఎందరో సుల్తాన్‌లు, రాజులు, సామ్రాజ్యాలు వచ్చాయి, పోయాయి. కాని జగద్గురు పీఠం మాత్రం అవిచ్ఛిన్నమైన పరంపరగా కొనసాగుతోంది. రాజులు, రాజ్యాలు గతించినా ధర్మరాజ్యం మిగులుతుంది. ధర్మరాజ్యానికి అధిపతి కౌపీనధారి అయిన జగద్గురువు.

పరిషత్ శాఖ ప్రారంభం కావడంతో మన కర్తవ్యం ప్రారంభమయింది. "ప్రారంభశూరః బలు దాక్షిణాత్యా" అనే అపవాదును మనం తొలగించాలి.

ఆ కర్తవ్యం ఏమిటి? భారతవర్షం ధర్మక్షేత్రం, ఇక్కడ ధర్మరక్షణ జరగాలి. దానికై హిందూ సమాజ రక్షణ జరగాలి. కాని నేడు దేశంలో స్టాలిన్ గ్రాడ్‌లు, క్రైస్తవస్థాన్, ముస్లింస్థాన్‌ల నిర్మాణానికి కృషి చేసేవారు ఉన్నారు. సమాజ రక్షణ నిర్లక్ష్యమవుతోంది, ఎందువల్ల?

క్రీ.శ.8,9 శతాబ్దాలలో మన స్వాతంత్ర్యానికి గ్రహణం పట్టింది. దేశం పరాధీనం అయింది. 1000 ఏండ్ల పరాయి పాలన తర్వాత 1947లో మనకు స్వరాజ్యం తిరిగి వచ్చింది. గత వేయి ఏండ్లలో మనం దేనిని కోల్పోయాం? మనం తిరిగి దేనిని సంపాదించవలసి ఉంది?

మొన్న మొన్న దేశ విభజన జరిగింది. అంతకు పూర్వం పర్షియా, ఇరాన్‌లు భారతవర్షం నుండి విడిపోయాయి. ఒకప్పుడు సప్తసింధు అనగా ఏడునదులు గల ప్రాంతం. తర్వాత కాలంలో పంజాబ్ అనగా ఐదు నదులు ప్రాంతం అయింది. 1947లో మరి మూడు నదులుపోయి మనకు రెండు నదులే మిగిలాయి. ఏ సింధునదివల్ల 'హిందూ' అనే పేరు వచ్చిందో ఆ సింధునది పోయింది.

మిగిలిన దేశంలో అయినా హిందువులం ఏకం కాలేమా? ఆచార వ్యవహారాలలో కొద్దిపాటి విభేదాలు ఉన్నప్పటికీ మనమంతా రామ, కృష్ణాది దేవతల పేర్లే పెట్టుకుంటున్నాం. తిరుపతి వెంకటేశ్వరుణ్ణే ఉత్తరాదివారు బాలాజీ అని పిలుస్తున్నారు. మన పవిత్ర నదులన్నీ మనల్ని కలిపి ఉంచుతున్నాము. కాని దురదృష్టమేమంటే నేడా నదీజలాల కోసం వివాదాలు ప్రారంభమయ్యాయి. మనల్ని కలిపి ఉంచిన నదులు నేడు మనల్ని విభజిస్తున్నాయి.

**మనవి 30 లక్షల దేవాలయాలు**

మన పూర్వులు 30 లక్షల దేవాలయాలు నిర్మించారు. నేడు ఈ ఆలయాలెన్నో నాశన మయ్యాయి. జీర్ణావస్థలో ఉన్నాయి. శత్రువులు మాయోపాయాలతో హిందూ సమాజం నుండి వ్యక్తులను తమలో చేర్చుకుంటున్నారు. హిందూ సమాజం అనే ప్రవాహంలో నీరు బయటికి పోతోంది. భాక్రానంగల్ ప్రాజెక్టుకు బీట వచ్చినప్పుడు పంజాబు ప్రజలకు జలప్రళయం సంభవించకుండా నాటి ప్రధాని పండిత నెహ్రూ దానికి మరమ్మత్తు చేయించారు. అదేవిధంగా గత వేయి ఏండ్లలో మన సమాజంలో నుండి ఎంతో నీరు బయటికి ప్రవహించింది. నేడు దీనికి ఆనకట్ట వేయాలి. నాడు దేశంలో అంతా హిందువులే. నేడు 16 కోట్లమంది హైందవేతరులుగా మారారు. పాకిస్థాన్‌లో 10 కోట్లు, భారత్‌లో 5 కోట్ల ముస్లింలు, ఒక కోటి క్రైస్తవులు, ముస్లింలు మన దైవ విగ్రహాలను ధ్వంసం చేస్తూనే ఉన్నారు. మహారాష్ట్రంలో వినాయకచవితికి ఊరేగింపుపై దాడులు జరగడం పరిపాటి అయింది. వీరు కాక దేవుడు, ధర్మం లేదనే సామ్యవాదులు ఇంటింటిలో తయారవుతున్నారు. కనుక ధర్మరక్షణకు సమాజ రక్షణ జరగాలి.

దీనికై బానిసత్వ కాలంలో ఏర్పడిన

# షత్తును గ్రామ గ్రామాన విస్తరించండి
## స్తూ కామకోటి పీఠాధిపతుల సందేశం

VISHVA HINDU PARISHAD
धर्मो रक्षति रक्षितः

చెందుతున్నారు. దీనులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకుని తమ కష్టాలను లెక్క చేయకుండా వారికి ఉదతాభక్తిగా సేవచేయడం మన కర్తవ్యం.

ఏయే దేశాలలో హిందువులున్నారో తెలుసుకోవాలి. మన కుటుంబాలలోనివారే నేడు భిలాయ్‌లో, రూర్కెలాలో దూరప్రాంతాలలో పనిచేస్తున్నారు. వారి యోగక్షేమాలు మనం విచారిస్తాం. అదేవిధంగా విదేశాలలోని హిందువులకు ఒక సంఘం. ఇక్కడ ఒక సంఘం. వారి సేవకు తగు ఏర్పాట్లు ఇవన్నీ జరగాలి.

పెద్దవాళ్లే సేవచేయడానికి అర్హులని కాదు. ఎవరైనా సేవ చేయవచ్చు. దీనికొక చిన్నకథ ఉన్నది. ఒక చిన్న కాలువలో మర్రి ఆకుమీద ఉన్న ఒక చీమను ఒక కోయిల రక్షిస్తుంది. చీమ ఆ ఉపకారానికి ప్రత్యుపకారం చేస్తానంటుంది. దానికా పక్షి 'నీవు నాకేం సహాయం చేయగలవు' అని ఫక్కున నవ్వింది. ఒక బోయవాడు ఆ పక్షిమీదకు తన బాణం గురిపెట్టాడు. ఆ చీమ అతనిని కుట్టింది. బాణం గురి తప్పింది; 'శక్తి లేనివాడు సేవ చేయడానికి వీలు లేదు అని నేనన్నది చాలా పొరపాటు' అని ఆ పక్షి చీమతో అన్నది.

హిందువులు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారంతా మన కుటుంబం. హిందువులు ఎక్కడెక్కడ ఉన్నా వారందరికీ మన సేవ అందించాలి. మనస్సులో ఆర్ద్రత ఉన్నవారు విశ్వహిందూపరిషత్‌లో చేరాలి. ప్రతి గ్రామంలో పరిషద్ శాఖలు స్థాపించాలి. 10మంది హిందువులు ఉన్నచోట విశ్వ హిందూపరిషత్ శాఖ స్థాపించాలి.

సేవ చేయని రోజు పనికిరానిరోజు దీనజనసేవయే భగవంతుని సేవ. ఆఫ్రికా ఖండంలో, మారిషస్‌లో, సింగపూర్‌లో, మలయాలో హిందువులున్నారు. అమెరికాలో, కెనడాలో హిందువులున్నారు. వారందరికీ మన సేవ అందాలి.

ఆంధ్రప్రాంత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన సంఘటన ఇది. కొన్ని శతాబ్దాల తర్వాత హిందూ సమాజం గురించి ఆలోచించడం దాని ప్రగతిని గురించి నిర్ణయాలు తీసుకోవడం నేడు జరుగుతోంది. ★

# సరం: ఆప్టే



మాలిన్యాలను మన మనసుల నుండి మన ఇళ్ల నుండి, మన ఆలయాల నుండి తొలగించాలి వాటిని తిరిగి పవిత్రం చేయాలి.

మనకు ధర్మం గురించి, మతం గురించి మరొకరు నేర్పనవసరంలేదు. సహజీవన సిద్ధాంతాన్ని ఒక్క భారతదేశమే ప్రతిపాదించగలదు. చైనా దాన్ని స్వీకరిస్తుందనుకున్న పండిత నెహ్రూ చివరకు అది వెన్నుపోటు పొడిచిందని అంగీకరించారు.

కనుక సనాతన ధర్మాన్ని, ఆధునికతను మేళవించి యుగపరివర్తన చేయవలసిన అవసరం ఉన్నది. దానికై అవతారం ఎత్తడానికి భగవంతుడు సిద్ధంగా ఉన్నారు. అయితే ఏ ఇంటిలో అవతారం ఎత్తాలి? మన మనసులను, గృహాలను పరిశుద్ధం చేసుకోవడం ద్వారా యుగ పరివర్తనకు భూమిక నిర్మించాలి. అన్ని రంగాలలో స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాలి. ఈ పని ప్రభుత్వం చేయజాలదు. మనమే చేయవలసి ఉంది. అట్టే యుగ పరివర్తనయే విశ్వహిందూ పరిషత్ ఆశయం.

**మొదటి ఆశీస్సులు కంచి పీఠంవారివే**

ఆప్టే మరొక సమావేశంలో ఇలా ప్రసంగించారు: "విశ్వహిందూపరిషత్ స్థాపన హిందూ పద్ధతిలో జరిగింది. జగద్గురువులు, ఆచార్యులు, సాధుసంత్‌ల ఆశీస్సులతో అది ప్రారంభమయింది. ఈ సంస్థ స్థాపనకు మార్గదర్శనం కోసం మొదట కంచి కామకోటి పీఠాధిపతులు వద్దకు వెళ్లారు. సంస్థకు మొదటి ఆశీస్సు వారిది. ఆ తర్వాత మిగతా జగద్గురువులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు, మాస్టర్ తారాసింగ్ ప్రభృతులు తమ ఆశీస్సులు అందించారు. ఆ విధంగా ప్రపంచ హిందువులను గురించి ఆలోచించే ఒక సంస్థకు అంకురార్పణ జరిగింది.

పరిషత్ ఉద్దేశం ఏమిటి? వేయి ఏండ్ల బానిసత్వం వల్ల మన సమాజం విచలితం, విభ్రాంతం అయింది. విదేశం, విధర్మీయ ప్రభావం మనల్ని పెడత్రోవ పట్టించాయి. మన ఆచరణలో, ఆలోచనలలో మార్పు వచ్చింది. 5000 ఏండ్ల మన జాతిని కలిపి ఉంచిన సంస్కృత భాషపై కన్న 150 ఏండ్లు స్వభాషలపై సవారీ చేసిన ఆంగ్ల భాషపైన నేడు మనలో కొందరికి మమకారం ఉండడం ఈ దుస్థితిని సూచిస్తోంది.

1200 ఏండ్ల సంఘర్షణ తర్వాత మనం స్వతంత్రులం అయినాం. 1200 ఏండ్ల మొత్తం చరిత్ర కలిగిన జాతులు ప్రపంచంలో ఎన్ని ఉన్నాయి? స్వరాజ్యం తర్వాత దాస్య కాలంలోని భ్రమలను తొలగించి జాతి ఎలా ముందుకు పోవాలో ఆలోచించడం కర్తవ్యం అవుతోంది.

అయితే ఈ పని ఎవరు చేయాలి? ప్రభుత్వం



Enriched with Vitamins A,D&E
PRIYA®
GOLD
+F
FORTIFIED
WITH VITAMIN A&D
ప్రియా గోల్డ్
రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్
రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్
ఫిల్టర్డ్ వేరుశెనగ (పల్లీ) నూనె
కమ్మదనాల
అమ్మ చేతి
అద్భుతం !
A product from
SANTHOSHIMATHA GROUP OF INDUSTRIES
MOBILE : 9848160792
Website : www.priyagoldoils.com
Availabe Packs : 500ml | 1 Ltr Pouch | 1,2,3 & 5 Ltr Pet Bottle | 5Litre HDPE Jar

# శాస్త్ర విజ్ఞానం హిందూత్వంవైపు పురోగమిస్తోంది



జటావల్లభుల

పరిషత్ ఆంధ్రశాఖ అధ్యక్షులు జటావల్లభుల పురుషోత్తం ప్రసంగిస్తూ శాస్త్ర విజ్ఞానం పెరిగినకొలదీ ఇతర మతాలు క్షీణించిపోతాయనీ, హిందూమతం మరింతగా విశ్వవ్యాప్తం అవుతుందనీ అన్నారు.

మహానుభావులు నాగరికతను, మతాన్ని వికసింపజేస్తారనీ, పశు ప్రాయులు (బార్బేరియన్స్) దానిని నాశనం చేయజూస్తారనీ పాశ్చాత్య పండితుడు సి.ఈ.ఎమ్. జోడ్ వ్రాశారు. ఇతరులు మనపై దురాక్రమణ జరపడానికి కారణం మన మతంలో లోపం కాదని స్పష్టమవుతోంది.

వాస్తవానికి వర్ణాశ్రమ ధర్మాల వల్ల హిందూ మతం హైందవ నాగరికత నేటికీ నిలచి ఉన్నాయి. మహమ్మదీయమతం అనేక దేశాలను ఆక్రమించింది. అనేక మతాలను గెంటివేసింది. తూర్పు ద్వీపాల్లో ఇతర మతాలు నాశనం అయ్యాయి. మహమ్మదీయుల కత్తి వల్ల, క్రైస్తవుల కుతంత్రం వల్ల కాని ప్రభావితం కాకుండా ఈ దేశంలో హిందూ మతం నిలచింది. దీనికి కారణం వర్ణాశ్రమ ధర్మాలు, కర్మకాండ, సాంఘిక వ్యవస్థ, వేదాలలో విశ్వాసం.

అయితే ఇతర మతాలు మన మతంపైకి విజృంభించడానికి కారణం మనలో రక్షణ చైతన్యం (డిఫెన్స్ కాన్షస్‌నెస్) లేకపోవడం, ఇతరులు మన మతాన్ని, మన దేవుళ్లనూ తడుతూ ఉంటే 'మనకెందు కులే' అని ఊరుకునే దౌర్భాగ్యం పట్టింది మనకు. ఈ దుస్థితి తొలగాలి.

ప్రపంచంలో శాస్త్రీయ పరిశోధనలు ప్రపంచ చరిత్ర హిందూ మత మూల సూత్రాలను సమర్థించే దిశలో సాగుతున్నాయి. ఈ సమయంలో విశ్వ హిందూ పరిషత్ అనే మహాసంస్థ ఉద్భవించడం బ్రహ్మానందంగా ఉన్నది. ఎందరో ఉన్నతోద్యోగులు, శాసనసభ్యులు ఇదే భావాన్ని వ్యక్తిగతంగా నాకు వ్యక్తం చేశారు. పుష్కర స్నానం చేస్తున్న కమ్యూ నిస్టులు, సోషలిస్టులు నాకు కనబడుతున్నారు. ప్రపంచ మేధావులలో హిందూమతం యెడ ఆదరణ పెరుగు తోంది. ప్రపంచంలోని ప్రతి మేధావి హిందువు అయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఇట్టి తరుణంలో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భ వించింది.

**"హిందూ" శబ్ద నిర్వచనం**

'హిందూ' శబ్ద నిర్వచనంపై వాదోపవాదాలలో నికి దిగవద్దని జటావల్లభుల పురుషోత్తం ప్రతి నిధులకు హెచ్చరిక చేశారు. వేదకాలంలో మరో జాతి లేనందువల్ల 'హిందూ' శబ్దం వేదాలలో లేదని వారన్నారు. మూడవ వ్యక్తి లేనప్పుడు పేరు అవసరం లేకుండానే సంభాషణ జరగవచ్చు, ముఖ్యమైన అనేక పదాలకు–ఉదాహరణకు 'ప్రాణము' అనే దానికి నిదర్శనం లేదు. 'నా మనస్సుకు' నా ఆత్మకు దేశాంతర భక్తి ప్రపత్తులు లేవనే వ్యక్తి హిందువు అని వారన్నారు.

**శత్రు శక్తుల నిరోధం కర్తవ్యం**

హిందూ మతసంప్రదాయంలో ఏవో లోపాలున్నా యని అందువల్ల ఈనాడిలా ఉన్నామని అర్థంలేని ప్రచారాలు చేస్తున్నారని జటావల్లభుల విమర్శించారు. అలాగే ఏ మతమైతేనేం అనే మాటలలో హిందూత్వంయెడ అనాదరణ వ్యక్తం చేస్తున్నారని, ఇది పరిచయమైన దృక్పథమూ కాదు, వాస్తవమూ కాదు, హిందూత్వం పరిపూర్ణమైనట్టిదని, మహోన్నత మైనట్టిదని అన్నారు. దానిని మనం సరిగా అర్థం చేసుకొనలేకపోవడం. ఆ ప్రకారం జీవించకపోవడం అనే లోపాలతో పాటు, దీనియెడ శత్రుత్వం వహించి వ్యవహరిస్తున్న శక్తులకు వాదాలకు ఆస్కారమిస్తున్నా మని గుర్తు చేశారు. హిందూ సమాజం బాహ్య శత్రు శక్తులవల్ల దెబ్బతీయబడ్డదనే విషయాన్ని కూడా మనం విస్మరించరాదని చెప్పారాయన. మనను సరిదిద్దు కొనడంతోపాటు, బాహ్య శత్రు శక్తుల ప్రవాహాన్ని కూడా నిరోధించగలగాలి అన్నారు. "హిందువు లందరు రామాయణం, మహాభారతం, భాగవతం మున్నగువానిలో నిక్షిప్తమైయున్న ధార్మిక ప్రబోధాన్ని తెలుసుకుని జీవించాలి" అని వారు సూచించారు.

దీని గురించి ఆలోచించడం లేదు. సోషలిజం, కమ్యూనిజం, తిండి, బట్ట–ఇత్యాదులకే అది పరిమితమవుతోంది. ఆత్మను గురించి, ధర్మాన్ని గురించి దానికి పట్టదు. "ధర్మాన్ని దూరంగా ఉంచు" అనేదే దాని ధోరణి అయింది. గత 20 ఏండ్లలో దీని ఫలితం మనం అనుభవిస్తూ వచ్చాం.

కనుక స్వరాజ్యానంతరం జాతి పయనించవలసిన మార్గాన్ని నిర్దేశించడానికై కుంభమేళా సమయంలో ప్రయాగలో విశ్వహిందూ సమ్మేళనం జరపాలని నిశ్చయించారు.

ప్రయాగ సమ్మేళనం చరిత్రాత్మకం

ప్రయాగ సమ్మేళనం అద్వితీయం, చరిత్రాత్మకం. 7,8వ శతాబ్దులలో శ్రీహర్షుడు ఇట్టి సమ్మేళనాన్ని నడిపాడు. 1200 ఏండ్ల తర్వాత ముగ్గురు జగద్గురువులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు మొదలగు 20మంది ఆచార్యులు ఒకే వేదికపై ఆసీనులైనారు. జైన, సిక్, బౌద్ధ సంప్రదాయాల అధిపతులు కూడా వీరిలో ఉన్నారు. 16వేలమంది ప్రత్యేక ప్రతినిధులు సమ్మేళనంలో పాల్గొన్నారు. పరిషత్‌కు కార్యసమితి ఏర్పాటయింది. నేపాల్ మహారాజా పోషకులుగా, మైసూరు మహారాజా అధ్యక్షులుగా ఉండడానికి అంగీకరించారు.

ఆ తర్వాత పరిషత్‌కు ఒక నిబంధనావళి ఏర్పడింది. దాని ప్రకారం సాధుసంత్‌లతో కూడిన ఒక మార్గదర్శక మండలి, ఒక ధర్మకర్తల మండలి (Board of Trustees) ఒక కార్యసమితి ఏర్పడ్డాయి. జిల్లా స్థాయి వరకు సమితులు ఏర్పరచాలని నిశ్చయించారు.

ఇక పరిషత్ నిర్వహించే, నిర్వహించదగిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు బొంబాయిలో కార్పొరేషన్ చెత్తకుండీలలో రోజు సగటున 25–30 నవజాత శిశువులు దొరుకుతారు. వారిని హిందువులు తీసుకువెళ్లరు. మిషనరీలు, ముస్లింలు తీసుకువెళ్లి పోషిస్తారు. ఎవరో పొరపాటు చేయడం వల్ల జన్మించిన శిశువులే వారు. అయినా వారు మనవారే. కశ్మీరులో అపహరించిన హిందూ మహిళ తిరిగి వస్తే, ఆమెను ఎవరు స్వీకరిస్తారు? అట్టి శిశువుల కోసం, ఇట్టి మహిళల కోసం అనాథాశ్ర యాలు స్థాపించాలి. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టవచ్చు.

## విదేశీ వస్తు బహిష్కరణ మాదిరిగానే...

ఆంధ్రప్రాంత పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర ఉమామహేశ్వర పండితులు ప్రసంగిస్తూ "స్వధర్మే నిధనం శ్రేయః" అనే కృష్ణభగవానుని ఉపదేశాన్ని ప్రతినిధులకు గుర్తుచేశారు. విదేశీ పాలనను వైదొలగింపజేసినట్లే, విదేశీ వస్తు బహిష్కరణ చేసినట్లే విదేశీ మతాన్ని బహిష్కరించడం అవసరమని అన్నారు. అంతర్వేది క్షేత్రంలో వేలాది హిందూ తీర్థయాత్రికుల మధ్య క్రైస్తవ మిషనరీలు హిందూ దేవతలను నిందిస్తూ కాగితాలు పంచడం సహించరాని విషయమనీ, దేశపు దౌర్భాగ్య స్థితికి నిదర్శనమనీ అన్నారు. మనం మన పిల్లలకు హిందూధర్మం నేర్పని పక్షంలో రెండుమూడు తరాల తర్వాత క్రైస్తవం సర్వత్రా విస్తరించగలదని వారు ప్రజలకు హెచ్చరిక చేశారు.

వేదమంత్రాలతోను, ఆంధ్రప్రాంత పరిషత్ సహాయ కార్యదర్శి తాడికొండ లింగమూర్తి పాడిన "విశ్వమఖిల ముద్దరతసుమీ ప్రాషితావయం" సంస్కృత గీతంతోను ఉత్సవం ప్రారంభమయింది. శ్రీ సంపత్కుమార్ బంగ్ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. డా. సి.కృష్ణమాచారి ఉత్సవానికి పెద్దలు పంపిన సందేశాలు చదివారు. ఆహ్వాన సంఘం తరఫున త్రివేదీ వందన సమర్పణ చేశారు.

పరిషత్ ఇంతవరకు సుమారు రూ. ఐదున్నర లక్షల నిధి సేకరించింది. రూ. 3 లక్షల నిధి మిగిలి ఉన్నది. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ లలో ఆదివాసి, వనవాసి క్షేత్రాలలో పరిషత్ కేంద్రాలు ప్రారంభమైనాయి. ఒక్కొక్క జిల్లాలో ఒక వేయిమంది సభ్యులను చేర్చడం కనీస కార్యక్రమంగా పని జరుగుతోంది.

**ముఖ్యోద్దేశం ఏమిటి?**

పరిషత్ ముఖ్యోద్దేశం ఏమిటి? హిందూ సమాజం ధర్మనిష్టమైన సమాజం. అర్థనిష్ఠమైనది కాదు. పునర్జన్మ, కర్మ సిద్ధాంతం దీనికి మూల సూత్రాలు. ధర్మమే జీవనానికి ప్రేరణ, స్ఫూర్తి ఇస్తుంది. కనుక ధర్మ రక్షణ జరగాలి. వేద వ్యాసుని కాలంలో, శ్రీకృష్ణభగవానుడు గీతోపదేశం చేసిన కాలంలో ధర్మం అంటే హిందూ ధర్మమే. కాని ఇతర మతాలపై ఆక్రమణ చేసే మతాలవల్ల ఈ దేశంలో ధర్మహాని జరిగింది. 'తిండి పెడతాం. మతం మార్చుకోండి' అనే బేరంతో మత ప్రచారం జరిగింది. ఫలితంగా పశ్చిమాన జోర్డాన్ నది సరిహద్దుగా ఉన్న భారతవర్షం కుంచించుకుపోయింది. హిందువుల సంఖ్య క్షీణించింది.

ఈ ధోరణిని అరికట్టాలి. ధర్మరక్షణకై సమాజ రక్షణ జరగాలి. గత మార్చి నెలలో మద్రాసులో జరిగిన విద్వత్ పరిషత్ "హిందూర్నపతితో భవతే" హిందువు ఎన్నటికీ పతనం చెందడు అని నిశ్చయించింది. ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికై కర్తవ్య చ్యుతులైన హిందువులను కర్మతవ్య పరాయణులుగా మార్చాలి. ప్రపంచంలో ఆధ్యాత్మికత హిందువుల ద్వారానే ఉద్ధరించబడగలదు.

ధర్మం స్థిరమైనదనీ, రాజు రాజనీతి అస్థిరమనీ భీష్ముడు ధర్మరాజుకు చెపుతాడు. క్షణ క్షణం మారే రాజనీతి వల్ల ఈ పని జరుగదు. నేటి రాజకీయం మరీ అర్థరహితంగా తయారవుతోంది. ముగ్గురి కన్న ఎక్కువ పిల్లలు కన్నవారికి ప్రభుత్వ సౌకర్యాలు, సహాయాలు నిలిపివేస్తామనీ, నాల్గవ కాన్పుకు గర్భిణీ స్త్రీల సెలవు మంజూరు చేయమనీ ఇట్టి వెర్రి మొర్రి ఆలోచనలు చేస్తున్నారు రాజకీయ నాయకులు. దేవాలయాలలో పూజా విధానాదులు నిర్ణయం ఎవరో ఐ.ఏ.ఎస్. ఆఫీసరు అధీనంలో ఉండడం మరొక విపరీత స్థితి. పరిషత్‌కు విరాళాలకు రాబడి పన్ను మినహాయింపు కోసం కోరితే క్రైస్తవ మిషన్‌లకు అట్టి మినహాయింపు ఇచ్చే ప్రభుత్వం పరిషత్ పని వర్గతత్వ పూరితం (Communal) కనుక దీనికి ఇవ్వమని అంటుంది. ఇలా ఉన్నాయి నేటి రాజకీయాలు. కనుక ఇట్టి రాజకీయాలకు అతీతంగా సమాజ రక్షణకు కృషి చేయవలసి ఉంది." అన్నారు ఆప్టే.

**పీఠాధిపతులు ప్రజల వద్దకు వెళ్లాలి!**

మరొక సందర్భంలో ఆప్టే ఈ మాటలు చెప్పారు: ఆచార్యులు ప్రజల మధ్యకు వెళ్లాలని ఆప్టే మనవి చేశారు. అలాగే దేవాలయాలు, నిధులు, వాటి సద్వినియోగం అనే సమస్య ఎలా ఏర్పడిందో వివరించారు. "నేడు దేశంలో 5000 మంది క్రైస్తవ మిషనరీలు ఉన్నారు. ప్రతీ 15 మైళ్లకూ, ఒక చర్చి నిర్మించడానికి వారు పథకాలు వేశారు. వారికి విదేశాల నుండి ఏటేటా రూ. 70 కోట్లు వస్తుంది. ఒక్క బొంబాయిలో 2500 మంది 'బ్రదర్స్'కు మిషనరీలు శిక్షణ ఇస్తున్నారు. ఆదిశంకరుల జన్మస్థలం కాలడీ వద్ద గల ఒక సెమినరీలో 2000 మంది క్రైస్తవ మత ప్రచారకులు శిక్షణ పొందుతున్నారు.

అయితే ఈ చర్చిలు, మసీదులు ఇటీవలగా – అనగా 2000 ఏండ్ల లోపున వచ్చినవి. వేదకాలం నుండి ఈ దేశంలో ఆశ్రమాలు ఉండేవి. శ్రీ సి.వి. రామస్వామి అయ్యంగార్ దేవాలయాలపై సమర్పించిన నివేదిక ప్రకారం నేటికీ దేశంలో 30,000 దేవాలయాలు ఉన్నాయి. సాలీనా రూ. 10,000 ఆదాయం వచ్చే ఆలయాలు 900 ఉన్నాయి. వీటి ఆస్తులు, వీటి వ్యవస్థ ఒక పెద్ద సమస్య.

రామాయణ రామునికి దూరంగా వచ్చిన సీతకు వాల్మీకి తన ఆశ్రమంలో ఆశ్రయం ఇచ్చారు. నేడు కూడా మన ఆశ్రమాలు, మఠాలు, వలయాలు అన్నీ ఈ పనులకు ఉపయోగపడాలి. కడుపునొప్పితో

## దాతల ఉద్దేశాన్ని వమ్ము చేస్తున్న దేవాదాయ చట్టం

రెండవరోజు ఉదయం జరిగిన ప్రతినిధుల సమావేశంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు ఆంధ్రలో పరిషత్ తీసుకొనదగిన కార్యక్రమాలను గురించి సూచనలు చేశారు. పరిషద్ కార్యానికి సంబంధించి తమ భావాలను వ్యక్తం చేశారు.

ప్రార్థనానంతరం ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మిత్తంతి నరసింహమూర్తి (రాజమండ్రి) దేవాదాయ, ధర్మాదాయ చట్టాలలోని నియమ నిబంధనలు దానధర్మాలు చేసిన దాతల ఉద్దేశాలను ఎలా వమ్ము చేస్తున్నదీ వివరించారు. ధర్మదృష్టితో పుణ్యం కోసం దాతలు దానాలు ఇస్తే ఆ ధర్మాదాయాలను నిర్వహించే ప్రభుత్వం ఆధునికం చేయాలనే దృష్టితో ప్రాచీన సంప్రదాయాలలో మార్పులు తెచ్చే విధంగా ఉన్నది. తమ సంఘం ద్వారా ఆ చట్టాలలోని లోపాలను ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజెప్పడానికి జరిగిన కృషిని వారు వివరించారు. పరిషత్ ఈ పనిని చేపట్టనగుననీ, ధర్మాదాయ నిధులు సద్వినియోగం అయితే ధర్మ ప్రచారానికి సాధనాలకు కొదువ ఉండదనీ వారు సూచించారు.

ఆ తర్వాత పై సంఘం కార్యదర్శి శ్రీ కె.చంద్రశేఖర్ గుప్త (ఖమ్మం) ప్రసంగిస్తూ ఆ చట్టం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లకు ఇచ్చిన విస్తృతాధికారాలను వివరించారు. ఏఏ పరిస్థితులలో ఆ ఉద్యోగులను నియమిస్తారో చట్టంలో లేదు. ఆ అధికారి బాధ్యతలు ఎక్కడా నిర్వచింపబడలేదు. బాధ్యత లేని అధికారం గూండాయిజంగా మారుతుంది. దీన్ని అరికట్టడానికి పరిషద్ పూనుకోవాలని వారు సూచించారు.

అధ్యక్షులు శ్రీ పురుషోత్తం ఈ చట్టాల ధోరణి సర్వభక్షకంగా కానవస్తోందనీ, 'కనీస ప్రభుత్వమే ఉత్తమ ప్రభుత్వం' అన్న గాంధీజీ సూక్తికి విరుద్ధమనీ, దీనిపై కార్యవర్గం పరిశీలన జరుపుతుందనీ అన్నారు.

## పీఠాలు, మఠాలు, దేవాలయాలు పరిషత్‌లో సభ్యులుగా చేరవచ్చు

అనంతరం శ్రీ సంజీవయరాయశర్మ (ప్రొద్దుటూరు) అధ్యక్ష, కార్యదర్శులు వివిధ జిల్లాలలో పర్యటనలు జరిపి స్థానిక కార్యకర్తలకు, ప్రజలకు ప్రేరణ ఇవ్వాలని సూచించారు.

శ్రీ ఏ.ఎస్.అవధాని (మచిలీపట్టణం) పరిషద్ సభ్యులు పక్షము రోజుల కొకసారి మురికివాడలలోనో, హరిజన వాడలలోనో సమావేశాలు జరిపి, భజనలు సంకీర్తనలు నిర్వహించి, వాటిలో అక్కడి ప్రజలు పాల్గొనేటట్లు చూడాలని సూచించారు. బందరు వివేకానంద సమితివారు ఏడాది కొనసాగి దరిద్రనారాయణ పూజ జరుపుతున్నారనీ, పరిషత్ శాఖలు అట్టి కార్యక్రమాన్ని చేపట్టనగుననీ సూచించారు.

# సాధుసంత్‌లను ఏకం చేశాం

### పరిషత్ కోశాధికారి శ్రీ ఘటాటే ప్రసంగం

ప్రారంభోత్సవంలో పాల్గొనడానికై ప్రత్యేకంగా విచ్చేసిన విశ్వహిందూపరిషద్ కోశాధికారి శ్రీ ఎమ్.ఎన్. ఘటాటే అస్సాం ప్రాంత పరిషత్ సమావేశం గురించి తెలుపుతూ అస్సాం లోని 500మంది సత్రాధికారులు (మఠాధిపతులు) 300 ఏండ్లుగా ఒకచోట కలుసుకోలేదనీ, పరిషద్ వారిని కలిసి పరస్పరం పరిచయం చేసిందనీ అన్నారు.

విదేశాలలోని హిందువులకు అందించవలసిన సహకారాన్ని శ్రీ ఘటాటే తమ ప్రసంగంలో వివరించారు. “100, 150 ఏండ్ల క్రితం మేము కార్మికులుగా ఇక్కడికి వచ్చాం. మేము పేరుకు హిందువులం. కాని మాకు మన సంస్కృతిని గురించి తెలియదు. చర్చిలకు పంపండి. వారు కుటుంబాలతో వచ్చినా పోషిస్తాం. రాను పోను ఖర్చులు భరిస్తాం. అంటూ విదేశాల నుండి ఎన్నో లేఖలు విజ్ఞప్తులు వస్తున్నాయి. ప్రచారకులను పంపుతామని వారికి హామీ ఇచ్చాం. ఇంగ్లీషు వచ్చిన ప్రచారకులు కావాలి. ఆ బాధ్యతను మనం స్వీకరించాలి” అని వారన్నారు.

**భావి కార్యక్రమాలపై సూచనలు**

నాటి చర్చలను ముగిస్తూ పరిషద్ సంయుక్త కార్యదర్శి శ్రీ పిల్లా రామారావు ప్రతినిధులు తమ తమ స్థలాలలో నిర్వహించవలసిన కార్యక్రమాన్ని గురించి నిర్దిష్టమైన సూచనలు చేశారు. ప్రతి జిల్లాలో ఒక వ్యవహర్త (Convenor)ను ఏర్పరచడం జరుగుతుందనీ, ఆయన సూచనల ప్రకారం కార్యకర్తలు పనిచేయాలనీ వారన్నారు. ఒక గ్రామంలో పరిషద్ కార్యకర్త ఒకే వ్యక్తి ఉన్నప్పటికీ అతడే వ్యవహర్తగా పనిచేసి కనీస కార్యక్రమాన్ని నిర్వహించవచ్చు.

వెంటనే తీసుకోదగిన కార్యక్రమం “విశ్వ హిందూపరిషద్” పుస్తకాన్ని అమ్మడం ద్వారా పరిషద్‌ను ప్రజలకు పరిచయం చేయడం. సభ్యత్వం చేర్పించడం. “హిందూ విశ్వ” మాసపత్రికకు చందా దారులను చేర్పించడం.

సభ్యులు 15 రోజులకు ఒకసారి కలుసుకుని, భజనలు ఉపన్యాసములు జరపాలి. స్థానిక పరిస్థితులనుబట్టి తమ కార్యక్రమాలను ఏర్పరచు కోవాలి. ఇతర ధార్మిక సంస్థలతో సహకరించి పనిచేయాలి. పండుగలు జరపడం, సాధువులు, సన్యాసులు వస్తే వారిని సన్మానించడం ఇత్యాధి పనులు స్థానికంగా ఉన్న ధార్మిక సంస్థలతో కలసి నిర్వహించాలి. ఇట్టి కార్యక్రమాలద్వారా పరిషద్‌కు ఒక కార్యకర్తల బృందాన్ని నిర్మించుకోవాలి. ★

బాధపడే వ్యక్తికి దానిని తగ్గించిన వాడే దేవుడు. అతడు రాయవెల్లూరు (క్రైస్తవ ఆసుపత్రికి) వెళతాడు.

పూర్వం నలందవంటి ఆశ్రమాలలో ఆయుర్వేద చికిత్స, ఆయుర్వేదంపై పరిశోధనలు జరిగేవి. నేడు కూడా దేవాలయాలలో ఔషధాలు ఎందుకు ఇవ్వకూడదు?



కంచి, మధుర, తిరువనంతపురం ఇత్యాది నగరాలు దేవాలయ కేంద్రంగా నిర్మించినవి. దేవాలయం సమాజ జీవనానికి కేంద్రం ప్రజల అవసరాలన్నీ అక్కడ తీర్చేవారు. హైందవ జీవనానికి కేంద్ర బిందువు ఆలయమే, పార్లమెంటు కాదు.

దేశంలో 90 లక్షలమంది సాధువులున్నారు. ఈ సాధువులను ధర్మపురుషులను సమీకరించడం అవసరం. భారత సాధు సమాజ్ ప్రతి సాధువునకూ ఒక సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రతిపాదించింది. కౌపీనధారి అయిన సాధువు సర్టిఫికెట్ ఎక్కడ పెట్టుకుంటారు? ఇట్టి వెర్రిమొర్రి ఆలోచనలకు స్వస్తి చెప్పాలి. ఇందరు సాధువులలో గ్రామ గ్రామం తిరిగి ధర్మప్రబోధం చేయడానికి 2,3 వేలమంది ధర్మపురురుషులు దొరకరా? దేవాలయాలను, మఠాలను పరిషత్ కార్యాలయాలుగా చేయనివ్వండని మనం కోరాలి.

ఇలా ధర్మపురుషులు ప్రజల మధ్యకు బయలుదేరే పక్షంలో 5 ఏండ్లలో క్రైస్తవ ప్రభావాన్ని తొలగించ వచ్చు. వీరు ప్రవేశిస్తే మిషనరీలు తొలగిపోతారు. బ్రిటిషు ప్రభుత్వం 150 ఏండ్లు నాగా కొండలలోకి హిందూ మత ప్రచారకులు వెళ్లరాదని ఆంక్షలు అమలు జరిపారు. స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి తాను ప్రధానమంత్రిగా ఉండగా రామకృష్ణమిషన్‌కు అక్కడికి సన్యాసులను పంపడానికి అనుమతి ఇచ్చారు, నేడు క్రైస్తవ మిషనరీలకు అక్కడి నుండి ఉద్వాసన చెబుతున్నారు.

ఆదిశంకరులు రెండుసార్లు దేశమంతా పర్యటన చేశారు. నేటి పీఠాధిపతులు, ఆచార్యులు తమ తమ పీఠాలలో కూర్చోవడానికి వీలు లేదు. కేరళలో క్రైస్తవులు 42 శాతం ఉన్నారు. హిందువులు మేలుకొనని పక్షంలో వచ్చే జనాభా లెక్కల నాటికి క్రైస్తవులు అధిక సంఖ్యాకులు కావడం సంభవం.

ఈ స్థితిలో అందరు పీఠాధిపతులను ఒకే వేదికపైకి తేవడానికి, వారి ఆవాహన, ఆదేశం, ఆశీస్సు పొందడానికి, సాధుసన్యాసులు ప్రజల మధ్యకు వెళ్లేటట్లు చేయడానికి పరిషత్ పథకాలు వేస్తోంది. అలా ముందుకు రావడానికి అప్పుడే కొందరు అంగీకరించారు. హిందూ దేవాలయ చట్టం జైన మందిరానికి వర్తించదు, మహంత్‌లకు ప్రభుత్వాధి కారి ఆదేశాలు ఇస్తారు. ఈ పద్ధతి పోవాలి. దేవాలయాలలో చక్కని వ్యవస్థ ఏర్పడాలి.

**– ‘జాగృతి’ 25.09.1967**

# దేవాలయ వ్యవస్థకు పిడుగుపాటు



### ఏపీ ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ

1987 నాటి చల్లా కొండయ్య కమిషన్ సిఫారసులను ఆంధ్రప్రదేశ్ పూర్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం తన ప్రసంగంలో దుయ్యబట్టారు. ఆ సిఫారసులతో వచ్చిన చట్టం హిందూ దేవాలయ వ్యవస్థకు ఒక పిడుగుపాటు అని, అర్చక వ్యవస్థను అవమానించిందని అన్నారు. యాక్టు కారణంగా అర్చకులు కేవలం ఉద్యోగులుగా మిగిలిపోయారని, వారికి పదవీ విరమణ కూడా ప్రవేశపెట్టడం జరిగిందని ఆరోపించారు. అది అనుచితమని ఆయన చెప్పారు. దీని మీద పోరాడిన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు ఈ చట్టాన్ని కొండచిలవతో పోల్చిన సంగతిని గుర్తు చేశారు. ఇంట్లో పూజా మందిరం ఉండగా, గుడికి వెళ్లి ప్రార్థించవలసిన అవసరం ఏమిటని చాలామంది ప్రశ్నిస్తూ ఉంటారని, కానీ ఇంట్లో మన కుటుంబం కోసం దైవాన్ని వేడుకుంటామని, గుడిలో విశ్వకల్యాణం గురించి ప్రార్థిస్తామని ఆయన చెప్పారు. ఆలయం అంటే ఒక గ్రంథాలయం, ఒక ప్రసూతి కేంద్రం, న్యాయస్థానం, ఒక అన్న ప్రసాద కేంద్రం. కాబట్టే అది భారతీయ అస్తిత్వానికి కేంద్రమయిందని, ఆలయాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## వేదాధ్యయనమే పరిష్కారం



### కొండవీటి జ్యోతిర్మయి

ఐకమత్యం ముఖ్యమే కానీ అంతకంటే ప్రధానమైనది ఏకత్వం. భారతం, రామాయణం వంటి పురాణాల పఠనం వల్ల అది సిద్ధిస్తుంది. ఆలోచనల కంటే ఆచరణ ముఖ్యం. ఆయా ఇతిహాసాలను వ్యక్తిత్వ వికాసం కోసం చదవనవసరంలేదు. వాటి స్ఫూర్తితో ధర్మమార్గంలో నడవగలగాలి. హిందూధర్మం తరతరాలకు విస్తరించాలంటే మహిళలు వేదాధ్యయనం చేయాలి. అలా ఆ విజ్ఞానం తమ ద్వారా సంతానానికి సంక్రమిస్తుంది. మహిళలు వేదాధ్యయనానికి అనర్హులు అనడం సరికాదు. వేదం దేనిని 'చేయకూడదు'అని చెప్పలేదు. 'చేయాలి'అనే ఉద్బోధించింది. సంప్రదాయ పరిరక్షణలో భాగంగా లవ్ జీహాద్ లాంటి సంస్కృతికి దూరంగా ఉండాలి.

## పురాణాల స్ఫూర్తితో ద్వేషులకు గుణపాఠం చెప్పాలి



### మాతా శివచైతన్యానంద

హిందువుల మంచితనం హిందూ వ్యతిరేకులకు అలుసుగా మారింది. 'స్వీయ ఆరాధన సర్వ ఆరాధన' అనే విధానం వారికి ఆయుధమైంది. ఇంతవరకు సాగిన ఉపేక్ష చాలు. సనాతన ధర్మంపైనా, దేవాలయాలపైనా దాడులకు దిగే వారికి బదులు చెప్పడమే తక్షణ కర్తవ్యం. మర్యాదాపురుషుడు శ్రీరాముడు కూడా అధర్మాన్ని ఉపేక్షించలేదు. వాలి నుంచి రావణుడి దాకా దునిమి వేశాడు. వీరాంజనేయుడు శతకంఠుడి ఆటలు కట్టించాడు. ఆ పురాణపురుషుల స్ఫూర్తితో హైందవ ద్వేషులకు గుణపాఠం చెప్పాలి.



## వెండితెర వక్రీకరణలకు నా క్షమాపణలు

### సినీ గేయ రచయిత అనంతశ్రీరామ్

భారత చలనచిత్ర పరిశ్రమ తన ఆర్థిక ప్రయోజనాల కోసం హిందూయిజాన్ని పణంగా పెడుతోందని హైందవ శంఖారావం ధ్యేయగీతం (థీమ్ సాంగ్) రచయిత, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ తన ఉపన్యాసంలో ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాల్లో శ్రీమద్‌రామాయణం, మహాభారతం వక్రీకరణకు నోచుకున్న వైనాన్ని సోదహరణంగా వివరించారు. ఇలాంటి వక్రీకరణలకు వ్యతిరేకంగా గళం విప్పాలని హిందువులకు పిలుపునిచ్చారు. "సినిమాల్లో హైందవ ధర్మం మీద దాడి మూడు కోణాల్లో జరుగుతోంది. కావ్య ఇతిహాస పురాణాల వక్రీకరణ, సినిమా పాత్రలతో హైందవ ధర్మాన్ని కించపరచడం, సినీ పరిశ్రమలోని అన్యమతస్థులు తెర వెనుక చేసే దుర్మార్గాలు. చిత్రపరిశ్రమకు చెందిన వ్యక్తిగా నేను హిందూ సమాజానికి క్షమాపణ చెబుతున్నాను. హిందూ ధర్మంపై దాడి చేసే సినిమాలను ప్రభుత్వం బహిష్కరించడం కంటే ముందు ప్రజలే తిరస్కరించాలి. డబ్బులు రానప్పుడు ఏ నిర్మాతా హిందువులను వెటకరిస్తూ సినిమాలు తీయరు" అని చెప్పారు.

"సినిమా వ్యాపారంతో కూడిన కళాత్మకం, కళాత్మకతతో కూడిన వ్యాపారం. అయినా వ్యాపారమే ప్రధానాంశం. అందుకోసం వాల్మీకి, వ్యాసాదుల కావ్యాలను వినోదం కోసం వక్రీకరిస్తున్నారు. పురాణాలలో దుష్ట స్వభావ, ప్రతి నాయకుల పాత్రలకు గొప్పదనం ఆపాదించి, ఉన్నతంగా చూపించడం అభ్యంతరకరం. గత చిత్రాల నుంచి ప్రస్తుత 'కల్కి' వరకు కర్ణుని పాత్రే అందుకు ఉదాహరణ. ఈ ధోరణిపై ఇప్పటికీ స్పందించకపోతే అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి .కనుక వాటిని తిరస్కరించాలి. అప్పుడు నిర్మాతలే వాటిని బహిష్కరిస్తారు. రచయితలకూ నిబద్ధత ఉండాలి. ఒక చిత్రానికి రాసిన గీతంలో 'బ్రహ్మాండ నాయకుడు' అనే హిందూ మాటకు అభ్యంతరం చెప్పిన ఒక సంగీత దర్శకుడితో జీవితాంతం పనిచేయ కూడదని నిర్ణయించుకున్నా. హైందవ ధర్మానికి సినిమాల వల్ల జరుగుతున్న అన్యాయానికి ఈ రంగానికి చెందిన వాడిగా క్షమాపణ చెబుతున్నాను" అన్నారాయన.

HAPPY
*Makara Sankranti*



**Dr. G. Suryanarayana Raju**
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience



**Dr. D. Raghunadharao**
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

## 40+ Years of Oncology Expertise
## Asvins Cancer Care in Hyderabad
**99% Success Rate Over 1,78,000 Cancer Patients**
**Treated 63,000 Success Surgeries**

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

### Sugical Oncology Services

- Diagnostic Procedures
- Cancer Resection
- Sentinel Node Biopsy
- Oncoplastic Surgery
- Minimally Invasive Surgery
- Endocrine Surgery
- Gastrontestinal Surgery
- Head and Neck Surgery
- Skin Cancer Surgery
- Palliative Surgery
- Supportive and Reconstructive Surgery
- Surgical Management of Metastasis
- Multidisciplinary Team Care

### Medical Oncology Services

- Chemotherapy
- Targeted Therapy
- Hormone Therapy
- Immunotherapy
- Biologic Therapy
- Cancer Genetics and Genomics
- Palliative Care
- Radiation Oncology Coordination
- Survivorship Care
- Multidisciplinary Team Care

**We do All types of Radical as Well as Organ Sparing Surgeries**

SCAN ME

**Book Your Consultation Now +91 9440445775**

**6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.**

**We Expertise in Treating All Cancers** **Expert Treatment At Affordable Prices**

## అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్

6-3-903/A&B, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ 500082.
www.asvinshospitals.com +91 94404 45775

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్



ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
**డా॥ జి సూర్యనారాయణ రాజు**
M.S. MCh,FRCS,FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్



ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
**డా॥ రమణి GSV**
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ &
ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి
నెల మొదటి
ఆదివారం



ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
**డా॥ గెంటే. విక్రమ్ కుమార్**
MBBS, MD ఇమ్యునో-హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రతి
నెల రెండవ
ఆదివారం

**ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.**

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంబ కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతల, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

బ్లడ్ క్యాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసికలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

**అభినవ్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు బ్యాంకు దగ్గర, భీమవరం**
**08816 224338**

ఉదయం
గం॥ 10:30 ల
నుండి
గం॥ 2:00 ల
వరకు

**లోటస్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు బ్యాంకు దగ్గర, భీమవరం**
**08816 230555**

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు

**Satyanarayana:** +91 75698 11119

**సీత:** +91 9618161032




**చా**లా మంది విద్యార్థుల గమ్యం..జ్ఞానం సముపార్జన కాదు... అమెరికా... డబ్బు సంపాదన... చాలా మంది ఐఐటీ విద్యార్థులు కూడా మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలో ఉద్యోగాలు సంపాదించి ఆ తర్వాత జీవితాన్ని విలాసాలతో గడిపేయడం చాలా దురదృష్టకరమైన పరిణామం. 90 శాతం మంది ఐఐటీ విద్యార్థినీ, విద్యార్థులు మనదేశానికి సేవ చేయకుండా అమెరికా సేవలో తరిస్తున్నారు...

ఇవన్నీ చూస్తుంటే ఓ కవి చెప్పినట్లు


"ఎక్కడకెళుతోందీ దేశం
ఏమైపోతోంది?
హిమశైల శిఖరంపైకా
పాతాళకుహరం లోకా?" అని...కడుపు తరుక్కుపోతోంది. రాను రాను మనలో దేశభక్తి తగ్గిపోతోంది.

"నా దేశం భగవద్గీత
నా దేశం అగ్నిపునీత సీత
నా దేశం కరుణాంతరంగ
నా దేశం సంస్కార గంగ" అన్న దేశభక్తి భావన రానురాను ముఖ్యంగా విద్యార్థులలో తగ్గిపోతోంది. ఐఐటీలు లక్షల రూపాయాలు వ్యయం చేసి తయారుచేస్తున్న మేధావులు అమెరికా కోసం పనిచేయడం దేశద్రోహం కాక ఇంకేమిటి?



గన్నవరపు నరసింహామూర్తి

ఆలోచనలతో నా మస్తిష్కం వేడెక్కిపోతోంది. ఇటువంటి ఆలోచనలు వస్తే నాలో ఆవేశం పొంగుతుంటుంది. అమెరికా అభివృద్ధి చెందటానికి ఆ దేశం పౌరులు కాకుండా మనదేశం లాంటి ఇతర దేశస్తుల కృషి ఎక్కువని చెప్పవచ్చు. మన కన్నా మూడు రెట్లు వైశాల్యం గల ఆ దేశంలో మన జనాభాలోని మూడవ వంతు మంది మాత్రమే ఉండటం దాని అభివృద్ధికి కారణం అనీ మనవాళ్లు ఎప్పుడు



తెలుసుకుంటారు? ఎవరు చెబుతారు వారికి? ప్రపంచీకరణ వల్లే భారతదేశంలో విదేశీ సంస్కృతి వెర్రితలలు వేస్తూ భారతీయతను దూరం చేసిందన్నది నిష్ఠుర సత్యం. అయినా ఎవ్వరూ కొత్తనీటిని ఆపలేరు... మార్పు సహజం. ప్రపంచం ప్రతీ 20 సంవత్సరాలకూ మారుతుంటుందనీ నేనెక్కడో చదివాను. ముఖ్యంగా 20 సంత్సరాల నుంచి మనదేశం బాగా మార్పులకు లోనైంది. దానికి కొందరు సెల్‌ఫోన్లనీ, మరికొందరు టీవీలనీ, కంప్యూటర్ల నీ చెబుతుంటారు కానీ ప్రపంచీకరణన్నది వాస్తవం...

పూర్వం అమ్మాయిలకు పెళ్లవడానికి ఇంటరూ, డిగ్రీ చదివించేవారు. ఇవాళ ఆడపిల్లలను కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివిస్తున్నారు. ఇక మగ పిల్లలైతే కంప్యూటర్స్ తప్ప ఇంకొకటి చదవటం లేదు. 80 శాతం ఇంజనీరింగ్ కాలేజీల్లో కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ బ్రాంచిలే ఉంటున్నాయి. సంప్రదాయక సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ వంటివి నిరాదరణకు గురవుతున్నాయి. ప్రభుత్వ కాలేజీల్లోనే ఈ బ్రాంచ్‌లు ఉంటున్నాయి. ఇక బీఏ, బీకామ్, బీయస్సీలను ప్రపంచం మరచిపోయింది.

అందుకే నేను సివిల్ ఇంజనీరింగ్

**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన**

చదువుతున్నానంటే ప్రతీవాళ్లు ముక్కున వేలేసుకున్నవారే. చాలామంది కంప్యూటర్స్ చదివిన వాళ్లకు సివిల్, మెకానికల్ ఉద్యోగాలేమిటో కూడా తెలియవు. ప్రభుత్వ ఉద్యోగాల గురించి అసలు తెలియదు.

రెండు నెలల క్రితం సమీర కనిపించి తాను అమెరికా వెళుతున్నట్లు చెప్పింది. జీఆర్ఈలో ఆమె బాగానే స్కోర్ చేసింది. నాకు కూడా గేట్‌లో 200 లోపు రాంకు వచ్చింది. ఐఐటీలో ఎమ్‌టెక్ సీటు వస్తుంది. నెలరోజుల తరువాత మా పరీక్షలు అయిపోయాయి. ఆఖరి పరీక్షనాడు కాలేజీ వదిలి వస్తుంటే నా కళ్లంట నీళ్లు తిరిగాయి. జ్ఞానం వచ్చిన తరువాత నాలుగు సంవత్సరాల పాటు మనం చదివిన కాలేజీ మన మీద గొప్ప ప్రభావం చూపుతుందనీ మొదట్లో మా లెక్చరర్ గారి చెప్పిన మాటలు నిజమనీ ఇప్పుడు అర్థమౌతోంది.



ఇంటర్ దాకా చదువు వేరు. అప్పుడు టీన్స్ ప్రభావంలో ఉంటాము, అమ్మాయిలతో సరదాలు, సినిమాలు, షికార్లు... ఇలా సాగుతుంది. కానీ డిగ్రీ మరీ ముఖ్యంగా ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ చదువులు విద్యార్థి జీవితాన్ని బాగా ప్రభావితం చేస్తాయి. మెదడుని వికసింప చేస్తాయి. ఆలోచనలను రేకెత్తిస్తాయి. బాధ్యతలను గుర్తుకు తెస్తాయి. మన గమ్యాన్ని నిర్దేశిస్తాయి.

నేను బయటకు వచ్చేసరికి గేటు దగ్గర సమీర కనిపించింది...

"బీచ్ కెళదాం వంశీ! ఈ రోజుతో ఈ కాలేజీకి మనకు రుణం సరి... రేపట్నుంచీ మన దారులు వేరు" అంది...

నేను మౌనంగా తలఊపి ఆటోని పిలిచాను... పది నిమిషాల తరువాత బీచ్‌కి చేరాము.

బీచ్‌లో జనాలు పలచగా ఉన్నారు. చాలా మంది అప్పుడే వస్తూ కనిపించారు. ఇద్దరం నడుచుకుంటూ జనాలకు దూరంగా నిర్జన ప్రదేశానికి వెళ్లాం.

అక్కడ సముద్రపు హోరు తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది. సమీర సముద్రాన్ని చూస్తూ కూర్చుంది. నేను ఆమెను చూస్తున్నాను. సమీర ఇప్పుడు పూర్తి అందాలను సంతరించుకొని హుందాగా కనిపిస్తోంది. నాలుగు సంవత్సరాల క్రితం కాలేజీలో చేరినప్పటి కన్నా ఇప్పుడు ఆమెలో పరిణితి కనిపిస్తోంది. ముఖంలోని కళని అందం డామినేట్ చేస్తోంది.

హోరుగాలికి ఆమె పైట ఎగిరెగిరి పడుతోంది. నుదుటిని ముద్దాడాలనీ ముంగురులు చేస్తున్న ప్రయత్నాన్ని ఆమె చేతులు అడ్డుకుంటూ వమ్ము చేస్తున్నాయి. మా ఇద్దరి మధ్య మౌనం రాజ్యం ఏలుతోంది. రేపట్నుంచీ ఇక్కడికి రాలేమని ఇద్దరి గుండెల్లోని బాధ ఆ మౌనానికి కారణం కావచ్చు. అదే మెలాంకలీ. ఎంత త్వరగా చదువైపోతుందా?అనీ ఎదురు మొన్నటి దాకాచూసేవాళ్లం. కానీ పూర్తైన ఈ రోజు మాత్రం బాధగా ఉంది.

ఇప్పుడు మళ్లీ కాలేజీకి వెళ్లి చదువుకోవాలనిపిస్తోంది. కానీ అది కుదురుతుందా? సమీర ఇసుకలో ఏవో రాస్తోంది. మౌనం కన్నా గొప్ప భాష ఉండదంటారు. ఇప్పుడది నిజం అనిపిస్తోంది. మా ఇద్దరి మధ్య ఉన్న మౌనాన్ని పారద్రోలాలనీ నేనంత ప్రయత్నిస్తున్నా నోరు మూగదై దాన్ని అడ్డుకుంటోంది.

ఆ సమయంలో ఇంటర్లోని జాన్ కీట్స్ 'ode on a Grecian Urn' అనే పద్యంలోని "హెర్డ్ మెలోడీస్ ఆర్ స్వీట్ బీ బట్ దోజ్ అన్ హెర్డ్ ఆర్ సో స్వీటర్" వాక్యం గుర్తు కొచ్చింది. "వినిపించని రాగాలే, కనిపించని అందాలే " అనీ దీన్ని తెలుగులో ఎంత అద్భుతంగా రాసాడో కవి.

"సమీరా! ఏమిటాలోచిస్తున్నావు" మొత్తానికి మౌనాన్ని జయించి ఆమె నడిగాను...

"లోపల బాధని చెప్పటానికి మాటలు రావటం లేదు. కాలేజీని వదులుతున్నందుకు మనసంతా బాధగా ఉంది. కాలేజీలో ఉన్నన్నాళ్లు దాని విలువ మనకు తెలియలేదు.. ఇప్పుడు తెలిసినా ఉండలేం. వెనక్కి తిరిగి చూస్తే ఎన్నో అనుభూతులు, జ్ఞాపకాలు, ఎలా వీటిని మరచి పోవటం.". ఆమె మాట్లాడుతుంటే ఆర్ద్రత వినిపించింది...

"నాకూ అలాగే అనిపిస్తోంది సమీరా! దానికి తోడు నీతో మాట్లాడే అవకాశం కూడా రేపట్నుంచీ ఉండదు. ఇక్కడున్నన్నాళ్లు అప్పుడప్పుడు మాట్లాడుకునే వాళ్లం . మన భావాలను, ఆలోచనలను, అనుభూతులను పంచుకునేవాళ్లం. చెప్పాలంటే నాకు నువ్వు తప్ప ఇంకెవ్వరూ స్నేహితులు లేరు. అందులోనూ నువ్వు త్వరలో అమెరికా వెళ్లిపోతావన్న ఆలోచన నన్ను బాగా బాధపెడుతోంది.."

"వంశీ! దయచేసి ఆ మాట ఎత్తకు. ఆ ఆలోచన రాగానే నా మస్తిష్కం మొద్దుబారిపోతుంది.." అంది సమీర.

ఆమె మాటలు వినీ తలెత్తి చూసేను. ఆమె కళ్లలో అస్పష్టమైన తడి...

"సమీరా...! కొన్ని చేదు నిజాలను జీర్ణించుకోక తప్పదు. మన కిష్టం లేకపోయినా అవి అబద్దాలు అవవు. నువ్వు అమెరికా వెళతావన్నది కాదనలేని నిజం. కాకపోతే అది జీర్ణించుకోవడానికి సమయం పడుతుంది" అన్నాను.

"అంటే నేను అమెరికా వెళ్లిన తరువాత నాతో మాట్లాడటం మానేస్తావా?" అడిగింది సమీర.

"మాట్లాడతాను కానీ మీ నాన్నకు గానీ తెలిస్తే మళ్లీ గొడవ చేస్తాడు... అప్పుడప్పుడు మాట్లాడుతుంటానులే" అన్నాను.

"నువ్వు అమెరికా వచ్చి చక్కగా ఏ స్టాను ఫోర్డులోనో ఎమ్మెస్ చెయ్యవచ్చు కదా! నువ్వు అక్కడుంటే నాకు కూడా ధైర్యం వస్తుంది. ఆ తరువాత ఇద్దరం చదువు పూర్తైపోగానే ఇండియాకి వచ్చేద్దాం" అంది సమీర ఆశగా.

(సశేషం)

# ఆంధ్రలో విశ్వహిందూ పరిషత్

**ఎలాంటి మినహాయింపులు లేని హిందూ ఐక్య సంఘటనకు ఉద్దేశించినది విశ్వహిందూ పరిషత్. ఏ హిందువూ పతితుడు కాడు అన్న నినాదంతో మొదలైన ఈ ఆధునిక సంస్కరణోద్యమం చరిత్రాత్మమైనది. తెలుగు నేల మీద ఆ సంస్థకు శ్రీకారం చుట్టిన సందర్భంగా జాగృతి విలువైన *సంపాదకీయం* వెలువరించింది. ఆలయాల పవిత్రత, హిందూ దేవళాల విశిష్టత, దాతలు ఇచ్చిన మాన్యాల సద్వినియోగం గురించి సంపాదకీయం ప్రస్తావించింది. ప్రభుత్వ జోక్యంతో వచ్చిన మార్పులను నిరసించింది. ప్రలోభాలతో జరుగుతున్న మతాంతరీకరణలన్నీ ఆలయ వ్యవస్థ బలహీన పడిన ఫలితమేనని ఈ *సంపాదకీయం* భావించినట్టు కనిపిస్తుంది.**

గోదావరి పుష్కర సమయంలో రాజమహేంద్రవరంలో (17.9.67) వివిధ నగరాల ప్రతినిధుల, హిందూ సామాజిక కార్యకర్తల సమ్మేళనంలో విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ శివశంకర్ ఆప్టే ఆంధ్రప్రదేశమునకు పరిషత్ కార్యసమితిని ప్రకటించడంతో ఆంధ్రలో విశ్వహిందూ పరిషత్ శాఖ ఏర్పడింది. కార్యసమితిని ప్రకటింపబడగానే కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు సమ్మేళనానికి ప్రత్యేకంగా విచ్చేసి నూతన కార్యసమితిని, కార్యకర్తలను ఆశీర్వదించి వెళ్లారు. సాయంత్రం మహాసభలో స్వామివారు ప్రారంభోత్సవం చేసి శాఖను ఆశీర్వదించారు. ఆ సందర్భంలో జరిగిన వివిధ సమావేశాలలో కార్యకర్తలు కార్యవిస్తరణకు సంబంధించి, ప్రాంతంలో స్వీకరించవలసిన కార్యకలాపాలను గురించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. అదే సందర్భంలో ఎవరికి విశ్వహిందూ పరిషత్‌ను పరిచయం చేయాలన్నా ఉపకరించే ప్రత్యేక గ్రంథం స్వామి బోధనానంద పురిచే ఆవిష్కరింపబడ్డది.

సాయం సమయాలలో జరిగిన రెండు బహిరంగ సభలలోను-ప్రాంతానికి చెందిన ప్రముఖులు, సాధుసంతులు పరిషత్ శాఖను స్వాగతించారు. అత్యంతోపయోగకరమగు ప్రసంగాలు చేశారు. ప్రజలకు పరిషత్ ఆవశ్యకతను వివరించారు. ఇదంతా సువ్యవస్థితమైన శుభారంభం.

ఈ ప్రాతిపదిక కార్యకలాపాల మధ్య నూతన కార్యసమితి ప్రథమ సమావేశం జరిగింది. కార్యవిస్తరణకు వ్యవస్థా నిర్మాణానికి, కార్యకర్తల నియామకానికి సంబంధించి ఆవశ్యకమగు నిర్ణయాలు అందు తీసుకొనబడ్డాయి. వానితోపాటు కార్యసమితి రెండు అతి ముఖ్య విషయాలపై తన దృష్టిని సారించింది.

**ఒకటి :** దేవాలయాలు, ధర్మదాయ సంస్థలకు సంబంధించినది. ఈ సంస్థలన్ని ధర్మబుద్ధి, దానబుద్ధిగల దాతలచే ఏనాడో ఏర్పడ్డాయి. అందు కొన్ని నేటికీ మహోజ్వలంగా పనిచేస్తున్నా, మరికొన్ని అవి ప్రారంభింపబడిన నాటి లక్ష్యాలను కోల్పోయి ఉండడం కనిపిస్తున్నది. దాతలు ఏ ఏ ఉద్దేశాలతో ఆయా దానములు చేశారో, ఆ ఉద్దేశాలు మరుగున పడుతున్నాయి. ఏ ధర్మనిష్ఠను సమాజంలో నిలపడానికి ఆయా సంస్థలు వెలిశాయో ఆ ధర్మనిష్ఠకు తగిన ప్రాముఖ్యం ఇవ్వబడని స్థితిగతులలో కన్పిస్తున్నాయి. ఈ రంగంలోకి ప్రభుత్వం ప్రవేశించడంతో వాటి నిర్వహణలో అనేకమైన మార్పులు వచ్చాయి. వస్తున్నాయి. చట్టాలు, అధికార యంత్రాంగపు ప్రాబల్యము పెరిగి - సహజంగా అవి నిర్వహించవలసిన విధుల స్వరూప స్వభావాలు దెబ్బతినజొచ్చాయి. సమాజానికి అవి అన్నీ స్ఫూర్తి కేంద్రాలుగాను, ధర్మప్రచారక సాధనాలుగాను, ఆస్తిక్యభావ వ్యాప్తికి, ఆస్తిక సాధనకు కేంద్రాలుగా మరల తీర్చిదిద్దబడవలసి ఉంది. దేశమంతా ఉన్న దేవాలయ, ధర్మదాయ సంస్థలు అలా రూపొందించబడాలని కుంభమేళ సమ్మేళనాలలో విశ్వహిందూ పరిషత్ ఒక తీర్మానం ద్వారా ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనను ప్రాంతంలోని అవసరాన్ని పురస్కరించుకొని-ప్రాంతసమితి ఈ విషయమై దృష్టిని సారించింది. పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, ఈ విషయమై జరుగదగు పని ఏమిటో సూచించ దానికిగాను కార్యసమితి ఒక ఉప సమితిని నియమించింది. ప్రాంత ప్రజల నుండి ఈ విషయమై అభిప్రాయాలను, సూచనలను సేకరించియు స్వయంగా పరిశీలించియు కార్యక్రమ నిర్ణయమునకు కృషి చేయవలెనని ఉప సమితి సంకల్పించింది. అత్యంతయోగ్యమైన కార్యమిది.

**ఇక రెండవది :** హరిజన, గిరిజన తదితర వర్గములలో జరుగదగు కృషికి సంబంధించినది. కేంద్ర పరిషత్ ఈ విషయమై కూడా శ్రద్ధ వహించియున్నది. నేడు ప్రాంతంలో (దేశంలో కూడా) పలువురు హిందువులు - హిందూత్వము అందని స్థితిలో ఉన్నారు. నగరాలలో, గ్రామాలలో, దూరాన ఉన్న కొండలలో కోనలలో అలాంటి హిందువులు చాలామంది ఉన్నారు. అమాయక ; అజ్ఞానము, అసహాయత పేదరికముల మధ్య వారు జీవిస్తున్నారు. కాలగతిలో అట్టివారి విషయంలో ధార్మిక కార్యకలాపాలు సన్నగిల్లినవి. ధార్మికంగా వారి స్థితి న్యూనతమ స్థాయిలో ఉన్నది. ఈ స్థితిలో విదేశీ సహాయ సహకారాలతో విధర్మీయులు-వారిని ప్రలోభపెట్టిగాని, వత్తిళ్ల ద్వారాగాని - మతాంతరు లను చేయడం కూడా జరుగుతున్నది. ఆ ప్రజానీకాన్ని అలాగే వదలివేయడం సామాజికంగా అన్యాయం కావడమే గాక, ప్రమాదకరం కూడా. వారికి ధర్మప్రబోధం ఇవ్వాలి. వారికి మానవీయమైన సేవను కూడా చేయాలి. ప్రభుత్వం ద్వారాను, సమాజం ద్వారాను, ధర్మసంస్థల ద్వారాను జరుపదగు ఉపకారాలను జరిపించాలి. ప్రలోభము ద్వారా, వత్తిళ్ల ద్వారా జరుగు మతాంతరీకరణలు అనైతికములు. ఈ అనైతిక కార్యకలాపములకు గురియై మతాంతరులైనవారు తిరిగి మాతృ సమాజంలోకి చేరేందుకు ఆహ్వానము, అవకాశములు ఇవ్వాలి. ఈ విషయంలో కేంద్ర పరిషత్, వివిధ పీఠాధిపతులు తమ ఆసక్తిని ఆమోదాన్ని ప్రకటించారు. వీరందరిని ఎలా సేవించగలగాలి? ఎలాంటి సహాయం చేయ వచ్చు? చేయించవచ్చు. ఇత్యాది విషయాలపై తగు ఆలోచనలు చేసి కార్యసమితికి సలహానిచ్చేందుకుగాను మరొక ఉపసమితి ఏర్పడింది. ఈ విషయంలో కూడా ప్రజానీకపు సహకారము, అభిప్రాయములు, సూచనలను పరిషద్ కోరుతున్నది. ఇది కూడా అత్యంత యోగ్యము. ఆవశ్యకమునైన కార్యము.

ఇంతవరకు తగిన ప్రాముఖ్యమీయబడని విషయములివి. వీనిని ప్రాంత ప్రజల దృష్టికి, ఇతర సాధుసంతుల, పండితుల, ప్రముఖుల దృష్టికి తెచ్చి అందరి సహాయ సహకారములతో చేయగల్గినదంతా చేయగల్గుట పరిషత్ మీద చరిత్ర పెట్టిన కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణలో కార్యసమితి, కార్యకర్తలు సంపూర్ణ కృషి జరపగలరని, ఆ కృషికి అన్ని వర్గముల నుండి ఆవశ్యకమగు సహాయ సహకారములన్ని లభించగలవని ఆశిద్దాం. ఈ శుభసమయంలో ఆంధ్రలో విశ్వహిందూ పరిషత్ శాఖకు స్వాగతం.

**– 25.9.1967 జాగృతి సంపాదకీయం**







విజయవాడకు చెందిన 'అల్మూరి కొండ భేతాళశక్తి బృందం' ప్రదర్శించిన 'భేతాళ నృత్యం' ఉద్విగ్నంగా సాగి సభికుల కరతాళ ధ్వనులను అందుకుంది. విజయవాడ నగరపాలక సంస్థలో ఉద్యోగి నాగేంద్ర ధరించిన గంగానమ్మ వేషం విశేషంగా ఆకట్టుకొంది. మరో కళాకారుడు వాసు బేరుబడి కాళి పాత్ర పోషించారు. ఈ ప్రదర్శన గురించి నాగేంద్ర మాటల్లో... 'అమ్మవారి (గ్రామదేవత) వేషధారణ అంటే చిన్నప్పటి నుంచి ఆసక్తి. మొదట్లో ఇలాంటి ప్రదర్శనల్లో ఉప పాత్రలు వేసేవాడిని. రానురాను ప్రధాన పాత్రపై మక్కువ పెరిగింది. అలా సుమారు పదేళ్లుగా గంగానమ్మ ధరిస్తున్నాను. రెండు తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్, విజయవాడ సహా అనేక చోట్ల మా బృందం ప్రదర్శనలు ఇస్తోంది. మా గురువు అల్మూరి కొండ ప్రోత్సాహం మరువలేనిది'.



# క్యాలెండర్

# క్యాలెండర్


హిందూ విజ
JAI SRI RAM
A2


యశంఖం
హైందవ శంఖారావం


# క్యాలెండర్

# క్యాలెండర్





హిందూ స్వరాజ్య తిలకుడు...'జయహో ఛత్రపతి శివాజీ మహరాజ్' నాటిక ఆసాంతం అలరించింది. శివాజీ జీవిత ఘట్టాలు వేదికపై అద్భుతంగా ఆవిష్కృతమయ్యాయి. ఆయన ఘనతను ఈ తరం వారికి ఈ ప్రదర్శన  ద్వారా సులభ రీతిలో తెలియచెప్పినట్లయింది. లోయ శ్రీరామకృష్ణ ప్రసాద్ (శివాజీ), పీవీఎన్ కృష్ణ (సమర్ధరామదాసు), ఇవటూరి వేంకటేశ్వరరావు (దాదాజీ కొండదేవ్), డి.జయప్రకాష్ (హీరాజీ), సీహెచ్ నాగేశ్వరారవు (తానీజీ), అఫ్జల్ ఖాన్ (నరసయ్య). పిల్లి పండు (సయ్యద్ భన్), చింతా దూండీ కృష్ణ (గోపీనాథ్ పంత్) తమ పాత్రలకు తగినట్లు నటించారు. ముఖ్యంగా సుమారు ఇరవయ్యేళ్లుగా పృథ్వీరాజ్, శ్రీకృష్ణదేవరాయలు పాత్రలు పోషిస్తున్న తనకు శివాజీ పాత్రపోషణ ఇదే తొలిసారి అని శ్రీరామకృష్ణ ప్రసాద్ చెప్పారు. అయితే ఆయన నటన ఎంతో అనుభవజ్ఞుడిలా అనిపించింది.



రాజమహేంద్రవరానికి చెందిన 'విభూతి బ్రదర్స్' బుర్రకథ ప్రదర్శించారు. ఈ కళ వారసత్వంగా వస్తోందని, ఉపాధి సంగతిని అలా ఉంచితే దీని పట్ల మమకారంతో కొనసాగిస్తున్నట్లు ఆ సోదరులు రామప్రసాద్, శ్రీనివాసరాజు, లోవరాజు వివరించారు. రామాయణం, భారతం తదితర పురాణ అంశాలను సామాజిక కోణంలో అన్వయించి చెబుతున్నామన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ తదితర సంస్థలు చేస్తున్న కృషిలో పాలుపంచుకోవడం తమ 'అదృష్టం'అని వ్యాఖ్యానించారు.



**'హిందువులు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారంతా మన కుటుంబం. వారు ఎక్కడెక్కడ ఉన్నా మన సేవ అందించాలి. మనసులో ఆర్ద్రత ఉన్నవారు విశ్వహిందూ పరిషత్‌లో చేరాలి. ప్రతి గ్రామంలో పరిషత్ శాఖలు స్థాపించాలి. 10 మంది హిందువులు ఉన్నచోట విశ్వహిందూ పరిషత్ శాఖ స్థాపించాలి' రాజమహేంద్రవరంలోని హిందూ సమాజం ప్రాంగణంలో సెప్టెంబర్ 17, 1967న కంచి కామకోటి పీఠాధిపతి, పరమాచార్య చంద్రశేఖరేంద్రస్వామి వారు ఇచ్చిన దీవెనలు ఇవి. ఆ రోజు నిజంగానే చారిత్రిక దినం. విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆ రోజే పరమాచార్య వారి చేతుల మీద ప్రారంభమైంది. అవి గోదావరి పుష్కరాల పుణ్యదినాలు.**

## తెలుగునేలపై వీహెచ్‌పీ తొలి అడుగులు

# పరమాచార్య చేయి పట్టుకుని సాగిన పరిషత్

అవమానాల పాలవుతున్నవారికి, దారిద్ర్యంతో కష్టాలు పడుతున్నవారికి సేవ చేయాలన్న ఆర్ద్రత ఉండాలని పరమాచార్య పిలుపునిచ్చి వీహెచ్‌పీ అంతరార్థం గురించి తెలియచేశారు. భిలాయ్ లేదా రూర్కెలా వంటి చోట్ల పనిచేసే మనవారి గురించి మనం ఏ విధంగా యోగక్షేమాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తామో అదే విధంగా సింహళం, బర్మా, ఆఫ్రికా వంటి చోట ఉన్న హిందువుల స్థితిగతుల గురించి కూడా తెలుసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు (జాగృతి, సెప్టెంబర్ 25,1967). వీహెచ్‌పీ స్థాపన ధ్యేయం కూడా అదే. వీహెచ్‌పీ ఆది నుంచి అటు సనాతన హిందూ ధర్మరక్షణ, ఇటు ఆపన్నులకు సేవలు అందించడం అనే విధానాలతోనే పనిచేస్తున్నది. అంతా ప్రశాంతంగా ఉన్నప్పుడు మనిషికి ఆధ్యాత్మిక చింతన అందించాలి. కష్టాలలో ఉన్నప్పుడు చేయూతనివ్వాలన్నదే పరిషత్ ఆశయం. సంస్థకు మహనీయులు అందించిన సందేశం కూడా ఇదే. పరమాచార్యులవారే కాదు, పరమాచార్య వారసులు జయేంద్ర సరస్వతి స్వామి, నాటి శృంగేరి శారదా పీఠాధిపతులు, పెజావర్‌స్వామి వివిధ సందర్భాలలో ఈ సందేశామృతాన్ని అందిస్తూనే ఉన్నారు. ఇదంతా వీహెచ్‌పీ సైద్ధాంతిక భూమికను పరిచయం చేస్తుంది.

'ప్రభువులకు, ఉద్యోగులకు సేవ చేయడానికి ఎంతోమంది ఉంటారు. కష్టాలకు, అవమానాలకు గురవుతున్న, దారిద్ర్యంతో బాధపడుతున్న ప్రజలకు, దీనలకు సేవ చేయడమే నిజమైన సేవ' అని పరమాచార్యవారు ప్రారంభసభలోనే చెప్పారు. సేవ చేసే భాగ్యం కూడా మనుషులు అందుకోవాలంటా రాయన. అదే కదా మాధవసేవ!



తెనాలి సభలో (నవంబర్ 26,1967)
నాటి పరమాచార్యులవారు

వీహెచ్‌పీ బాధ్యత ఎంత విస్తృతమో, విశాలమో పరమాచార్యులవారే నవంబర్ 26, 1967న తెనాలి సభలో అద్భుతంగా వివరించారు (జాగృతి, డిసెంబర్ 4, 1967). వీహెచ్‌పీ సన్మానపత్రం అందుకుంటూ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు ఈ మాటలు చెప్పడం గమనార్హం. 'కుటుంబంలోని ప్రతివారు రాష్ట్రసేవలో పాల్గొనాలి. స్త్రీలు అన్నదానాది విషయాలలో శ్రద్ధ వహించాలి. ఉభయులు ఈశ్వర సేవలో నిమగ్నులు కావాలి. ఇలా వ్యవహరించడంలో దేశ కల్యాణం ఉంది' అని విశదం చేశారు వారు. వారు ఆనాటి తమ సందేశంలోనే మరొక మహత్తర అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ హిందువులకు సేవ చేసే పని ఇప్పటికే విజయవంతంగా చేస్తున్నది. ఆ సంస్థలో చేరిన వారే కాదు, ప్రజలంతా దేశానికి స్వయంగా సేవ చేయాలని వారు చెప్పారు. దుష్ట స్వభావాల వల్ల, విదేశీయుల వల్ల మనం తెచ్చుకున్న ఆత్మన్యూనత నుంచి, పిరికితనం నుంచి స్త్రీపురుషులు ఇద్దరూ బయటపడాలని పరమాచార్య పిలుపునిచ్చారు. ఇలాంటి స్థితి నుంచి భారతీయులను విముక్తం చేయడం కూడా ఒక సేవగానే వారు పరిగణించారు. ధనవంతులతో పాటు, దేశంలో ఉన్న వారంతా శక్తి మేరకు దానధర్మాలు చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబీకులతో పాటు ఒక బయటి వ్యక్తికి భోజనం పెట్టాలని మన ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి, ఆ విధంగా చేయడం వల్ల దారిద్ర్యం తగ్గుతుందని తాను అభిప్రాయపడుతున్నట్టు స్వామివారు చెప్పడం వాస్తవికంగానే ఉంది. వంట చేసే సమయంలో స్త్రీలు పిడికెడు బియ్యం ఒక పాత్రలో ఉంచాలని, పసుపు దారం కట్టి పరాశక్తీ! అందరికీ అన్నాన్ని ఇస్తావు అని తలుచుకోవలసిందని స్వామివారు బోధించారు. తరువాత ఆ బియ్యాన్ని నిజంగా కష్టపడుతున్నవారికి దానంగా ఇవ్వాలని చెప్పారు.

నవంబర్ 26,1967న తెనాలిలోనే జయేంద్ర సరస్వతి ప్రసంగించారు. ఆయన ఆర్‌ఎస్ఎస్ ఉత్సవంలో పాల్గొన్నారు. 'అన్ని విషయాలలోను క్షమా గుణం మంచిదే. కాని మన దేశం, మత ధర్మాలు ఆరాధ్యదైవాలు నిందలకు గురి అవుతున్నపుడు క్షమాగుణం తగదు. దానిని నిరోధించగలగాలి. అలాంటి ప్రవృత్తి అత్యంతావశ్యకం' అని (జాగృతి, డిసెంబర్ 12,1967) సుస్పష్టంగానే చెప్పారు. సంఘ

## వక్ఫ్ సంస్థలకు ఉన్న సౌకర్యాలు దేవాదాయ సంస్థలకు ఉండాలి



వక్ఫ్‌బోర్డులకు ఉన్న హద్దుల్లేని అధికారాల గురించి హిందూ ధార్మిక సంస్థలలో, మత పెద్దలలో, పీఠాధిపతులలో ఐదారు దశాబ్దాల నుంచి నిరసన కనిపిస్తున్నది. ఇందుకు ఉదాహరణ, శృంగేరి జగద్గురువులు విద్యాతీర్థ స్వామివారు విజయవాడలో ఇచ్చిన పిలుపు.

'ముస్లిం వక్ఫ్‌బోర్డు సంస్థకు ఉన్న సమస్త సౌకర్యాలు హిందూ ధర్మాదాయ దేవాదాయ సంస్థలకు కూడా ఉండాలి అని విద్యాతీర్థ స్వాములు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ సంస్థల సంఘ కార్యదర్శి కె. చంద్రశేఖర గుప్త ద్వారా విడుదల చేసిన ఒక ప్రత్యేక సందేశంలో ఆయన ఈ సూచన చేశారు. పూర్తి పాఠం:

ఆంధ్రప్రదేశ్ ధర్మ సంస్థల సంఘము వారు ఎండోమెంట్స్ చట్టం వల్ల ధార్మిక సంస్థలకు కలిగే నష్టాల నివారణకు చేసే ప్రయత్నాలు విని శ్రీశ్రీ జగద్గురు మహాస్వాములవారు సంతోషించారు. ధర్మ సంస్థలపై పన్నులు, ఉద్యోగ భారములు వేశారని శ్రీశ్రీ స్వామివారికి నివేదించారు. ఈ విధంగా చేయడం వల్ల దాతల మనోభీష్టం ప్రకారం జరిగే అవకాశం లేక ఎక్కువ ధనం పన్నులు, ఉద్యోగుల కోసమే వ్యయమవుతుంది.

కేంద్ర ప్రభుత్వం వారు వక్ఫ్ చట్టం ప్రకారం ముస్లిములకు కలుగచేసిన సౌకర్యాలనే, రాష్ట్ర ప్రభుత్వం ధర్మాదాయ సంస్థలకు కలగ చేయడం యుక్తం. ధర్మ సంస్థల, రాష్ట్ర ప్రభుత్వం ధర్మ విధులను ధర్మ కార్యాలకే దాతల మనోభీష్టం ప్రకారం వినియోగించే విధంగా చూడడం శ్రేయస్కరం. ఈ సంఘం వారు ఎండోమెంట్స్ చట్టం వల్ల ధర్మ సంస్థల కష్టనష్టాలను నివారించడానికి చేసే ప్రయత్నాలు సఫలమగుగాక'.

**(జాగృతి/ 18.12.1967)**

సార్వజనికోత్సవంలో ఆయన ఆనాడు చెప్పిన మాట ఇప్పుడు హిందువులకు బోధపడుతున్నదనే అనుకోవాలి. ఇదే కార్యక్రమంలో నగర సంఘచాలక్ కోట లక్ష్మీనారాయణశాస్త్రి పలికిన పరిచయ వాక్యాలు కూడా స్మరణీయమైనది. దేశసేవ, భగవంతుని సేవ, మానవసేవలను సమన్వయించి ప్రతివారు తమ మనిషి జన్మను సార్ధకం చేసుకోవాలన్న ధర్మాన్ని ప్రబోధిస్తున్న జగద్గురు కార్యాన్ని, అదే మార్గాన పయనిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యాన్ని వివరించి, జగద్గురువులకూ, స్వయంసేవకులకూ ఉన్న అనుబంధాన్ని ఆవిష్కరించారు. 'అందరు కలసి ఉంటేనే ఏ పని అయినా జయప్రదమవుతుంది. అలాంటి సంఘీభావం, ఐకమత్యం అవసరం. మానసికమయిన ఏకత్వాన్ని సాధించినప్పుడే ఇది లభ్యమవుతుంది. పొడి పొడి హృదయాల వల్ల కలిగేది నిష్ప్రయోజనం మాత్రమే'నన్నారు జయేంద్ర.


రెండవ సరసంఘచాలక్ పరమ పూజనీయ గురూజీ, తనను తాను పరిషత్ ప్రచారకుడను అని ప్రకటించుకున్నారు. కంచి పరమాచార్యులు అంతటివారు వీహెచ్‌పీ విస్తృతి కార్యాన్ని స్వయంగా భుజాలకు ఎత్తుకున్నారు. ఆ మహనీయుడు పరిషత్ విస్తరణ కోసం తపించారనే అనిపిస్తుంది. జనవరి 15, 1967న మచిలీపట్నంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో జరిగిన హిందూ కల్యాణ దినోత్సవం సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం ఇదే చెబుతుంది. బందరు శాఖకు శ్రీకారం చుడుతూ ఆయన అన్నమాటలు విశేషమైనవి. అది పరిషత్ చేసుకున్న అదృష్టమనే అనాలి. వారి ఆశీస్సులతోనే గొప్ప కార్యాలను సాధించిందని కూడా చెప్పాలి. 'హిందూధర్మం ప్రాతిపదికగా హిందూ సమాజాన్ని ఏకం చేసి చైతన్యవంతం చేయడం విశ్వకల్యాణ కారకం. ఈ సభకు వచ్చిన ప్రతి ఒక్కరు విశ్వహిందూ పరిషత్ సభ్యులుగా చేరండి. మీరు కాక కనీసం మరి 10 మందిని సభ్యులుగా చేయండి' అని పిలుపునిచ్చారు పరమాచార్య. కార్యక్రమాన్ని పరిషత్ ప్రముఖుడు, జాగృతి పూర్వ సంపాదకులు తూములూరి లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఒక స్థానిక శాఖను (వీహెచ్‌పీ) జగద్గురువులు ప్రారంభించడం చిరస్మరణీయమని లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. పైన చెప్పుకున్నట్టు పరిషత్ పటిష్టతకీ, కంచివారి చేయూతకీ ఇదొక ప్రబల నిదర్శనమే.

వీహెచ్‌పీ పని హిందూ ధర్మ పరిరక్షణకే పరిమితం కావడం లేదు. చారిత్రక స్పృహతో భారతీయ సమాజం పతనావస్థకు దారి తీసిన పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాన్ని సాధించడం, మార్పు తీసుకురావడం కూడా సంస్థ ఉద్దేశం. కాలం హిందూ సమాజంలోకి చాలా వికృతులను తెచ్చి పెట్టింది. స్వతంత్ర భారతదేశంలో అయినా వాటి నుంచి విముక్తి పొందాలన్న బృహత్ ప్రణాళిక కూడా పరిషత్ అనుసరిస్తున్నది. ఈ విషయాన్ని నాటి ధర్మ పీఠాల వారు, మఠాధిపతులు చక్కగానే గుర్తించారు. శృంగేరి శారదా పీఠం జగద్గురువు విద్యాతీర్థుల వారి మాటలు పరిశీలిస్తే ఇది అర్థమవుతుంది (డిసెంబర్ 18, 1967). కృష్ణా పుష్కరాల వేళ, డిసెంబర్ 11,1967న విజయవాడలోని సత్యనారాయణపురంలోని సీతారామ కల్యాణ మంటపంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ సందేశం ఇచ్చారు.

'హిందూమతం గొప్పతనం తెలియక ఏవో ఆశలకు లోనయి ఇతర మతాలను అనుసరిస్తూన్న వారిని 'స్వస్థాన మాగచ్ఛాత్' అని తిరిగి మన మతంలోనికి తేవడం అవసరం. దీనికై కృష్ణానది వంటి పుణ్యతీర్థాలలో స్నానం చేయించడం, విభూతి, గోపీచందనం ఇవ్వడం, దేవస్థాన ప్రవేశం చేయించడం– ఇత్యాది చర్యలు చేపట్టాలి. ఇట్టి గొప్ప పనిని విశ్వహిందూ పరిషత్ చేపట్టడం ముదావహం' అన్నారు శృంగేరిస్వామి. పండితులు గిరిజన ప్రాంతాలకు వెళ్లి రామాయణ, భారతాలు చెప్పి, వారిలో ఏర్పడిన అపోహలను తొలగించే కృషి చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటికీ స్మరణీయమైన కొన్ని వాక్యాలు ఆ ఆధ్యాత్మికవేత్త చెప్పడం సమాజ అదృష్టంగానే అనుకోవాలి. 'ఇతర మతాలు పుట్టింది మొన్న మొన్న. తమ మతంలో చేరని వాళ్లు నరకానికి పోతారని వారి వాదం. అయితే ఈ మతాలు పుట్టకముందు ప్రజలందరూ నరకానికే పోయారా? అప్పుడు ఈశ్వరుడు ఏమి చేస్తున్నాడు? మన తాతముత్తాలు అందరూ నరకానికే పోతే మనకు మాత్రం ఈ స్వర్గం ఎందుకు?' అని ఆయన ప్రశ్నించారు.

భారతీయుల అనైక్యత ఎన్నో విపరిణామాలకు దారి తీసిందన్నది నిజం. దాదాపు వేయేళ్ల బానిసత్వానికి కారణాలలో ఈ అనైక్యత ప్రధాన కారణం. ఈ తప్పును దిద్దుకోవలసిందే. దానికి ఒక మార్గం ఏమిటి? విశ్వేశ్వర తీర్థ పెజావర్ స్వామి చెప్పిన సమాధానం ఏమిటో చూద్దాం. 'మనకు ఒక సంస్కృతి ఉన్నది. ఆ సంస్కృతిపై నిష్ఠ ఆధారంగా మనం సమైక్యతను సాధించగలం' అన్నారు. నవంబర్ 21, 1967న విశ్వహిందూ పరిషత్, రామకృష్ణ సమితి ఆధ్వర్యంలో గుంటూరు హిందూ కళాశాలలోని ఉన్నత పాఠశాల విభాగంలో ఏర్పాటు

# సంక్రాంతి – విశ్వహిందూ కల్యాణదినోత్సవం



విశ్వహిందూ పరిషత్ సంక్రాంతిని (మకర సంక్రమణం) విశ్వహిందూ కల్యాణదినంగా ప్రకటించింది. పరిషత్ ఆంధ్రప్రాంత కార్యదర్శి తూములూరి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు. విశ్వహిందూ పరిషత్ సమాజమంతటినీ సంఘటితం చేయడానికి జాగృత పరచడానికి స్వీకరించిన కార్యక్రమంలో పండుగల నిర్వహణ ఒకటి. కిందటి సంవత్సరం మద్రాసులో జరిగిన విద్వత్పరిషత్‌లో విజయదశమి, దీపావళి, సంక్రాంతి, వైశాఖి (మేష సంక్రమణం), గురుపూజ (ఆషాఢ పూర్ణిమ), రక్షాబంధన్ (శ్రావణపూర్ణిమ) పండుగలను అందుకు స్వీకరించాలని ప్రతిపాదించారు. ఇందులో సంక్రాంతిని విశ్వహిందూ కల్యాణ దినంగా ప్రతిపాదించారు. కాబట్టి సంక్రాంతికి అన్ని ప్రాంతాలలో సభలు సమావేశాలు జరిపి నువ్వులు బెల్లం పంచిపెట్టాలని ఆయన సూచించారు (జాగృతి/ 1.1.1968).

ఇదే అంశాన్ని విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ ఆప్టే కూడా తెలియచేశారు (జాగృతి/ 15.1.1968). సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణానికి మారడం అనే ఖగోళ శాస్త్రం విషయాన్ని ఎప్పుడు ఏ జాతి మొదట కనుగొన్నదన్న అంశం వివాదాస్పదం కావచ్చు. అయితే భూమండలంలోని జీవనానికి ఈ విశిష్టమైన పరిణామానికి ఉన్న ప్రాధాన్యం గుర్తించిన జాతి, పునరుజ్జీవనానికీ, ఆనందోత్సాహానికీ, నవ్య ఆకాంక్షలకీ చిహ్నమైన ఒక పర్వదినంగా దానిని స్వీకరించిన జాతి ఒక్క హిందువులే అని ఆప్టే పేర్కొన్నారు.

చేసిన సభలో పెజావర్‌స్వామి ప్రసంగించారు. ప్రఖ్యాత తెలుగు పండితుడు జమ్మలమడక మాధవరామశర్మ అధ్యక్షత వహించారు. సంప్రదాయ భేదాలు, భాషా భేదాలు ప్రజల ఐకమత్యాన్ని భంగపరచవు అన్న గొప్ప వాస్తవాన్ని స్వామివారు వెల్లడించారు (జాగృతి/11.12.1967). పైకి మతాల మధ్య ఐకమత్యం లేనట్లు, భాషా భేదాలు ఉన్నట్టు కనిపిస్తుంది. కానీ మనమంతా రాష్ట్రీయ ఏకత్వాన్ని కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. దీనినే ఈ రోజున భగ్నం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. కాబట్టి మనకు ఒక సంస్కృతి ఉంది, దాని ఆధారంగానే మనం ఐక్యత సాధించగలమని ఆయన గుర్తు చేశారు.


ఖమ్మం జిల్లా వీహెచ్‌పీ శాఖను శ్రీకాళహస్తి శ్రీశుక బ్రహ్మాశ్రమ స్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వాములు (1.1.1968) ప్రారంభించారు. ప్రతి మానవుడు తన ధర్మాలను, విధులను ఆలోచించుకుని వ్యక్తి శీలాన్ని పెంపొందింప చేసుకుంటే సమాజంలో అవసరమైన మార్పు వస్తుంది. విశ్వహిందూ పరిషత్ ఇట్టి ఆచరణ శీలురను తయారు చేయాలి అన్నారు. నిజమే ఇది బృహత్తర కార్యక్రమం. ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తగిన లౌకిక పారమార్థిక సత్తా కలిగిన వివేకానందుని వంటి ప్రచారకులను కూడా విశ్వహిందూ పరిషత్ తయారు చేయాలని ఆ సందర్భంగా జరిగిన సభలో విద్యాప్రకాశానందగిరి పిలుపునివ్వడం అపూర్వం (జాగృతి/ 29.1.1968). విశ్వహిందూ పరిషత్ వివేకానందులను తయారు చేసే సత్తా కలిగినదని వారు నమ్మారు. పరిషత్ ఏర్పడిన తొలినాళ్లలోనే సంస్థ సాధించే ఫలితాల మీద ఆధ్యాత్మిక వేత్తలలో ఎంతటి విశ్వాసం నెలకొని ఉండేదో దీనితో రుజువవుతున్నది.

‘మనలో హిందూత్వం పట్ల నిష్ఠ, శ్రద్ధాసక్తులు తగ్గినందువల్లనే జాతి నిర్వీర్యమై చైతన్య రహితంగా తయారైంది, జాతిని పునఃచైతన్యవంతం చేయడానికే వీహెచ్‌పీ కృషి చేస్తున్నది’ అని సంస్థ ఆంధ్రప్రాంత అధ్యక్షుడు జటావల్లభుల పురుషోత్తం (జాగృతి/ 6.11.1967) అన్నారు. వీహెచ్‌పీ ప్రథమ కర్తవ్యంగా తీసుకున్న అంశం ఇదే. వీహెచ్‌పీ కర్నూలు శాఖను 8.10.1967న ప్రారంభించారు. పట్టణంలోని పేటలోని రామస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇతర మతాల నుంచి మన మతం ఏదీ అప్పు తెచ్చుకోవలసిన అవసరం లేదని సాక్షాత్తు గాంధీజీ చెప్పిన విషయాన్ని ఆరోజు పురుషోత్తం గుర్తు చేశారు.

10.10.1967న ప్రొద్దుటూరు విశ్వహిందూ పరిషత్ శాఖ ప్రారంభమైంది.

సెప్టెంబర్ 29.30, 1964న బొంబాయిలోని స్వామి చిన్మయానంద ఆశ్రమం సాందీపని అకాడెమీలో పరిషత్ అంకురించింది. గురూజీ సహా ఎందరో మహనీయులు పాల్గొన్న సమావేశమిది. అది జరిగిన మూడు సంవత్సరాల తరువాత తెలుగునేలలో పరిషత్ ప్రభవించింది. తొలి అడుగులన్నీ ఆధ్యాత్మిక శిఖరాల ఆశీస్సులతో పడ్డాయి. గోవధ నిషేధం, అయోధ్య ఉద్యమాలలో తెలుగువారు చురుకుగా పాల్గొన్నారు. పరిషత్‌కు తెలుగు ప్రాంతాలలో పునర్ వైభవం ప్రాప్తించాలని కోరుకుందాం. ★

## విజయవాడ శంఖారావంపై..



ధర్మం దారి తప్పి, ఆలయ వ్యవస్థకు, సనాతన ధర్మానికి ముప్పు పొంచి ఉన్న సమయంలో ఇలాంటి ఆధ్యాత్మిక సభలు, మతాచార్యుల ప్రసంగాలు ఉత్సాహాన్నిస్తాయి. తెలంగాణ సహా అన్ని ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలి.

**భగవత్ మహరాజ్, హృషీకేశ్**



ఈ హైందవ శంఖారావం అపూర్వ సంఘటన. ఆలయ పరిరక్షణ జైత్రయాత్రకు కీలక సోపానం ‘మనగుడి మన సొంతం’ లక్ష్యసాధనకు ఇలాంటి సమ్మేళనాలు దేశవ్యాప్తంగా మరిన్ని జరపాలి.

**చక్రధరి దాస్, ఇస్కాన్, విజయవాడ**



హిందూధర్మ పరిరక్షణకు సాగుతున్న ఉద్యమంలో ‘హైందవ శంఖారావం’ మేలిమలుపు. దేవాలయాల అస్తిత్వాన్ని, వాటి ఆస్తులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి హిందూ సోదరుడిపైఉంది. ఈ భారీ కార్యక్రమం దానినే మరోసారి చాటిచెబుతోంది. సనాతన ధర్మ పరిరక్షణ సంకల్పానికి ఇది నూతన ఉత్తేజాన్ని ఇస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం సహా అన్ని దేవస్థానాలలో అన్యమత ఉద్యోగులను కొనసాగించరాదు. వారిని ఇతర శాఖలకు, విభాగాలకు పంపాలన్నది ప్రధాన డిమాండ్. ‘మన ప్రసాదాలు తిరస్కరిస్తూ, మన సొమ్ములను అనుభవించే’ వారిని సహించనవసరంలేదు.

**భానుప్రకాష్ రెడ్డి, తిరుపతి**
**తితిదే పాలకమండలి సభ్యుడు**



హైందవ శంఖారావం మహాసభ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూశాను. అడుగడుగున ఆధ్యాత్మికభావన ఉట్టిపడుతోంది. హిందుత్వం మసకబారుతుందే మోనని ఆందోళన కలిగిస్తున్న వేళ ఈ కార్యక్రమంతో ఆశలు చిగురిస్తున్నాయి. విశ్వహిందూ పరిషత్ పిలుపు ఇచ్చినట్లు ఆలయ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలి. ముఖ్యంగా యువతరం ముందుకు రావాలి. వస్తున్నారు కూడా.

**ఎంవీకే పద్మజ, యోగా గురు, విజయవాడ.**

కథ

"ఇతి తృతీయోధ్యాయః సమాప్తం. బోలో శ్రీ రమాసహితవీర వెంకట సత్యభగవాన్‌కి జై" పురోహితుల వారితో సమంగా అక్కడున్న భక్తులందరూ "జై" అన్నారు.

కొబ్బరికాయ కొట్టి హారతి ఇచ్చారు. పురోహితుడు నాల్గవ అధ్యాయం ప్రారంభించారు.

"ఇంకేందే అమ్మా... నీ పెద్ద కొడుకు కూడా సొంతిల్లు కట్టుకున్నాడు. నువ్ ఖుష్ అయినవా" అడిగాడు రాఘవ, తల్లి భారతమ్మను.

"నువ్వు కట్టుకున్నప్పుడు, తమ్ముడు కట్టుకున్నప్పుడు కూడా ఖుషి అయిన, ఇప్పుడు కూడా అయితున్నరా" అన్నారు ఆవిడ.

హైదరాబాద్ లోని బాలాపూర్ చౌరాస్తా నుండి ఎడమ వైపునకు వెళితే బడంగ్పేట్ ఉంటుంది. గ్రామ పంచాయితీ అది. రియల్ ఎస్టేట్ విపరీతంగా విస్తరించిపోయిన హైదరాబాద్ మహానగరంలోని భాగమైపోయాయి చుట్టుపక్కల ఉన్న చిన్న చిన్న ఊర్లన్నీ.

200 గజాలలో మూడు గదులున్న ఇల్లు కట్టుకున్నాడు రఘుపతి. ముందంతా కొంత స్థలం వదిలాడు. ప్రహరి గోడపక్కన ఒక చిన్న షట్టర్ వేశాడు. అందులో చిన్న బడ్డీ కొట్టు పెట్టే ఉద్దేశం ఉంది అతనికి. నారాయణగూడలో అద్దె ఇంట్లో ఉండేవాళ్లు. ఇప్పుడు ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేస్తున్నారు.

"చిన్నోడు ఏడిరా.. కానొస్తలేదు, పొద్దున్నుంచి" అడిగారు భారతమ్మ గారు.

"నిన్నటి నుండి ఈడనే ఉండే గదనే, బిడ్డకు ఏదో డ్రాయింగ్ పరీక్ష ఉందంట. రాపిచ్చుకొని వస్తడు, నీకు చెప్పుమన్నడు" అన్నాడు రాఘవ. "మంచిది" అన్నారు ఆవిడ.


ఐదు అధ్యాయాలు పూర్తయిన సూచనగా మహా నైవేద్యం చేసి హారతి ఇస్తున్నారు.

కొందరు మహిళలు "శ్రీ సత్యనారాయణుని సేవకు రారమ్మా.. మనసారా స్వామిని కొలిచి హారతులీరమ్మా..." అంటూ మంగళ హారతి పాడుతున్నారు.

అందరూ ప్రసాదం తీసుకున్నారు.

రఘుపతి దంపతులు, పిల్లలు కలిసి తల్లి





రఘుపతి.

"దాందేముందిరా?.. మీరు ముగ్గురు అన్న దమ్ములు ప్రయోజకులైనారు. మీ అమ్మ కష్టం గట్టెక్కింది" అన్నారు ఆయన

"రాజయ్య.. ప్రియ పరీక్ష మంచిగా రాసిందా?" అడిగారు భారతమ్మ చిన్న కొడుకు రాజారామ్‌ను.

"చాలా బాగా రాశాను నానమ్మ" అంటూ ప్రియ జవాబు చెప్పుతూ వచ్చి, నానమ్మ పక్కన కూర్చొని ఆమె ఒడిలో చేయి పెట్టింది.

"అమ్మ పొద్దుగాల ఇంటికి పోదాం రెడీగా ఉండవే" రాఘవ వాళ్ల అమ్మతో అన్నాడు.

"మా ఇంటికి ఎప్పుడు వస్తావ్ నానమ్మ" అడిగింది ప్రియా.

**భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో తృతీయ బహుమతి పొందిన రచన**



# గృహప్రవేశం

## రమాదేవి కులకర్ణి

పాదాలకు నమస్కరించారు.

"ప్రసాదం చాలా రుచిగా ఉందండి" అంటున్నారు ఎవరో రఘుపతి వసుంధరతో... "హా.. మా అమ్మ చేసింది, ఆమె చెయ్యి అటువంటిది" గొప్పగా అన్నారు ఆవిడ.

అమ్మ చేతులు అద్భుతంగా వండుతాయి. కానీ అది భగవంతుని నివేదనగా మారి, ప్రసాదమైతే ఆ రుచి అమృతం అవుతుంది, అందుకే ప్రతి దేవాలయంలోను, పూజలు వ్రతాలు చేసిన చోట ఆహారాన్ని ప్రసాదం అంటారు. అంత రుచిని పొందుతుంది.

***

"ఇప్పుడు అమ్మ మా దగ్గర ఉండాలి ఈ మూడు నెలలు కానీ కొత్త ఇల్లు సర్దుకుంటున్నాంరా. నువ్వు తీసుకపో.. నీవంతు వచ్చినప్పుడు నేను తీసుకొస్తా "అన్నాడు రఘుపతి తన పెద్ద తమ్ముడు రాఘవతో.

"అట్లనే చేయన్నా.. ఏం పర్వాలేదు ఒకసారి నా భార్యకు చెప్తా" అన్నాడు రాఘవ.

ఇంతలో రఘుపతి చిన్న కొడుకు మనీష్ అందరికీ కూల్డ్రింక్స్ తీసుకొని వచ్చాడు డాబా పైకి.

"గృహప్రవేశం చాలా బాగా జరిగింది. ఇల్లు కూడా మంచిగా ఉంది" మెచ్చుకుంటున్నాడు రఘుపతి వాళ్ల మేనమామ పరంధాములు.

"అంత మీ ఆశీర్వాదం మామ" అన్నాడు

"మూడు నెలలు అయినంక" చెప్పింది ఆవిడ.

***

కరీంనగర్ దగ్గర సిరిసిల్లలో చేనేత కార్మికుడు రాజలింగం. భార్య భారతి. ముగ్గురు కొడుకులు ఒక కూతురు.

వడతీరం నూలు మగ్గం మీద వడికి, వడికి మణికట్టు అరిగిపోయింది. చేనేత బట్టకట్టి బతకలేక మరుగున పడిపోతుంటే.. తమ బతుకు ఎట్ల ఈడ్వాలో తెలువక మనాది పడిపోయిండు రాజలింగం. భార్య బలవంతం మీద హైదరాబాదుకు మకాం మార్చారు. అక్కడ దొరికిన పని చేస్తూ పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్లో చదివించడం మొదలుపెట్టింది భారతి. భారతి భారతమ్మ అయ్యింది రోజు సాయంత్రం జొన్న రొట్టెలు, మక్క రొట్టెలు చేసేది. పొద్దున్న ఒక ఇడ్లీ బండి దగ్గర పని చేసేది.

పట్టు బట్టలు నేసిన చేతులు, మసి బట్టలు ముట్టలేకపోయిండు రాజలింగం. దిగులు పడి మంచం పట్టి ఒక సంవత్సరం లోపల కాలం చేశాడు.

నలుగురు పిల్లలు, గుండె ధైర్యం చేసుకుంది భారతమ్మ. కొన్నాళ్లు తన తల్లిని తీసుకొచ్చుకుని తోడుగా పెట్టుకుంది. తమ్ముడు పరంధాములు ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చాడు. రాత్రనకా పగలనకా కష్టపడింది. తానే సొంతంగా ఇడ్లీ బండి పెట్టింది. నలుగురు పిల్లల్ని ఒకదారికి తెచ్చింది.

రాజలింగానికి గాంధీ గారు అంటే చాలా భక్తి. చేనేత వడికిన దేవుడు అంటాడు ఆయనను. గాంధీగారిమీద భక్తితో ముగ్గురు కొడుకులకు రఘుపతి, రాఘవ,రాజారాం అని, కూతురికి స్వరాజ్యం అని పేర్లు పెట్టాడు.

స్వరాజ్యం పదవ తరగతి అయిపోగానే తమ్ముడు కొడుకు రమేష్‌కి ఇచ్చి పెళ్లి చేసింది భారతమ్మ. రమేష్ కరీంనగర్‌లో గవర్నమెంట్ టీచర్.

పెద్ద కొడుకు రఘుపతి ఐటిఐ పూర్తి చేసి ఒక కంపెనీలో ఫిట్టర్‌గా పని చేస్తూ ఉన్నాడు. అతని భార్య వసుంధర. వీళ్లకి ఇద్దరు పిల్లలు. రెండవ కొడుకు రాఘవ తల్లి మార్గంలో నడిచి, ఆమె పేరునే ఒక టిఫిన్ సెంటర్ పెట్టుకున్నాడు. "భారతమ్మ టిఫిన్ సెంటర్" అంటే ఆ ప్రాంతంలో చాలా మంచి పేరు ఉంది. అమ్మ వంటకాల పద్ధతిని అనుస రించాడు. రాఘవ భార్య గీత, ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తూ ఉంది. వీళ్లకి కూడా ఒక కొడుకు కూతురు ఉన్నారు

మూడవ కొడుకు రాజారామ్. బీటెక్ దాకా చదివి, డెలాయిట్‌లో మంచి ఉద్యోగం చేస్తున్నాడు. నవ్య అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు వీళ్ల కూతురు ప్రియ.

భారతమ్మకు ఇప్పుడు 72 సంవత్సరాలు. కాయకష్టం చేసిన శరీరం ఆరోగ్యంగానే ఉంది.

ముగ్గురు కొడుకులు తమ ఉద్యోగాల దృష్ట్యా వేరువేరు చోట కాపురాలు పెట్టారు. అన్నదమ్ములందరూ మంచివాళ్లే. కలిసిమెలిసే ఉంటారు. భారతమ్మను తలా నాలుగు నెలలు పోషిస్తూ ఉన్నారు.

"అత్తమ్మ మీ బట్టలన్నీ జాగ్రత్తగా పెడుతున్న మీ సూటికేసుల, ఉడ్ వర్క్ చేయిస్తున్నాము. రేపు మరిది రాఘవ ఇంటికి పోతున్నారు కదా!" అన్నది పెద్ద కోడలు వసుంధర.

"ఆ అట్లనే తీ" అన్నారావిడ కుర్చీ మీద నుండి కదలకుండా.

* * *

"పూరీ మాస్టర్ రాలేదా.. బాగా ఎక్కువైంది పైసలు ఉట్టిగొస్తయా టైంకు రానే రారు చెప్పిన మాట వినరు" అరుస్తున్నాడు రాఘవ.

"ఏమైందిరా" అడిగారు భారతమ్మ కౌంటర్ మీద కూర్చొని ఉన్నారు ఆవిడ.

"టైంకు నాగా పెడతారు. పూరీలు చేసే భానుగాడు రానేలేదు, మినిమం 300 పూరీలు కావాలి మనకు" తలబాదుకుంటున్నాడు రాఘవ.

"కౌంటర్ మీద నుంచి దిగి కిందికి వచ్చింది భారతమ్మ.

"ఒరేయ్ రాఘవ ఒక పని పెట్టుకున్నమంటే పనోల్ల మీదనే ఆధార పడొద్దు, ఆ పని మనకు గుడ్క అచ్చి ఉండాల" అనుకుంటూ చీర దోపి కిచెన్ లోకి వెళ్లింది.

"ఏ గీ వయసుల నువ్వేం జేత్తవ్ తియ్, నేను జేసుకుంట అన్నాడు రాఘవ.

"ఏంరో నూలు వడికిన శేతులు ఇవి నడువ్ నడువ్" అన్నదావిడ.

భారతమ్మ, రాఘవ కలిసి 300 పూరీలు చేసేసారు.

ప్రతి ఆదివారం రాఘవ కొడుకు, ఆదిత్య కూడా హోటల్‌కి వస్తాడు.

నాన్నమ్మ అలా గబగబా పూరీలు చేస్తూ ఉండడం వాడు శ్రద్ధగా గమనించాడు.

ఆరోజు రాత్రి నానమ్మ పక్కన పడుకొని అడిగాడు ఆదిత్య.

"నాన్నమ్మ ఎంత బాగా చేశావు పూరీలు. అమ్మ అయితే చేతులు నొప్పి అంటుంది. నీకు ఇంత బలం ఎలా వచ్చింది'?' అడిగాడు.

"చిన్నప్పటినుంచి మీ తాత నేను బట్టలు నేసినం రా. మగ్గం మీద బట్టలు నేసేడు చానా కష్టం పని. కానీ చాలా బాగుంటది కొడుకా. తాతగూడ అదే చేసేటోడు. అందుకే బలమొచ్చింది." నవ్వుతూ చెప్పింది ఆవిడ.

"నానమ్మ ప్రతి శనివారం స్కూల్లో ప్రాజెక్టు వర్క్ ఉంటుంది. ఈ వారం నేను "మా నాన్నమ్మ తాతయ్యల బట్టలు నేయడం" అని ప్రాజెక్ట్ చేస్తాను నాకు చెప్తావా అడిగాడు ఆదిత్య.



## రచయిత్రి పరిచయం

M. A. (litt) B. Ed M. A. (hindi) M. A.( psy) H. PT

**పుట్టింది, పెరిగింది :** మెదక్, హైదరాబాద్.

**వృత్తి :** స్కూల్ ప్రిన్సిపాల్

**ప్రవృత్తి:** రచన, కవిత్వం, మోటివేషనల్ స్పీకర్,

**అభిరుచులు:** పుస్తకాలు చదవడం, యోగ, కవితలు, కథలు సామాజిక అంశాలతో కూడిన వ్యాసాలు, గజల్స్ రాస్తాను. ఢిల్లీలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆది లీల ఫౌండేషన్స్ Apj Abdul kalam ఎక్సలెన్సీ అవార్డు ఇచ్చారు. ITAP tutors pride వారిచే PRINCIPAL OF THE YEAR -2018 తీసుకున్నాను. చాలా రాయించింది జీవితం. ఇంకా చదవాల్సింది నేర్చుకోవాల్సింది బోలెడు ఉంది.

**తృతీయ బహుమతి ప్రకటించినందుకు ధన్యవాదాలు.**

"నానమ్మ నోట్ చేసుకుంటాను ప్రాసెస్ చెప్పు"

ఆదిత్య గబగబా వెళ్లి నోటుబుక్కు, పెన్ను తెచ్చుకొని నానమ్మ ముందు కూర్చున్నాడు.

"చేనేత బట్ట ఎలా మీరు చేసేవారు నాన్నమ్మ? మిషన్స్ మీదనా?" అడిగాడు వాడు

"లేదు బిడ్డా. అట్ల మిషన్లు అచ్చినంకనే ఆగం అయిపోయినం.మగ్గం మీద చేతితోనే నెయ్యాలే

"రాత్రి 9:00 అవుతుంది వాడి శ్రద్ధని చూస్తే ఆవిడకి ముచ్చటేసింది.

రాఘవ చదువుకోలేదు కానీ వాడి కొడుకు ఆదిత్య చాలా బుద్ధిమంతుడు.

తరగతిలో ఎప్పుడు ఫస్ట్ వస్తాడు.

"ముందుగాల నూలు తయారు వెట్టుకోవాలి, నూలును వడపోస్తము. ముందు, నూలు మంచిగుందో లేదో చూస్కోవాలి, అదే క్వాలిటీ అంటరు

"రాసుకుంటా... మొత్తం చెప్పు నాన్నమ్మ" అడిగాడు ఆదిత్య.

ఒక రెండు క్షణాలు కళ్లు మూసుకుంది భారతమ్మ. ఒక ట్రాన్స్‌లోకి వెళ్లినట్టుగా కళ్లు మూసుకొని చెప్పడం ప్రారంభించింది.

"చేనేత కళాకారులంతా మార్కండేయుని బిడ్డలు. ఆ స్వామి భక్తులు ఇంటిల్లి పాది కలిసి చేతితో నేసేయి చేనేత వస్త్రాలు.

ముందుగాల నూలు తెచ్చి, దాని మైల తీస్తరు. మొగ్గంలోని బాగాలు సట్టర్ నాడిలో కండెను బిగించి వస్త్రం నేస్తడు చేనేత కళాకారుడు. అదొక పెద్ద పూజ లెక్క బిడ్డా... తపస్సు జేసినట్టు.

ఈ కండెల నిలువుంగ ఉండే దారాన్ని పడువు అంటరు.అడ్డం దారాన్ని పేక దారం అంటరు.

కుటుంబం మొత్తం కష్టం, ఒక అందమైన వస్త్రం తయ్యారవ్వుడంటే!

ముందుగాల నూలును పడువుగా తయారు జేసి మైల తీస్తరు, సరిచేసి దానికి గంజి పెట్టి ఎంటు లాగా మారుస్తరు.

వాటిని అచ్చుకు అతుకుతరు. దానిని కొలుకులు అంటరు. కొలుకులు అన్నింటిని అతికి, అచ్చును బేరింపు తీసి మొగ్గం పైకి ఎక్కిస్తరు. ఇట్ల నిలువు దారం తయారైతది. నెయ్యడానికి పేక దారం తయారుజెయ్యాలి. గీడనే డిజైన్స్ అన్నీ గ్రాఫ్ మీద ఏస్కోని ఒక ఆసు యంత్రంపైన, ఉన్న కొయ్యల మీద ఎన్ని కొలుకులు కావాలనో అన్నీ పోసి ఆటికి రంగులు అద్ది రాట్నం పైన కండె నేసి ఆడోల్లు,మొగోళ్లకు ఇస్తరు. భార్య పని ఆసు పోసుడు, డిజైన్ వేసుడు, దానికి రంగు అద్ది చిటికినీ నాడాలో పెట్టి, ఒక్కొక్కదారాన్ని కలుపుతూ మొగ్గం పైన నేస్తడు మొగాయిన. చీర తయారయ్యాక దొనకు సుట్టుకుంటది. ఇట్ల అయిదున్నర గజాల చీరను ఎప్పటికప్పుడు అచ్చేసి, మడతపెడతడు, దానిని గడపట్టడం అంటరు.

ఇట్ల గడపట్టిందాన్ని మంచిగ ఫోల్డ్ చేసి అమ్మేటోళ్లకు ఇస్తరు. మనింట్ల మొగోళ్లు చేసే పని గడ చేసే నేనే చేత్తుంటి, మీ పెద్దనాయిన, అత్త చిన్నపిల్లలు అయినా ఆళ్లు గుడ ఆసరయిదురు. మీ నాయిన, రాజు కాక పూర్తిగ పసోళ్లు. తాతకు మణికట్టు ఖరాబ్ అయిపోయిండే, పూర్తిగా పానమే మంచిగ లేకపోయిండే, దేవునసొంటి మనిషి "... చాలా ఆర్ద్రతతో ముగించారు భారతమ్మ గారు.

రెండు నిమిషాల్లో తేరుకుని "రాసుకున్నావురా ఆదిత్య అని అడిగింది" గాంభీర్యం ఆమె నిజమైన ఆభరణం.

అదే ఆమెను, ఆమె పిల్లల్ని కాపాడుతూ వస్తుంది.

ఆదిత్య నోట్ బుక్‌లోంచి తలపైకెత్తి...

నాన్నమ్మ దగ్గరికి వచ్చి మెడ చుట్టూ చేతులు వేసే బుగ్గ మీద ముద్దు పెట్టుకుని అన్నాడు. "నాన్నమ్మ నేను తప్పకుండా మగ్గం నేస్తాను, నీకు ఒక మంచి చీర నేసిస్తాను నాన్నమ్మా" మార్కండేయల మీద ప్రామిస్ అన్నాడు.

అంత గంభీరమైనమనిషి భారతమ్మ కళ్ల నుంచి నీళ్లు కారాయి.

"సల్లగ బతుకు కొడుకా..!" అని దీవించింది.

* * *

"అత్తమ్మ నవ్యకు, వీకెండ్స్ హాలిడేస్ కదా. రాజారామ్ బిజీగా ఉన్నారంట, శనివారం పొద్దున కార్ తీసుకొని వస్తా అన్నది, వాళ్ల ఇంటికి మిమ్మల్ని

తీసుకువెళ్లడానికి" చెప్పింది గీత, భారతమ్మకు చాయ్ అందిస్తూ.

"అట్లనే" అంది ఆవిడ

"త్వరగా వచ్చెయ్ నాన్నమ్మ" అన్నాడు ఆదిత్య.

"ఇక్కడే ఉండు, ఇక్కడే ఉండు..."

అరుస్తుంది ఆదిత్య చెల్లెలు ఆరుషి.

* * *

"అత్తయ్య మీ వస్తువులు అన్ని ప్రియా గదిలో పెట్టుకోండి" చెప్పింది నవ్య.

"వాడు అచ్చినంక సాయంత్రం పెట్టదు తీయమ్మ" అంది ఆవిడ అక్కడే సోఫాలో కూర్చొని.

"మీకు కాఫీ కావాలా అత్తయ్య" అడిగింది నవ్య

"జరంత అల్లం యేసి చాయి ఇయ్యి" అన్నారు ఆవిడ.

"ఓకే అండి అంటూ ఆవిడ ఫోన్ అందుకుంది 'జెప్టో 'లో టీ పొడర్ ఆర్డర్ పెట్టడానికి.

రాత్రి రాజారాం వచ్చాక అంది ఆవిడ.

"ఒరేయ్ రాజు అన్నలు ఇద్దరినీ రేపు ఆదివారం ఈడికి రమ్మను. నేను మాట్లాడాలి" అన్నారు

"అదేంది అమ్మ, ఈరోజే వచ్చావు కదా? చిన్నన్న ఇంటి నుంచి, మళ్లీ అంత అర్జెంట్ ఏముంది అన్నాడు రాజారామ్.

"చెబ్తా" అంది ఆవిడ.

"ఇగో అక్కను బావను కూడా రమ్మను" ఇంకా ఇలా అన్నారావిడ.

* * *

ఆ ఆదివారం అన్నదమ్ములు ముగ్గురు, వాళ్ల అక్క స్వరాజ్యం, బావ రమేష్ అందరూ రాజారామ్ ఇంట్లో కలిశారు.

ఆడవాళ్లందరూ వంటల హడావిడిలో పడ్డారు. పిల్లలందరూ ఆడుకుంటున్నారు.

తల్లి-ముగ్గురు కొడుకులు టిఫిన్లు ముగించి ముచ్చట్లు పెడుతున్నారు. ఇంటి అల్లుడు రమేష్ కూడా ఉన్నాడు.

"అమ్మ ఏంటి అందరినీ రమ్మన్నావు?" అడిగాడు పెద్దకొడుకు రఘుపతి తల్లిని.

"అవున్రా మీతోని చానా ముఖ్యమైన విషయం మాట్లాడాలి అనుకుంటున్న. చాలా రోజుల నుంచి నాకు కష్టం అయితాంది. ఎందుకో మనసుకు నచ్చుత లేదు. మూడు నెలలుగాంగనే ఇల్లిల్లు తిరుగుడు. నా మనసుకు నాకు బిచ్చపామె లెక్క గొద్దుంది...."

మధ్యలోనే అందుకున్నాడు రాఘవ "ఏం మాటలే అవి బిచ్చపామె అంటున్నవ్ నువ్వు మా దేవతవు" అన్నాడు.

"ఒరేయ్ రగ్గా...నువ్వు లొల్లి జేయకు నన్ను మొత్తం మాట్లాడనీ.." అన్నదావిడ.

"అయితే ఇప్పుడు ఏం చేద్దాం అంటావు" అన్నాడు రాజారామ్.

"ఇగో ఇనుండి...! నా బతుకంతా రెక్కలు ముక్కలు జేసుకొని, ఓ దారిల పడేసిన మిమ్మల్ని. గిప్పుడుగీ వయసుల ఇల్లిల్లు తిరుగుడు నా తోని గాదు," అంది.

"అమ్మ..! మేము ఏమన్నా గొడవ పడి విడిపోయినమా.. ఇది లోకంలో ఉన్నదే కదా! ఎందుకంత పరేషాన్ అయితవ్" అన్నాడు పెద్ద కొడుకు.

"లోకం ఎట్లున్న నాకు ఫర్క్ పడదురా. అయ్యాలట్నుంచి గూడ నేను ఎవల్ల మీద ఆధారపడలేదు. మీ నాయిన మంచోడే కానీ మీ నాయినను గూడ నేనే ఆసరైన. ఇప్పుడు గీ వయసుల గిట్ల తిరుగలేను, ఏడున్నా.. నా ఇల్లు అనిపిస్తలేదు, మీ ఇండ్లల్లకు మీ అత్తమ్మలు మామలు వస్తరు, మీ

ఆరోజు భారతమ్మ ఇంటి గృహప్రవేశం. కొంతమంది దగ్గర బంధువులతో జరుగుతుంది. తమ్ముడు పరంధాములు కూడా కుటుంబంతో కలిసి వచ్చాడు. "అక్క..! నిజంగా నువ్వు మొండిదానివి, గొప్ప దానివి" కాళ్ల మీద పడ్డాడు. ఇంటి ముందు అందంగా ఇంటి పేరు రాయించారు "మగ్గం" అని. అది చూసి ఎందుకో పరంధాములుకు కన్నీళ్లు ఆగలేదు.



బామ్మర్దులు సుత వస్తపోతుంటరు , మీ ఇండ్లపొంటి, ఒక సుట్టం లెక్క బస్త పట్టుకొని తిరుగలేను. ఇంటి అల్లుడు అని నీకు కూడా చెప్తున్నా రమేషు...!" అంది ఆవిడ.

"ఏం చేద్దాం అంటావు అత్తమ్మ మా ఇంటికి వస్తావా మరి". అడిగిండు రమేష్.

"మీ ఇంటికి నేను సుట్టం లెక్క రావాలి బిడ్డె! ఇంట్ల అచ్చి ఉండగూడదు. నేను ఒకటి ఆలోచించుకున్న" చెప్పిందావిడ.

"ఏమి ఆలోచించినవే" ఆసక్తిగా అడిగారు అందరూ.

"కళావతి అత్తమ్మ యాదికుందా.." అడిగిందావిడ కొడుకుల్ని.

"అవ్ కళావతి అత్తమ్మ.. ఏం చేత్తాంది" అనుకుంటూ వచ్చింది అక్కడికి కూతురు స్వరాజ్యం అప్పుడే..!!

"కళావతి అత్తమ్మ, కొడుకు కోడలు అమెరికాల ఉన్నరంట. ఆమె ఒక్కతే ఈడ నారాయణగూడ దగ్గర మొగుడు కట్టించిన సొంతం ఇండ్ల ఉన్నది. ఇంటి ముందర బండి వెట్టుకొని జొన్న రొట్టెలు ఇడ్లీలు అమ్ముకుంటున్నది. మొన్న నాకు అనుకోకుండా గీతతోని నల్లకుంట శంకర మఠంకు పోయినప్పుడు కనవడ్డది" చెప్పారు ఆవిడ.

"అయితే... ఏంటిప్పుడు..??" అన్నారు

"ఏం లేదు... మీరందరూ కలిసి నాకు ఒక సొంత ఇల్లు కట్టిచ్చియ్యండి, నేను బతికినన్నినాళ్లు నా ఇంట్ల నేను ఉంట. మీరే అచ్చి సూసి పోతా ఉండండి. నాకు నెలకి పైసలు పంపాలె. ఇల్లు కట్టే దాకా నేను కళావతక్క దగ్గర ఉంట. ఆమెకి పనిల ఆసరైత." చెప్పింది ఆవిడ తన నిర్ణయం.

"ఇప్పుడు కొత్త ఇల్లు కట్టిస్తే, నువ్వు ఒంటరిగా ఎలా ఉంటావమ్మా? నీకు కష్టమవుతుంది." రాజారామ్ అన్నాడు

నవ్వుతూ అంది తల్లి "ఒంటరిగా ఉండుడు నాకు అలవాటే అయినా. మీరంతా, నాలుగు నెలల వంతు వెట్టుకుని నా దెగ్గరికి రండ్రి ఈడికెల్లి" ఇది విన్న అందరూ స్థాణువులయిపోయారు.

ఆ సాయంత్రం ఎందరు వద్దని బతిమాలిన వినకుండా భారతమ్మ తన మనవళ్లు, మనవరాళ్లు అందరినీ ముద్దాడి, వాళ్ల చేతుల్లో తలా ఒక వంద రూపాయలు పెట్టి కళావతి ఇంటికి వెళ్ళిపోయింది.

* * *

ముగ్గురిళ్లలో రామాయణ- మహాభారత యుద్ధాలు, ప్రపంచ యుద్ధాలు, మౌన పోరాటాలు - రకరకాల విషయ విశ్లేషణలు చాలా జరిగాయి...

శివరాకరున... కొడుకులంతా కలిసి తీర్మానించుకున్నారు.

"హృదయం ఉన్న కొడుకు ఎప్పుడు కూడా తల్లి కష్టంను అర్థం చేసుకుంటాడు అంటారు అది నిజమే"

* * *


ఆరునెలల వ్యవధిలో... నారాయణగూడ, కేశవ మెమోరియల్ స్కూల్ వెనుక భాగంలో ఒక సందులో ఒక పాత ఇల్లు అమ్మకానికి ఉందని తెలిసి అది తల్లి కోసం ముగ్గురు కొడుకులు కలిసి కొనేశారు. కళావతి ఇంటికి దగ్గరగా ఉండడం కూడా పరిగణలో పెట్టుకున్నారు.

ఆరోజు భారతమ్మ ఇంటి గృహప్రవేశం. కొంతమంది దగ్గర బంధువులతో జరుగుతుంది. తమ్ముడు పరంధాములు కూడా కుటుంబంతో కలిసి వచ్చాడు. "అక్క..! నిజంగా నువ్వు మొండిదానివి, గొప్ప దానివి" కాళ్ల మీద పడ్డాడు. ఇంటి ముందు అందంగా ఇంటి పేరు రాయించారు "మగ్గం" అని. అది చూసి ఎందుకో పరంధాములుకు కన్నీళ్లు ఆగలేదు.

వచ్చేవారం కథ..

**జయహో**

- బీవీ శివ ప్రసాద్





భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌కే అత్యుత్తమ ఆటగాడిగా నిలిచాడు. కంగారూగడ్డపై ఆడిన ఐదు టెస్టుల్లోనూ అత్యుత్తమంగా రాణించడంతో రికార్డుల మోత మోగించాడు.

# వారేవ్వా.. బూమ్ బూమ్ బుమ్రా...!

ఆస్ట్రేలియాతో ఆస్ట్రేలియా గడ్డపై ముగిసిన ఐదుమ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ విఫలమైనా బుమ్రా మాత్రం అత్యుత్తమంగా రాణించడం ద్వారా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుచుకొన్నాడు. పెర్త్‌లో ప్రారంభమై సిడ్నీలో ముగిసిన ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్‌లో అత్యధికంగా 32 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్లు సాధించిన మొనగాడిగా నిలిచాడు.

**విలక్షణ ఫాస్ట్ బౌలర్........**

స్పిన్నర్లకు పుట్టినిల్లుగా పేరుపొందిన భారత గడ్డపై భారత ఫాస్ట్ బౌలింగ్ ఖ్యాతిని ఎవరెస్టు ఎత్తుకు తీసుకువెళ్లిన మొనగాడే బుమ్రా. సాంప్రదాయ ఫాస్ట్ బౌలర్లకు భిన్నమైన బౌలర్‌గా గుర్తింపు పొందిన 30 ఏళ్ల బుమ్రా విలక్షణమైన తన బౌలింగ్ శైలితో టీ-20 నుంచి సాంప్రదాయ టెస్టు క్రికెట్ వరకూ వికెట్ల మోత మోగిస్తూ వస్తున్నాడు. బూమ్ బూమ్ బౌలర్‌గా, యార్కర్ల్‌కింగ్‌గా సమకాలీన క్రికెట్ అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో మేటిగా గుర్తింపు సంపాదించు కొన్నాడు. ఫాస్ట్ బౌలర్లకు అంతగా అనువుగాలేని భారత పిచ్‌లతో పాటు.. పేస్ బౌలింగ్ కు అనువుగా ఉండే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ పిచ్‌లపైన సైతం వికెట్ల పంట పండించుకొంటూ భారత క్రికెట్‌కే గర్వ కారణంగా నిలిచాడు.

**కంగారూగడ్డపై రికార్డుల మోత.....**

పెర్త్ టెస్టులో భారత్ 295 పరుగుల భారీవిజయం సాధించడంలో బుమ్రా కీలకపాత్ర పోషించాడు. కంగారూ గడ్డపై ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో అత్యుత్తమ ఆటగాడిగా నిలిచిన భారత ఆరో క్రికెటర్ గా రికార్డుల్లో చేరాడు. గతంలో ఈ ఘనతను కపిల్ దేవ్, కృష్ణమాచారి శ్రీకాంత్, సచిన్, ద్రావిడ్, అశ్విన్ మాత్రమే దక్కించుకోగలిగారు.



**కృష్ణారావు చొప్పరపు**
**సీనియర్ జర్నలిస్ట్, 84668 64969**

**ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో సరికొత్త రికార్డు...**

2024 క్రికెట్ సీజన్లో అసాధారణంగా రాణించడం ద్వారా బుమ్రా ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ అగ్రభాగంలో నిలిచాడు. తన కెరియర్‌లోనే అత్యుత్తమంగా 907 పాయింట్లు సాధించడం ద్వారా నంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో గతంలో అశ్విన్ సాధించిన 904 ర్యాంకింగ్ పాయింట్ల రికార్డును బుమ్రా తెరమరుగు చేశాడు. మెల్బోర్న్ వేదికగా ముగిసిన బాక్సింగ్ డే టెస్టులో బుమ్రా ఏకంగా 9 వికెట్లు పడగొట్టడం ద్వారా తనకు తానే సాటిగా నిలిచాడు.

'టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్', అత్యుత్తమ టెస్టు క్రికెటర్‌కు ఇచ్చే సర్ గార్ ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ అవార్డుల రేసులో బుమ్రా ముందు వరుసలో చోటు సంపాదించాడు. 2024 టెస్టు క్రికెట్ సీజన్లో భారత్ తరపున ఆడిన మొత్తం 13 మ్యాచ్‌ల్లో బుమ్రా 71 వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఐదుసార్లు ఐదేసి వికెట్లు పడగొట్టిన రికార్డు సైతం ఉంది. 14.92 సగటుతో బుమ్రా అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయగలిగాడు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లతో పాటు 2024 సీజన్ ఐపీఎల్‌తో కలుపుకొని బుమ్రా మొత్తం 110 వికెట్లు పడగొట్టడం ఓ అసాధారణ రికార్డుగా మిగిలిపోతుంది. గతేడాది బుమ్రా ఆడిన మొత్తం 21 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 71 టెస్టు వికెట్లు, 8 టీ-20 మ్యాచ్ వికెట్లతో పాటు 86 వికెట్లు సాధించగలిగాడు. ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన వకార్ యూనిస్ ప్రపంచ రికార్డును సైతం బుమ్రా తెరమరుగు చేయగలిగాడు. 34 ఏళ్ల క్రితం వకార్ యూనిస్ 28 మ్యాచ్ ల్లో 96 వికెట్లు సాధించడం ద్వారా 29.6 స్ట్రయిక్ రేట్ నమోదు చేస్తే.. బుమ్రా 26.9 స్ట్రయిక్ రేట్‌తో సరికొత్త రికార్డు నెలకొల్పాడు.

**అత్యంతవేగంగా 200 వికెట్ల మైలురాయి...**

మెల్బోర్న్ టెస్టులో కంగారూ మిడిలార్డర్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌ను పడగొట్టడం ద్వారా అత్యంత వేగంగా 200 వికెట్లు పడగొట్టిన తొలి ఫాస్ట్ బౌలర్‌గా బుమ్రా రికార్డుల్లో చేరాడు. 20 కంటే తక్కువ సగటుతో ద్విశతక వికెట్లు సాధించిన మొనగాడిగా చరిత్ర సృష్టించాడు.

కరీబియన్ ఫాస్ట్ బౌలర్ల త్రయం మాల్కం మార్షల్ (376 వికెట్లు, 20.94 సగటు), జోయెల్ గార్నర్ (259 వికెట్లు, 20.97 సగటు), కర్ట్లీ ఆంబ్రోస్ (405 వికెట్లు, 20.99 సగటు)ల సగటు రికార్డును బుమ్రా అధిగమించాడు. భారత ఫాస్ట్ బౌలర్లలో కపిల్ దేవ్ 50టెస్టుల్లో 200 వికెట్లు పడగొడితే.. బుమ్రా కేవలం 44 టెస్టుల్లోనే 200 వికెట్ల ఘనతను అందుకోగలిగాడు.

2024-25 బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లోని ఆఖరి టెస్టు వరకూ 45 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా 204 వికెట్లతో 19.38 సగటు సాధించాడు.

**విదేశీ గడ్డపై అత్యధిక 5 వికెట్ల రికార్డు...**

క్రికెట్లో ఓ బ్యాటర్ 100 పరుగులు సాధిస్తే ఎంత ఘనతో...ఓ బౌలర్ ఓ ఇన్నింగ్స్ లో 5 వికెట్లు పడగొట్టినా అంతే ఘనతగా పరిగణిస్తారు. పైగా విదేశీ వికెట్లపై 5 వికెట్లు పడగొడితే అరుదైన గౌరవంగా భావిస్తారు. విదేశీ గడ్డపై ఆడిన టెస్టుల్లో అత్యధికంగా 5 వికెట్లు ఘనత సాధించిన బౌలర్ల జాబితాలో సైతం బుమ్రా చేరాడు. ఇటీవలి సిడ్నీ టెస్టు వరకూ విదేశీ గడ్డపై 11సార్లు ఓ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు చొప్పున పడగొట్టడం ద్వారా దిగ్గజ ఫాస్ట్ బౌలర్లు యాండీ రాబర్ట్స్, జేమ్స్ యాండర్సన్‌ల రికార్డును బుమ్రా అధిగమించాడు. బుమ్రా 45 టెస్టుల్లో 13సార్లు 5కు పైగా వికెట్లు పడగొట్టడం మరో అరుదైన రికార్డుగా నిలిచిపోతుంది.

బుమ్రా గత ఏడాది కనబరచిన జోరునే కొత్త సంవత్సరంలోనూ కొనసాగించగలిగితే భారత్ మరిన్ని విజయాలతో అత్యంత విజయవంతమైన జట్టుగా నిలువగలుగుతుంది.

బుమ్రా లాంటి బౌలర్ భారత క్రికెట్‌కు దొరకడాన్ని మించిన అదృష్టం మరొకటిలేదు. ★



స్వామి వివేకానంద జయంతి & మకర సంక్రాంతి శుభాకాంక్షలతో
EMPOWER MINDS AND INSPIRE FUTURE.
IT IS ONE OF ITS KIND IN ANDHRA PRADESH.
NER SCHOOL OF EXCELLENCE
NOTHING IS IMPOSSIBLE
NER School of Excellence
AFFILIATED TO CBSE UP TO SENIOR SECONDARY
(Affiliation Number : 130709)
ENROLL NOW
COURSES OFFERED
Grades VIII to X
Foundation Classes for Competitive Exams
Grades XI & XII
IIT, NEET Coaching
Fun Learning, Inspired Education, Limitless Opportunities.
NURSERY - GRADE XII
: 70969-70969 | 63059-24075 | 63059-24076
NADUKUDITI PALEM, NR ROAD, RANASTHALAM MANDAL, SRIKAKULAM - 532 407, ANDHRA PRADESH
Follow us on
NER School of Excellence




విజయం కలిగిందని విర్రవీగకు అపజయం కలిగిందని నిరాశపడకు
విజయమేమి అంతం కాదు, అపజయం తుదిమెట్టుకాదు
స్వామి వివేకానంద జయంతి
(జనవరి 12) &
మకర సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీ R. ఆదిత్యరెడ్డి
BJP కౌన్సిలర్
నార్సింగి మున్సిపాలిటీ

# గుడిని దోచుకుంటున్నారు!

**అలోక్ కుమార్, వీహెచ్‌పీ జాతీయ అధ్యక్షుడు**

వీహెచ్‌పీ జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాల నిర్వహణపై ఆందోళన వెలిబుచ్చారు. "రాష్ట్రంలోని ప్రతి ఒక్క దేవాలయమూ తన ఆదాయంలో 7% ప్రభుత్వానికి ఇవ్వాల్సిందే. ఆదాయంలో మరో 5% సాముదాయక క్షేమ నిధి – కామన్ గుడ్ ఫండ్‌కు పోతుంది. వీటికి తోడు దేవాలయాలు అధిక పన్నులు, కరెంటు చార్జీలు కట్టాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం అలా హిందూ దేవాలయాల నుంచి మూటగట్టుకున్న రాబడిని లౌకికవాదం ముసుగులో ఇతర సామాజిక వర్గాలకు పంచిపెడుతోంది. హిందువుల వనరులను దోచుకుంటోంది" అని మండిపడ్డారు. దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ జోక్యాన్ని ఆయన దుయ్యబట్టారు. దేవాలయానికి సంబంధించిన అన్ని నిర్ణయాలను ధర్మకర్తలకు బదులుగా కార్యనిర్వాహణ అధికారులు – ఈవోలు చేపడుతున్నారని అన్నారు. తద్వారా దేవాలయ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలకు అసలు సిసలు హక్కుదారులైన హిందువులకే వాటి నిర్వహణా బాధ్యతలను అప్పగించాలని అలోక్ కుమార్ డిమాండ్ చేశారు. "హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనంతో వాటి ఆదాయం దుర్వినియోగమవుతోంది. ప్రభుత్వాలు చట్టాలు రుద్ది ఆలయాలలో అన్య మతస్తులను ప్రోత్సహిస్తున్నాయి. ఆలయ ఆదాయాలను ధర్మం కోసం వెచ్చించాలి తప్ప రాజకీయ, వ్యక్తిగత అవసరాల కోసం కాదు. ఇతర మతాల ప్రార్థనామందిరాల జోలికి వెళ్లని ప్రభుత్వాలు హిందూ ఆలయాలనే లక్ష్యంగా చేసుకున్నాయి. ఆలయాలకు అనుబంధంగా గోశాలలు, గురుకులాలు ఉండేవి. సాంస్కృతిక కార్యక్రమాలు, పెళ్లిళ్లు జరిగేవి. గ్రామపెద్దలు తీర్పులను న్యాయబద్ధంగా అక్కడే ఇచ్చేవారు. ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం వంటి వాటి నిధులను ఆడిట్, కామన్ గుడ్ ఫండ్ పేరిట తీసుకోవడం ఆక్షేపణీయం. ఆలయాల ఆదాయ

# ధర్మం పట్ల అవగాహన లేకనే..

**మిలింద్ పరాండే, వీహెచ్‌పీ అఖిల భారత సంఘటన కార్యదర్శి**

స్వాతంత్ర్యానికి పూర్వం విదేశీయులు హస్తగతం చేసుకుంటే స్వతంత్ర దేశంలో ప్రభుత్వాల పెత్తనం పెరిగిపోయింది అన్నారు వీహెచ్‌పీ అఖిల భారత సంఘటన కార్యదర్శి మిలింద్ పరాండే."ఆలయాలను తిరిగి హిందూ సమాజానికి అప్పగించవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. ప్రభుత్వ హస్తాల నుంచి దేవాలయాలకు విముక్తి కల్పించాలంటూ హిందువులు చిరకాలంగా చేస్తున్న డిమాండ్‌కు విజయవాడ ఊతమిచ్చిందని అన్నారు. ప్రభుత్వం అజమాయిషీ నుంచి దేవాలయాలను తప్పించాల్సిన విషయాన్ని ప్రస్తావిస్తూ వీహెచ్‌పీ నేతలు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసినట్టు తెలిపారు. హిందువుల్లో స్వధర్మం పట్ల అవగాహన కొరవడిన కారణంగానే హిందువులపై, దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని, దేవాలయాలకు చెందిన ఆస్తులు దోపిడీకి గురవుతున్నాయని, దేవాలయాల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. దేవాలయాలకు స్వయంప్రతిపత్తిని తిరిగి సాధించుకోవడానికి హిందువుల్లో ఐక్యత అవసరమని తెలిపారు. విదేశీ సంస్కృతి ప్రభావంతో దేశంలో మాదకద్రవ్యాల వినియోగం, సహజీవనం, లవ్‌జీహాద్, కులవివక్ష లాంటి అరాచకాలు పెచ్చరిల్లుతున్నాయి. దేశంలో హిందువుల జనన రేటు తగ్గుతోంది. హిందూ సమాజం ఉంటేనే దేవాలయాలను రక్షించుకొని సంస్కృతిని కాపాడుకుంటుంది." అన్నారాయన.





మన ఆలయాలను మన సంప్రదాయం ప్రకారమే నిర్వహించుకుందామని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కోటేశ్వరశర్మ పిలుపునిచ్చారు. "దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలసి ఉమ్మడిగా సహకార భావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించు కుంటాం. అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదు, దానికి అయోధ్య దేవాలయమే ఓ ఉదాహరణ" అని వివరించారు.

రోజుకు రెండున్నర లక్షల మంది భక్తులకు దర్శనాలు సాఫీగా అయోధ్యలో జరుగుతుంటే అలాంటి వ్యవస్థను మన ఊళ్లో మన ప్రజలు, మన భక్తులు కలసి ఎందుకు ఏర్పాటు చేసుకోలేము అని ఆయన ప్రశ్నించారు. ప్రతీ దేవాలయానికీ తనదైన ఆగమశాస్త్రం, సంప్రదాయం ఉన్నాయి. ఆ పద్ధతుల్లో గుడులను నిర్వహించాలి. ఆ పద్ధతిలో దేవాలయాల నిర్వహణ స్వతంత్రంగా జరగాలన్నారు.

ప్రభుత్వాల నుంచి తీసుకుని దేవాలయాలను ఎవరు నిర్వహిస్తారనీ, వీహెచ్‌పీయా, ఆర్‌ఎస్‌ఎస్ వారా అంటూ కొందరు ప్రశ్నించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఆలయాలను హిందూ సమాజమే ఐక్యంగా నిర్వహిస్తుందని, హిందూ సమాజానికి ఆ శక్తి ఉందని స్పష్టం చేశారు. ధనానికి లోటు లేదు. నిర్వహణా సామర్థ్యానికి లోటు లేదు. హిందువుల్లో అన్ని రకాల శక్తియుక్తులు కలిగినవారు ఉన్నారన్నారు.

ఈస్టిండియా కంపెనీ, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాల ద్వారా ఆలయాల నిధుల దుర్వినియోగం ప్రారంభమైందని ఆయన చెప్పారు.ఆ తర్వాత తమిళనాడు, దాని ఆధారంగా ఆంధ్రప్రదేశ్





వనరులను లౌకికతత్వం ముసుగులో ఇతర వర్గాలకు పంచుతోంది. ఆలయాల నిధుల నుంచి తీసుకుంటున్న 12 శాతాన్ని హిందువుల అవసరాలకే కేటాయించాలి. ఆగమశాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహణ బాధ్యతను బ్రాహ్మణుల తీసుకుంటారా? విశ్వహిందూ పరిషత్ తీసుకుంటుందా లేక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తీసుకుంటుందా అనే వితండవాదం, వింత ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఒకప్పుడు ఆలయాల సంరక్షణ బాధ్యతలను హిందువులే నిర్వహించేవారు. ఆ సంప్రదాయాన్ని పునరుద్ధరించి, అన్ని దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి. దేశంలోనే అతి పెద్ద ఆలయం తిరుమలలో, విశిష్టమైన కంచిపీఠంలో బ్రాహ్మణులే ఉన్నారా? బ్రాహ్మణేతరులు లేరా? హిందూ సమాజమే ఒక యంత్రాంగం (నెట్ వర్క్)గా ఏర్పడి దేవాలయాల సంరక్షణ బాధ్యతను తీసుకోవాలి. మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించాలి." అని ఆయన పిలుపునిచ్చారు.

# ఆలయాలను నిర్వహించుకునే సత్తా హిందువులకుంది

## వీహెచ్‌పీ కేంద్రీయ సంయుక్త కార్యదర్శి కోటేశ్వరశర్మ

దేవాదాయ శాఖలు ఏర్పడ్డాయి. అప్పట్లోనే సుప్రీం కోర్టు ఎండో మెంట్స్ చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంగా చెప్పాయన్నారు. "ఆ మూడు దేవాలయాలు (అయోధ్య, మధుర, కాశీ) ఇవ్వకపోతే 30 వేల దేవాలయాలు తీసుకుంటాం అని 34 సంవత్సరాల క్రితమే హిందూ సమాజం నినదించింది. దేశమంతా దేవాలయాలను రాజకీయ పార్టీల, ప్రభుత్వాల కబంధహస్తాల నుండి విముక్తం చేయడానికి తొలి ప్రయత్నమే ఈ హైందవ శంఖారావం" అని చెప్పారు కోటేశ్వరశర్మ. "నిజానికి ఈ శంఖనాదం ఈనాటిది కాదు. 1987లోనే చల్లా కొండయ్య కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా చినజీయర్ స్వామి నిరాహారదీక్ష చేసిననాడే మొదలైంది. కమలానంద భారతీ స్వామి పాదయాత్ర చేసి రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ఆస్తుల వివరాలు, వాటిలో అన్యాక్రాంత మైన ఆస్తుల వివరాలూ సేకరించారు. ఆలయాల్లో ఆస్తుల వివరాలతో బోర్డులు పెట్టించింది ఆయనే. అలా ఈ ఉద్యమానికి ఎప్పుడో పునాది పడింది. చల్లా కొండయ్య నివేదికలో అర్చకులు, ట్రస్టుబోర్డులు, ఉద్యోగులు దేవాలయాల ఆస్తులను భ్రష్టుపట్టిస్తున్నా రని, అవినీతికి పాల్పడు తున్నారనీ పేర్కొన్నారు. కానీ నేటివరకూ ఆ అక్రమాలను నిరూపించలేక పోయారు, అన్యాక్రాంతమైన భూములను అప్పగించలేకపోయారు. చల్లా కొండయ్య కమిషన్ దేవాలయాలపై పెత్తనాన్ని ప్రభుత్వాధి కారులకు అప్పజెప్పింది. దానివల్ల అన్యమతస్తులు దేవాలయాల్లో ఉద్యోగులు అయ్యారు. పూజలపై ఆంక్షలు విధించారు. హిందూసమాజం సాధుసంతుల మార్గదర్శనంతో దేవాలయాల నిర్వహణ సమర్థంగా చేసుకోగలదు" అని అన్నారు. ఆ పని స్థానికంగా ఉన్న ధార్మిక ట్రస్టుల ద్వారా జరగాలని తెలిపారు. దేవాలయ నిర్వహణలో ఆనువంశిక ధర్మకర్తలు, అర్చకులు, భక్తుల పాలుపంచుకోవాలని చెప్పారు. ఆ క్రమంలో ప్రభుత్వ జోక్యం లేకుండా ప్రతీ దేవాలయానికి తనదైన ఆగమశాస్త్రం, ఆచారాలు, సంప్రదాయాలను అనుసరించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అర్చకుల హక్కులు కాలరాస్తూ తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆరోజు జీయరుస్వామి, పెజావర్ స్వామి ప్రారంభించిన దీక్షను హిందూ సమాజం సరిగ్గా అర్థం చేసుకోలేదని, తర్వాత తిరుపతిలో మార్పు చేర్పుల మీద చినజీయర్ స్వామి పెద్ద ఉద్యమం ప్రారంభించారని, ఆ ఉద్యమం సఫలం కాలేదనిపించిందని, అందరూ కలసి చేద్దామనుకున్నా సాధ్యం కాలేదన్నారు. తర్వాత కమలానంద భారతి స్వామీజీ రంగప్రవేశం చేసారు. ఊరూరా జనజాగృతి చేశారని, రథయాత్రతో రాష్ట్రంలో ప్రతీ దేవాలయం గురించి వివరాలు సేకరించారన్నారు. ప్రతీ దేవాలయాల ఆస్తుల వివరాలు, వాటిలో అన్యాక్రాంతం అయిన వివరాలు సేకరించారు. దేవాలయాల్లో ఆస్తుల వివరాలతో




బోర్డులు పెట్టించింది ఆయనేనని కోటేశ్వరశర్మ తెలిపారు. అలా ఈ ఉద్యమానికి ఎప్పుడో పునాది పడింది. వీహెచ్‌పీ ఆవిర్భావ సమయం నుంచే దేవాలయాల విముక్తి గురించి ఉద్యమాల నిర్మాణం ప్రారంభించిందని గుర్తు చేశారు. దేవాలయ రక్షణకు ఉద్దేశించిన ఒక కొత్త చట్టం నమూనాను తాము ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందచేశామని శర్మ తెలియచేశారు. తరువాత అయినా ప్రభుత్వం తన అధీనంలోని ఆలయాలను హిందూ సమాజానికి అప్పగిస్తుందని ఆశిస్తున్నామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ★




**ప్రతి సంక్రాంతికి పెద్ద చిత్రాలు విడుదలై సినిమా అభిమానులలో జోష్ నింపుతుంటాయి. ఈ యేడాదీ అందుకు మినహాయింపు కాదు. సీనియర్ స్టార్ హీరోలు బాలకృష్ణ, వెంకటేశ్‌తో పాటు రామ్ చరణ్ చిత్రం కూడా ఈసారి సంక్రాంతి బరిలో నిలిచి అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. నిజానికి ఈ యంగ్ హీరో సినిమానే ఈసారి సంక్రాంతికి వారిద్దరి సినిమాలకంటే ముందు వస్తోంది.**

# సంక్రాంతికే అసలైన సందడి!

రాజమౌళి తెరకెక్కించిన 'ట్రిపుల్ ఆర్' తర్వాత నెల రోజులకే వచ్చిన 'ఆచార్య'లో రామ్ చరణ్ కీలక పాత్రను పోషించాడు. ఆ సినిమా పరాజయం పాలైంది. ఆ తర్వాత వస్తున్న సినిమానే 'గేమ్ ఛేంజర్'. దాదాపు మూడేళ్ళుగా ఈ చిత్ర నిర్మాణం జరుగుతూ ఉంది. గత యేడాదే రావాల్సిన ఈ సినిమాను పలు మార్లు వాయిదా వేసి ఎట్టకేలకు సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తున్నారు దిల్ రాజు. జనవరి 10న జనం ముందుకు వస్తున్న 'గేమ్ ఛేంజర్'ను శంకర్ తెరకెక్కించారు.


గత కొన్నేళ్ళుగా శంకర్‌కు సరైన విజయం లేదు. భారీ అంచనాలతో గత యేడాది వచ్చిన 'భారతీయుడు–2' కూడా పరాజయం పాలైంది. అలానే దిల్ రాజు కూడా ఇటీవల మీడియా సమావేశంలో కరోనా తర్వాత తనకు సరైన విజయం దక్కలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో తీసిన 'గేమ్ ఛేంజర్' ఎలాగైనా విజయం సాధించి, తనను ఒడ్డున వేస్తుందని ఆయన ఆశాభావంతో ఉన్నారు. రామ్ చరణ్ సరసన 'వినయ విధేయ రామ'లో నటించిన కియారా అద్వానీ ఇందులో మరోసారి నాయికగా నటించింది. అలానే అంజలి రామ్ చరణ్ పోషించిన మరో పాత్రతో జోడీ కట్టింది. ఎస్.జె. సూర్య ముఖ్యమంత్రిగా నటించిన ఈ సినిమాలో ఆయన్ని ధిక్కరించే ఐ.ఎ.ఎస్. అధికారి పాత్రను రామ్ చరణ్ పోషించాడు. ఎస్. తమన్ సంగీతం సమకూర్చిన ఈ సినిమా పాటలకు మంచి స్పందనే లభించింది. అయితే ఆశించిన స్థాయిలో ఈ మూవీకి బజ్ అయితే క్రియేట్ కాలేదు. అండర్ డాగ్‌గా వస్తున్న 'గేమ్ ఛేంజర్' ఏ మేరకు ప్రేక్షకులను మెప్పిస్తుందో చూడాలి.

ఇక సంక్రాంతి సీజన్‌కు వస్తున్న నందమూరి బాలకృష్ణ చిత్రం 'డాకు మహారాజ్'పై అభిమానులకు భారీ అంచనాలే ఉన్నాయి. ఎందుకంటే... ఇప్పటికే 'అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి' చిత్రాలతో బాలకృష్ణ హ్యాట్రిక్ సాధించారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్‌లోనే కాదు... బాబీ దర్శకత్వంలోనూ బాలకృష్ణ మొదటిసారి నటిస్తున్నాడు. ఈ సినిమాలోనూ బాలకృష్ణ పలు పాత్రల్లో కనిపించబోతున్నారని తెలుస్తోంది. విశేషం ఏమంటే... ఈ సినిమాకూ ఎస్. తమన్ సంగీతం అందించాడు. అంటే అతని సినిమాలు ఈ సంక్రాంతి సీజన్ లో బ్యాక్ టు బ్యాక్ రెండు రాబోతున్నాయి. బాలకృష్ణ సినిమాను జనవరి 12న రిలీజ్ చేస్తున్నారు. నైజాం ఏరియాలో దీనిని విడుదల చేస్తోంది దిల్ రాజే! పూర్తి స్థాయిలో మాస్, యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఉండే ఈ చిత్రంలో ప్రగ్యాజైస్వాల్, శ్రద్ధ శ్రీనాథ్, చాందినీ చౌదరి, ఊర్వశీ రౌతేలా కీలక పాత్రలు పోషించారు. బాలయ్య మార్క్ సంభాషణలతో, మాస్ పాటలతో ఈ సినిమా ఉండబోతోందని ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. పైగా సంక్రాంతి బాలకృష్ణకు బాగా కలిసొచ్చే సీజన్. ఈ పండక్కి వచ్చిన బాలకృష్ణ సినిమాలు బ్లాక్ బస్టర్స్‌గా నిలిచాయి.

గత యేడాది సంక్రాంతికి వెంకటేశ్ 'సైంధవ' మూవీ విడుదలై పరాజయం పాలైంది. ఆ యాక్షన్ సెంటిమెంట్ మూవీకి పూర్తి భిన్నంగా ఇప్పుడు వెంకటేశ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా చేశాడు. ఇప్పటికే వెంకటేశ్‌తో 'ఎఫ్ 2, ఎఫ్ 3' తీసిన అనిల్ రావిపూడి దీనికి దర్శకత్వం వహించాడు. ఆ రెండు సినిమాలతో పాటు, వాటికి ముందు వెంకటేశ్, మహేశ్ బాబుతో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'ను తీసిన దిల్ రాజు ఈ తాజా చిత్రానికి నిర్మాత. అంటే వెంకటేశ్, దిల్ రాజు కాంబినేషన్ లో ఇది నాలుగో సినిమా. ఈ సినిమాలో మాజీ పోలీస్ ఆఫీసర్ పాత్రను వెంకటేశ్ చేశాడు. అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్‌గా మీనాక్షి చౌదరి, భార్యగా ఐశ్వర్య రాజేశ్ నటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనింగ్ కిడ్నాప్ డ్రామాకు భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ ఇచ్చారు. వినోదంతో పాటు ఇందులో యాక్షన్ ఎపిసోడ్స్‌కు కొదవ ఉండదని ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. ఈ సినిమా జనవరి 14న సంక్రాంతి రోజే వస్తోంది.

విశేషం ఏమంటే... బాలకృష్ణ, వెంకటేశ్, రామ్ చరణ్ నటించిన మూడు సినిమాలు ఆరేళ్ళ క్రితం సంక్రాంతి సీజన్ లోనే వచ్చాయి. ఎన్టీఆర్ బయోపిక్ 'కథానాయకుడు'లో బాలకృష్ణ నటించగా, రామ్ చరణ్ 'వినయ విధేయ రామ' మూవీ చేశాడు. ఈ రెండు సినిమాలతో పాటే సంక్రాంతికే వెంకటేశ్ 'ఎఫ్ –2' విడుదలైంది. మొదటి రెండు చిత్రాలు పరాజయం కాగా... వెంకటేశ్, వరుణ్ తేజ్ నటించిన 'ఎఫ్ –2' చక్కని విజయాన్ని అందుకుంది. మరి ఆరేళ్ళ తర్వాత కూడా అదే సీన్ రిపీట్ అవుతుందా? లేకపోతే బాలకృష్ణ, రామ్ చరణ్ సినిమాలు కూడా విజయం సాధిస్తాయా? అనేది వేచి చూడాలి. ఏదేమైనా కొత్త సంవత్సరం ప్రారంభ వారాంతంలో ఆరు సినిమాలు వచ్చినా... అవేవీ బాక్సాఫీస్ బరిలో ప్రభావం చూపలేకపోయాయి. సో... అసలు సందడి సంక్రాంతికే మొదలు కాబోతోంది.

**అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్


Arise, Awake, and stop not until the goal is reached
Happy
Vivekananda Jayanthi
&
Makara Sankranthi
ISHWAR KUMAR NAREDI B.E.(Mech)
Proprietor
Off : 64540692, 23720171
Cell : 9849536579
SHIV ENTERPRISES
Manufacturers of :
Press Components, Deep Dwawing Components,
Metal Froming (Spinning) In Ferrous & Ferrous Metals
Plot no.113, CIEEP Gandhinagar, Balanagar Township, Hyderabad- 500037


సంక్రాంతి
శుభాకాంక్షలు
బలమే జీవనము
బలహీనతయే మరణం
హిందూ బంధువులకు......
స్వామి వివేకానంద జయంతి
(జనవరి 12)
శుభాకాంక్షలు
వెంకటాద్రి రెడ్డి
(అడ్వకేట్ -గద్వాల్ )
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీజేపీ, తెలంగాణ

# మీ పిచ్చివాళ్లకు మా పూనకాలు సమాధానం ఇస్తాయి జాగ్రత్త!



### వీహెచ్‌పీ రాష్ట్ర సహకార్యదర్శి పర్రె కోటేశ్వరరావు

శంఖారావం కార్యక్రమానికి హిందూ బంధువులతో రాయలసీమ నుంచి వస్తున్న బస్సు మీద ముందు రాత్రి (జనవరి 4) దాడి జరిగిందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి పర్రె కోటేశ్వరరావు తెలియచేశారు. "ఈమధ్య కూడా పెదన, బొబ్బిలి, రాయచోటి, మదన పల్లె తదితర ప్రాంతాల్లో హిందువులపై ఎన్నో దాడులు జరిగాయి. హిందూ సమాజం అన్యమతస్తుల దాడులు, రక్షణ విభాగం నుండి కేసులు, ప్రభుత్వం నుండి ఆంక్షలను ఎదుర్కొంటోంది. హిందువులు ఓర్పు కోల్పోతే ఏమైనా జరగొచ్చు. అన్యమతస్తుల దాడులను పిచ్చివాళ్ల చేష్టలు అంటే, హిందువులకు దేవతల పూనకాలు వస్తాయి.

అప్పుడు హిందువుల నుండి పైమూడు వ్యవస్థలూ తమను తాము కాపాడుకోగలుగుతాయా?" అని ప్రశ్నించారు.

# చివరికంటా సనాతన ధర్మంతోనే



### గరికముక్కు వెంకటసుబ్బయ్య

ఎస్సీ, ఎస్టీ వర్గాలలో చాలా సామాజిక వర్గాలు ఉన్నాయి. వాటికి సంబంధించిన రిజర్వేషన్లు దుర్వినియోగమవుతున్నాయి అని గరికముక్కు వెంకటసుబ్బయ్య (ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం) గుర్తు చేశారు. తాము సనాతన ధర్మాన్ని ప్రేమిస్తామని, హిందువులుగానే తుదికంటా ఉంటామని ఆయన సభలో ప్రకటించారు.

# వారికి చెట్టూ, పుట్టా భగవంతుడే

### చడ్డా గోపీనాథ్, వనవాసి కల్యాణ్ ఆశ్రమం

వనవాసీలు దేశ సంస్కృతి సంప్రదాయాలు, కళలకు పట్టుగొమ్మలు. అనేక తెగలు సుమారు 700 భాషలు మాట్లాడతాయి. స్వరాజ్య సమరంలో ఎందరో మన్యం వీరులు దేశ రక్షణకు ప్రాణాలను పణంగా పెట్టారు. బ్రిటీష్ పాలకుల దాష్టీకాలను ప్రతిఘటించారు. వారికి ప్రతీ సందర్భమూ ఆధ్యాత్మికతతో ముడి పడి ఉంటుంది. వారికి చెట్టు,పుట్ట భగవత్ స్వరూపం.

# జాతి యావత్తూ ఆదివాసీలే



### కిమిడి అచ్చమ్మ, వనవాసి కల్యాణ్ ఆశ్రమం

అడవులలో నివసించేవారిని 'ఆదివాసి'లు అనడం పరిపాటైపోయింది. ఆ పదమే అభ్యంతరకరం. ఆ మాటకు వస్తే, మానవ జాతి యావత్తు 'ఆదివాసీ'లే. హిందూ దేవుళ్లందరూ కొండలపైనే ఉంటారని ఆమె గుర్తు చేశారు. రామచంద్ర ప్రభువు కూడా అడవికి వచ్చి శబరి మాత అందించిన ఎంగిలి పండ్లనే భక్తిగా ఆరగించాడని అచ్చమ్మ అన్నారు. తెల్లపాలకులు ఈ దేశంలో తమ పబ్బం గడపుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజలలో విభజన తెచ్చారు.

వారు దేశం వీడివెళ్లినా వారు పెట్టిన దుస్సంస్కృతి కొనసాగడం శోచనీయం. హిందూ సనాతన ధర్మవ్యాప్తికి వనవాసీలు చేసిన, చేస్తున్న సేవలు వెల కట్టలేనివి. వాల్మీకి మహర్షి రామాయణ కావ్యాన్ని అందించారు. దేశంలో అన్యమత ప్రచారాన్ని, మతమార్పిడులను ప్రతిఘటించడంలో వీరు ముందున్నారు.



# సేవలు-ఆతిథ్యం

హైందవ శంఖారావాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విశ్వహిందూ పరిషత్ సభకు హాజరైన వారికి శక్తిమేరకు సౌకర్యాలు కల్పించింది. కార్యకర్తలు అంకితభావంతో సేవలు అందించారు. కొన్ని గంటల పాటు సాగిన ఈ కార్యక్రమం వెనుక కొన్ని నెలల కృషి కనిపించింది. వేదిక నుంచి అతిథులకు కుర్చీల ఏర్పాటు వరకు, భారీ సంఖ్యలో హాజరైన వారికి అన్నపానీయాల సరఫరాలో ఏ మాత్రం లోటుకనిపించలేదు. 'అక్షయ పాత్ర' నిర్వాహకుల భోజన తయారీ ప్రశంసలను అందుకుంది. మంచినీరు, మజ్జిగ సరఫరాలో స్వచ్ఛంద కార్యకర్తల (యువతులు, మహిళలు) సేవలు మన్ననలు అందుకున్నాయి. స్త్రీ పురుషులకు ప్రత్యేకంగా శౌచాలయాలు ఏర్పాటయ్యాయి. ఒక్కమాటలో, ఇటీవలి సంవత్సరాలలో జరిగిన వివిధ రకాల అనేక భారీ బహిరంగ సభలతో పోల్చితే హైందవ శంఖారావం సభ ఎంతో ప్రశాంతంగా ముగిసిందని పలువురు వ్యాఖ్యానించారు.

# దేవాలయ పాలకమండళ్లలో అన్యమతస్తులకు చోటు లేదు



### వీహెచ్‌పీ జాతీయ ఉపాధ్యక్షులు గోకరాజు

దేవాలయ పాలకమండలిలో అన్యమతస్తులకు చోటు లేదని వీహెచ్‌పీ జాతీయ ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు అన్నారు. దేవాలయాల పవిత్రత పరిరక్షణ కోసం వాటికి స్వయంప్రతిపత్తిని కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

''ఇటీవల దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయి. ఆలయ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలి. హిందూ ధర్మానికి మూలమైన ఆలయాలు రాజకీయ పునరావాసాలుగా మారడం శోచనీయం. ఆలయ పాలకమండళ్ల సభ్యులుగా, ఉద్యోగులుగా ఉన్న అన్యమతస్తులను, నాస్తికులను తక్షణం తొలగించాలి. ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి. హిందూదేవాలయాల విముక్తిపోరుకు ఈ 'శంఖారావం' నాంది. అదీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభం కావడం ఆనంద దాయకం.'' అన్నారాయన.



# హారతి.. ప్రమాణం..

తొమ్మిది అంశాలతో రూపొందించిన విజయవాడ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉంటామని, అమలుకు ఇతోధికంగా పాటుపడతామని సమ్మేళనానికి వచ్చిన వారందరితోను చినజీయర్ స్వామి ప్రమాణం చేయించారు. ఆ కార్యక్రమం తరువాత భరతమాతకు హారతి ఇచ్చారు. దీనితో అసలు కార్యక్రమాలు పూర్తయ్యాయి. అంతవరకు కూడా హిందూ బంధువులంతా ఓపికగా పాల్గొన్నారు. తరువాత కూడా కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. పీవీఎన్ కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.


# మూడున్నర లక్షల మంది హాజరు?

జనవరి 5న నిర్వహించిన హైందవ శంఖారావం ఘన విజయం సాధించింది. ప్రజా స్పందన అపూర్వం. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పంచాయతీల నుంచి ప్రజలు ఇందులో పాల్గొన్నారు. అంటే దాదాపు అన్ని గ్రామాలవారు భాగస్థులయ్యారు. కాబట్టి నాలుగు లక్షల మంది వచ్చి ఉంటారని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు. మహిళలు కూడా సమాన సంఖ్యలో పాల్గొనడం విశేషం. యువత సంఖ్య గణనీయంగా ఉంది. అతి తక్కువ సమయంలోనే ట్రాఫిక్ క్రమబద్ధం చేయగలిగారు పోలీసు వారు. ఇందుకు కారణం, పాల్గొన్నవారి నిబద్ధత. అలాగే ప్రణాళికా బద్ధంగా మార్గాలను నిర్దేశించి, వాహనాలను పంపించడం వల్ల కూడా ఇది సాధ్యమైంది. ఇంతటి విజయం వెనుక అనేక మంది కార్యకర్తల అకుంఠిత దీక్ష ఉంది. శ్రమదానం ఉంది. కఠోర దీక్ష ఉంది. రెండురోజుల పాటు పూర్తిగా శంఖారావం సేవలో ఉన్నవారు 4,000 మంది. 15 రోజుల పాటు తమ సమయాన్ని కేటాయించిన వారు 40 మంది. వీరే ప్రబంధకులు.

కేసరపల్లి ప్రాంగణంలోకి వచ్చిన వాహనాల సంఖ్య కూడా అధికారికంగా వెల్లడైంది. బైక్‌లు 8,855. కార్లు 4,870. బస్సులు 3,839.

**'అది మీ క్రమశిక్షణ'**

ఇది ఓ పోలీసు అధికారి అన్న మాట. చాలా కాలానికి మాకు పనిలేకుండా, మాతో పెద్ద ప్రమేయం లేకుండా కార్యక్రమం సాగింది. చిన్నపాటి, ఒక మాదిరి కార్యక్రమాలకే హైరానా పడే తమకు ఈనాటి సభికుల క్రమశిక్షణ ఆశ్చర్యం, సంతోషం కలిగించాయని, అది ఇక్కడికి వచ్చిన వారి క్రమశిక్షణతో సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తమకు మంచి భోజనం ఏర్పాటు చేసినందుకు కూడా నిర్వాహకులకు ధన్యవాదాలని ఆయన అన్నారు. సభికులు ఉదయం నుంచి ప్రశాంతంగా చేరుకున్నట్లే కార్యక్రమం తరువాత తిరుగు ప్రయాణమయ్యారు.



# 'సంక్రాంతి' –

'క్రాంతి' అంటే మార్పు అని అర్థం. సూర్యుడు ఒక రాశి నుండి మరో రాశిలోకి మారడాన్ని 'సంక్రాంతి' అని అంటాం. భూమి సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉంది. ఈ విధంగా తిరగడానికి 365 రోజుల కాలం పడుతుంది. ఈ కాలాన్ని చాంద్ర, సౌరమానాల ప్రకారంగా 12 మాసాల కాలంగా విభజించారు. జ్యోతిశ్చక్రంలో కూడా 12 రాశులు ఉంటాయి. సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున ఒక నెలకు 30 డిగ్రీలు తిరుగుతాడు. ఒక నెల ఒక రాశిలో ఉంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ రాశి పేరుతో ఆ మాసాన్ని పిలుస్తుంటాం. సూర్యుడు ధనుస్సులో ఉంటే ధనుర్మాసం అవుతుంది.



జనవరి 15 సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ సాగికమలాకరశర్మ, మనోహరి వ్రాసిన ప్రత్యేక వ్యాసం

జ్యోతిశ్చక్రంలో నాలుగు ప్రత్యేకమైన గుర్తింపు గలిగిన బిందువులు ఉన్నాయి. అవి మేషం, కర్కాటకం, తుల, మకర రాశులు. సూర్యుడు మేషం, తులలలో ఉన్నప్పుడు 'విషువత్తులు' ఏర్పడుతాయి. విషువత్తులంటే పగలు రాత్రి సమానంగా ఉండే రోజులు. అదేవిధంగా కర్కాటకంలోకి వచ్చినపుడు దక్షిణాయన ప్రారంభం, మకరంలోకి వచ్చినపుడు ఉత్తరాయణ ప్రారంభం అవుతుంది. ఈ ఉత్తరాయణ ప్రారంభకాలం పుణ్యదినంగా, ఉత్తరాయణమంతా దైవ సంబంధమైన ఉత్తమ కాలంగా పరిగణిస్తూ మకరరాశిలోకి సూర్యుడు ప్రవేశించే రోజును 'మకర సంక్రాంతి' పర్వంగా ఆచరించడం ప్రారంభమైంది. ఈ మార్పులన్నీ భూమి సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉండడంవల్ల జరుగుతుంటాయి. ఆకాశంలోని నక్షత్ర, గ్రహగతుల ప్రభావం వల్లనే రుతువులు ఏర్పడడం, ఇతర ప్రభావాలు ఉంటాయి. ఈ ప్రభావాలను భూమి స్వీకరించడంతో ఒక పద్ధతి, గమనం కనపడుతున్నాయి. వీటి ఆధారంగానే వివిధ వాతావరణాలకు అనుగుణంగా మానవ శరీరం స్పందిస్తుంది. కాలంలో వచ్చే మార్పులకు అనుగుణంగా, వాటిని సద్వినియోగం చేసుకుంటూ, భౌతిక, మానసిక అభ్యుదయాన్ని సాధించే ఉద్దేశంతోనే పండుగలు ఏర్పడ్డాయి.

పండుగల్లో 'సంక్రాంతి' అతి పెద్ద పండుగ. చాంద్రమానాన్ని అనుసరించి సూర్యుడు మకరరాశికి జనవరి 14 లేదా 15వ తేదీలలో ప్రవేశిస్తాడు. అందువల్ల ఈ పండుగకు జ్యోతిష పరంగా నిశ్చయమైన తేదీలు ఉన్నాయి. ఇది మూడురోజుల కనుము పండుగలు.

ప్రకృతిలో ఒకానొక మార్పు జరిగినపుడు నూతనమైన కాంతులు విశ్వవీధుల నుండి మనలను ప్రభావితం చేస్తున్నప్పుడు వాటికి అనుకూలంగాను స్పందించి ఆ ఉత్సవాన్ని అందరితో కలిసి పంచుకోవడమే పండుగల అంతర్గతమైన జ్యోతిషాంశం. ప్రతీ పండుగకు జ్యోతిషంతో సంబంధం ఉంది. జ్యోతిశ్చక్రంలోని గ్రహాలు, నక్షత్రాల ఉదయాస్తమయాలే ఈ పండుగలన్నింటికీ మూలకారణం.

ఈ పండుగ విధానాలలో సమైక్యత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం మొదలైనవి ముఖ్యమైన అంశాలుగా కనిపిస్తున్నాయి.

**'కలయంపి చల్లి యలికిన**
**తలవాకిళులందు ఆంధ్ర తరళాక్షులు ము**
**గ్గుల దొందరలిడిరి, భుజం**
**బుల నుండి జడల్**
**భుజంగములగుచున్ వ్రేలన్'**

అంటూ పల్లా దుర్గయ్య కవి 'గంగిరెద్దు' కావ్యంలో సంక్రాంతి సమయంలో స్త్రీల విధి విధానాలలో భాగమైన ముగ్గుల గూర్చి వివరించారు. ప్రకృతిలో మార్పు వస్తున్నప్పుడు కొన్ని క్రొత్త రకాల బ్యాక్టీరియాలు ఎదిగే అవకాశం, అవి మానవులపై అనేక దుష్ప్రభావాలు కలిగించే అవకాశాలు ఉంటాయి. అందుకే శుభ్రత పాటించడం కోసమే వివిధ పండుగలలో వేరు వేరు ఆకారాలు ఏర్పడినాయి. సంక్రాంతి సమయంలో ఇంటి ముందర చక్కగా పేడలతో చల్లి, పెద్ద, పెద్ద ముగ్గులు, వాటిలో రంగులు నింపి వాటిపైన 'గొబ్బెమ్మలు' పెడుతుంటారు. అవి కూడా ఆవుపేడతో తయారుచేసినవే. దానిపైన పూలు జల్లి దాని చుట్టూ తిరిగి ఆడతారు. 'గొబ్బి' పాటలు ఈ విధంగానే వెలుగులోకి వచ్చినవి.

భోగి రోజున భోగి మంటలు వేయడం సంక్రాంతి నాడు పిల్లలకు భోగి పండ్లుపోయడం, కనుము నాడు పశు ఆరోగ్యానికై ప్రత్యేకంగా శుభ్రపరచి పసుపు మొదలైనవి వాటికి రాసి బ్యాక్టీరియాను తరిమికొట్టడం ఈ పండుగ మూడు రోజులు జరిగే అంశాలు. ముగ్గు (సున్నం)లో ఉన్న

కాల్షియం కూడా బ్యాక్టీరియా నాశనకారియే.

అందరూ ఒక దగ్గరకు చేరి ఆనందాన్ని పంచుకుని సమైక్యతకు ఆధారంగా నిలిచిందీ పండుగ. భోగి పండుగనాడు ఆడపిల్లలు 'భోగిపాటలు' పాడుకునే సమయంలోనూ, సంక్రాంతి రోజున పేరంటం సమయంలో, బొమ్మల కొలువుల లోనూ పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఆనందోత్సా హలతో పాల్గొంటారు.

పూర్వపు ఆచారాలలో సంక్రాంతి నాడు 'గంగిరెద్దు'ల వారు ఇంటింటికి తిరగడం, బుడబుక్కలవారు ప్రొద్దున్నే అందరినీ లేపడం, హరిదాసు భగవంతుని కీర్తనలతో ఇంటింటికీ తిరగడం మొదలైన అలవాట్లుండేవి. ఈనాటికీ ఈ అలవాట్లు ఉన్నప్పటికీ పూర్వం కన్నా తగ్గినాయి.

# సౌఖ్యకాంతి

సంస్కృతీ సంప్రదాయాలకు క్రమంగా దూరంగా రావడం జరుగుతున్నది. ఇక పట్టణాలలో 'కలయంపి' చల్లే అవకాశమే లేదు. గొబ్బెమ్మలు కొనుక్కొస్తున్నారు. ప్లాస్టిక్ ముగ్గులు కూడా వచ్చాయి. ఇది ఆరోగ్యానికి, సంస్కృతికి వ్యక్తులు చేసే ద్రోహం. ఉన్నంతలో కనీసం పండుగ రోజున వీటిని పాటిస్తే అనారోగ్య పీడలుండవు. ఈ విధానాన్ని కవి రాయప్రోలు సుబ్బారావుగారు ప్రస్తావిస్తూ ఈ విధంగా అన్నారు.

**బువ్వమ్ము బంతులన్ కవ్వించి వయసు కా**
**వర మబ్బ పడతులు పాడలేరు,**
**గొబ్బితట్టిడు వేళ గూడ ప్రాయపు కన్నె**
**లరమర లే కాడ మఱచినారు**
**తద్దె పండుగల సైతముయాల లూగుట**
**మోటుగా ముగ్ధలు మూసినారు**
**రుక్మిణి మొదలుగా రుచిగొన్న బొమ్మల**
**పెండ్లిండ్లు బాలలు విడచినారు**
**ఏ నిరపరాధ ముగ్ధ క్రీడలింతవరకు**
**జాతి ముఖ తిలకములైన చానలందు**
**సెంచె నానంద సౌందర్య సంచయమును**
**ఆ శుభము లస్తమించెడి నరయురేమొ?**

నిజమే, ఆనంద, సౌందర్య సమన్వితమైన ఈ పండుగల అంతరార్థం అర్థం చేసుకోకుంటే అధోగతి తప్పదు.

వివిధ ప్రాంతాలలో ఈ పండుగ ఆచార వ్యవహారాలను ఆలోచిస్తే ఆంధ్రదేశంలోని ఆంధ్ర ప్రాంతంలో ఇది చాలా పెద్ద పండుగ. వారు వివిధ కారణాల రీత్యా ఆంధ్రదేశమంతటా ఉండటంవల్ల పండుగను అందరూ జరుపుకుంటున్నారు. తెలంగాణావారికి ఇది అశుభకరమైన పండుగ. ఈ రోజున ప్రత్యేకమైన నోములు చేస్తుంటారు తెలంగాణ వాళ్లు. సంస్కృతిలో ఈ విషయంలో ప్రక్కప్రక్కనే ఉన్నా వీరిలో ఈ వైవిధ్యం మనకు కనిపిస్తుంది.

సాహిత్యం ఆవిర్భవించక ముందే జ్యోతిషాలు ఉన్నాయి. అవి మనిషిని ఆనాడు ఈనాడు ఒకే విధంగా ప్రభావితం చేస్తున్నాయి. ప్రభావాలను అధ్యాయనం చేసి ముందుగా సూత్రీకరణ చేసిన అంశాలు జ్యోతిస్సుల గూర్చే. ఒక సూత్రము ఎక్కువ సార్లు పాటిస్తే అది జనవ్యవహారంలో వాడుక పదంగా మారిపోతుంది. అట్లాగే వచ్చినవి సామెతలు, నమ్మకాలు.

సంక్రాంతికి సంబంధించి కూడా వివిధ ప్రాంతాలలోని ఆచార వ్యవహారాలు అనేక సామెతలుగా ఏర్పడ్డాయి. అవి ముఖ్యంగా అప్పుడే వచ్చే వరి పంటను ఆధారంగా చేసుకుని 'పౌష్యలక్ష్మి' ఆరాధనాపూర్వకంగాను, పండుగలలో ఆచరించే విధి విధానాల గూర్చి కాలానుగుణంగా చేయవలసిన పనులను గూర్చి ఉన్నాయి.

కనుము నాడు మినుము కొరకాలి/ విశాఖ వరదలు సంక్రాంతి మచ్చులు/ కనుము నాడు కాకైనా వదలదు/ చేస్తే భోగి పండుగ – పాడితే ఆ భోగి/ ఉత్తరాయణం వచ్చింది ఉరేసుకోనున్నట్లు/ సంక్రాంతికి తిన్నది పదెత్తులు ఎల్లకాలం తిన్నది ఏడెత్తులు/ గాడిదకు భోగి నీళ్లు పోస్తే బూడిదలో పొర్లాడిందట/ సంక్రాంతికి సలి సంకలేపనీయదు/ రంగడే దైవం పొంగలే ప్రసాదం వంటి ఆచార వ్యవహారాలు, విధి విధానాలు, వాతావరణ ప్రభావ సంబంధ అంశాలతో కూడిన సామెతలు ఎన్నో.

చివరగా ఒక్క మాట – మన సంస్కృతి మహోన్నతమైనది. ఎన్నో రకాలుగా పరీక్షించి, నిగ్గు తేలిన అంశాలే నేటి పండుగలు ఆచారాలు. వాటికి అనుగుణంగా నడిస్తే మన దేశం సర్వ ప్రపంచానికి శిఖరాయ మానమవుతుంది. అన్ని మరిచి పాశ్చాత్య సంస్కృతివైపు ఆకర్షిస్తూ కూర్చున్నారా! అధోగతి తప్పనిసరి. జాతిని మేల్కొల్పే విధంగా ఉండే ఈ పండుగల సందర్భంలో ఈ విషయాలు ఒకసారి గుర్తుచేసుకోవడం అవసరం.

**జాగృతి,**
**జనవరి 11–17, 1999**



# నిన్నటి మిత్రు

**రెండూ ఇస్లామిక్ దేశాలే. ఇరు దేశాల్లోనూ ఉగ్రవాద తండాలున్నాయి. కానీ ఇప్పుడు పరస్పర శత్రుదేశాలుగా మారిపోయి పరస్పర దాడులు చేసుకుంటున్నాయి. ఉగ్రవాదుల స్వర్గధామమైన పాకిస్తాన్ పోషించిన తాలిబన్లు ఇప్పుడు ఆ దేశానికి శత్రువులుగా మారారు. ఆఫ్ఘనిస్తాన్‌ను ఆక్రమించుకున్న తర్వాత పాకిస్తాన్‌ను బేఖాతరు చేస్తున్నారు. 'తెహ్రిక్–ఎ–తాలిబాన్ పాకిస్తాన్' (టీటీపీ) రూపంలో తెగబడటంతో, ఆఫ్ఘనిస్తాన్ భూభాగంపై పాకిస్థాన్ వైమానిక దాడులకు దిగింది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ తనను పట్టించుకోకుండా భారత్‌వైపు చూడటం పాకిస్తాన్‌కు మింగుడు పడటం లేదు.**



పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తతలు పెరిగాయి. డిసెంబర్ 25వ తేదీన ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్ ఒక్కసారిగా వైమానిక దాడులకు దిగింది. తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలో నాలుగు గ్రామాలపై విరుచుకు పడింది. ఈ దాడుల్లో 46 మంది చనిపోయారు. ఇటీవల తమ దేశంపై తాలిబన్లు చేసిన పలు దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యకు దిగామని పాకిస్తాన్ భద్రతా అధికారులు ప్రకటించారు. వైమానిక దాడుల్లో టీటీపీకి చెందిన అగ్రశ్రేణి ఉగ్రవాదులు మరణించారని తెలిపారు. ఆ సంస్థకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయమిస్తోందని ఆరోపించారు.

పక్తికా ప్రావిన్స్‌లో మిలిటెంట్లకు శిక్షణ అందిస్తున్న శిబిరాన్ని ధ్వంసం చేసి తిరుగుబాటు దారుల్ని హతమార్చే లక్ష్యంతో ఈ దాడి జరిగిందని పాకిస్థాన్ భద్రతా వర్గాలు వెల్లడించాయి. బీజింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రామ్ కింద కొనసాగుతున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ కింద ప్రాజెక్టులలో పని చేసే చైనా జాతీయులపై దాడులు చేయడాన్ని ప్రస్తావించాయి.

పాకిస్తాన్ తమ భూభాగంపై జరిపిన దాడులను ఆఫ్ఘనిస్తాన్ ఖండించింది. తమపై చేసిన ఆరోపణలను తప్పుపట్టింది. తమ సార్వభౌమాధికారాన్ని ధిక్కరించినందుకు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది. దాడికి పాల్పడ్డవారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది.

ఇందుకు తగ్గట్లే 15వేల మంది తాలిబన్ ఫైటర్లు పాకిస్తాన్ సరిహద్దును మొహరించారు. వీరంతా పాకిస్థాన్‌పై మెరుపు దాడి చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. కాబుల్, కాందహార్, హెరాత్ నుంచి పాక్‌కు చెందిన ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌ను కలిపే సరిహద్దు దగ్గర పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు ఆఫ్ఘన్ వెల్లడించింది. తాలిబన్లకు మద్దతు గల ఓ మీడియా సంస్థ.. ఈ దాడుల్లో 19 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని పేర్కొంది.

**మిత్రులే శత్రువులయ్యారు**

ఇరు దేశాల మధ్య దాడులు కొత్తేమీ కాదు.. తాలిబన్లకు పాకిస్తాన్ నాయకులు ఒకప్పుడు స్నేహితులు. ఇప్పుడు మాత్రం బద్ధ శత్రువులు. ఒకప్పటి సన్నిహిత సంబంధాలు ఇప్పుడు ఏమాత్రం లేవు. ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత ఇరు దేశాల సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్ భూభాగం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న టీటీపీ పాకిస్తాన్‌కు పెద్ద తలనొప్పిగా మారిపోయింది. కాబూల్‌లో మాదిరే ఇస్లామాబాద్‌లో కూడా ఇస్లామిక్ ఎమిరేట్‌ను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది ఈ సంస్థ.

తమ దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న నిషేధిత టీటీపీ ఆఫ్ఘన్ గడ్డపై ఆశ్రయం పొందుతోందని పాకిస్తాన్ ఆరోపణ. దీనికి ఆఫ్ఘన్ తాలిబన్ పాలకుల మద్దతు ఉందని చెబుతోంది. దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలను ఆఫ్ఘన్ ప్రభుత్వానికి సమర్పించినా, అటు వైపు నుంచి స్పందన లేదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఉగ్రవాద గ్రూపులపై చర్యలు తీసుకోవాలని, తమ దేశంపై ఉగ్రదాడులకు పాల్పడకుండా చూడాలని కోరింది. కాగా తమ దేశంలో టీటీపీతో సహా కొన్ని విదేశీ మిలిటెంట్ గ్రూపులు ఉన్నాయని ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ అధికారులు అంగీకరిస్తున్నారు.

**పాక్ పెంచిన ఉగ్రసర్పం టీటీపీ**

పామును పెంచి పోషిస్తే అది చివరకు తననే కాటేస్తుంది అని పాకిస్తాన్‌కు తెలిసొచ్చింది. తాను పోషించిన ఉగ్రవాదానికే ఇప్పుడది బలవుతోంది. గత కొన్నేళ్లుగా టీటీపీ పాకిస్తాన్‌కు చుక్కలు చూపిస్తోంది. 1990 దశకంలో ఆఫ్ఘన్‌లోని రష్యన్ అనుకూల ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికాకు చెందిన సీఐఏ, పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ తాలిబన్లను సృష్టించాయి. అంతర్యుద్ధంలో ఆఫ్ఘనిస్తాన్‌ను హస్తగతం చేసుకున్న తాలిబన్లు షరియా చట్టాల ప్రకారం క్రూరమైన పాలన ఏర్పాటు చేశారు. 2001లో తమ దేశంపై ఉగ్రదాడికి దిగిన అల్‌ఖైదా అధినేత ఒసామాబిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చిన ఆఫ్ఘన్‌పై దాడికి దిగిన అమెరికా తాలిబన్ల పాలనను

## పాక్ పక్కలో బల్లాలు



బలూచ్, పష్తూన్ జాతుల ప్రజలు ఇటు పాకిస్తాన్‌లో, అటు ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా ఉన్నారు. వీరు ఇరువైపులా తిరుగుతుంటారు. వీరు కంచె ఏర్పాటును జాతీయతకు అవమానంగా భావిస్తున్నారు. ముఖ్యంగా బలూచ్ జాతీయుల తిరుగుబాటు పాకిస్తాన్‌కు సమస్యగా మారిపోయింది. బలూచ్ ప్రజలు పాకిస్తాన్‌లో ని బలూచిస్తాన్‌లో అత్యధికంగా ఉంటారు. ఆఫ్ఘనిస్తాన్‌తో పాటు ఇరాన్‌లో కూడా ఈ జాతీయులు నివసిస్తారు. గతంలో స్వతంత్ర పాలనను నిర్వహించుకున్న బలూచ్‌లు పాకిస్తాన్ నుంచి వేరు పడాలని బలంగా కోరుకుంటున్నారు. పాకిస్తాన్‌లో దాదాపు 45 శాతం వరకు భూభాగంగా ఉన్న బలూచిస్తాన్ అపార ఖనిజ వనరులు, సహజ సంపదకు నిలయం. కీలకమైన గ్వాదర్ ఓడ రేవు, చైనా–పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) ఇక్కడే ఉన్నాయి.

పాక్ పాలకులు ఆది నుంచి ఇక్కడి వనరులను దోచుకోవడం తప్ప అభివృద్ధి పట్టించుకోలేదు. దీంతో స్వతంత్ర దేశాన్ని కోరుకుంటున్న బలూచిస్తాన్ ప్రజలు బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ, బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్‌లను ఏర్పాటు చేసుకొని పాకిస్తాన్‌పై పోరాడుతు



# లే ఇప్పుడు శత్రువులు

అంతం చేసింది. ఆ తర్వాత 2021లో అమెరికా దళాల నిష్క్రమణ తర్వాత ఆఫ్ఘన్‌ను మరోసారి స్వాధీనం చేసుకున్నారు తాలిబన్లు. అష్రఫ్ ఘనీ ప్రభుత్వాన్ని కూల్చడంలో వారికి పాకిస్తాన్ అండగా నిలిచింది. ఇందులో భాగంగా టీటీపీ సంస్థను సృష్టించారు. దీనికి అధినేత నూర్ వలీ మెహసూద్. ఆఫ్ఘన్‌లో తాలిబన్లు కొలువుతీరిన తర్వాత ఐఎస్ఐ చీఫ్ ఫయాజ్ హమీద్ కాబూల్ వెళ్లి వారికి మార్గదర్శనం చేసి వచ్చారు. అయితే కొద్ది నెలలకే కథ అడ్డం తిరిగింది.

ఆఫ్ఘన్ తరహాలోనే తాము సాయుధ పోరాటం ద్వారా పాకిస్తాన్‌లో కూడా అధికారంలోకి రావాలని ప్రణాళికలు తయారు చేసుకుంది టీటీపీ. ఈ క్రమంలోనే పాకిస్తాన్ మీద దాడులకు తెర తీసింది. ఉగ్రవాదాన్ని సాధనంగా వాడుకుంటే దానితో వారికే ముప్పు పొంచి ఉందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో ఐరాస వేదికగా చేసిన వ్యాఖ్యలు అక్షరాలా నిజమైంది. 1971లో భారత్ చేతిలో ఎదురైన అవమానం ఈ సారి తమ చేతిలో ఎదురవుతుందని గతంలో తాలిబన్లు పాకిస్తాన్‌ను హెచ్చరించారు. తాలిబాన్లను సృష్టించింది పాకిస్థానీ నేతలేనని, అమెరికాకు చెందిన సిఐఎ, తమ దేశానికి చెందిన ఐఎస్ఐ కలసి తాలిబన్‌లకు ఊపిరిపోశాయని అప్పట్లో పాకిస్తాన్ అధ్యక్షుడిగా ఉన్న అసిఫ్ అలీ జర్దారీ అన్నారు. తమ దేశానికి అసలైన శత్రువులు తాలిబన్లని, భారత్ కాదని ఆయన తెలిపారు.

**సరిహద్దు వివాదం**

పాకిస్తాన్– ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య సరిహద్దు వివాదం ఈనాటిది కాదు. అది పాకిస్తాన్ ఏర్పాటుతో వారసత్వంగా వచ్చింది. ఇరు దేశాల మధ్య 2,670 కిలోమీటర్ల పొడవు సరిహద్దు సమస్యగా మారి పోయింది. సరిహద్దులో దాదాపు వేయి అధికారిక చెక్‌పోస్టులు, క్రాస్ పాయింట్లు ఉన్నాయి. వాచ్‌టవర్లు, సీసీకెమెరాలు, డ్రోన్‌లతో నిఘా కొనసాగుతోంది. అయినప్పటికీ ఉగ్రవాద కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌క్వా ప్రావిన్స్‌లోని పష్తూన్ ప్రాంతాలు తమ దేశానికే చెందినవిగా ఆఫ్ఘనిస్తాన్ వాదిస్తోంది. ఇక్కడ టీటీపీ సమాంతర ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. పంజాబ్ ప్రావిన్స్‌లోని డేరా ఘాజీ ఖాన్ ప్రాంతాన్ని కూడా తమదిగానే చెబుతోంది. ఈ పరిణామాలు పాకిస్థాన్ సార్వభౌమత్వాన్నే సవాలు చేయడంతో ఇస్లామాబాద్ పాలకులకు, సైన్యానికి కునుకు పట్టడంలేదు.

ఆఫ్ఘన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టిన తర్వాత 2021 సెప్టెంబర్‌లో సరిహద్దులో కంచె వేసేందుకు పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలకు టీటీపీ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. సరిహద్దులోని పాకిస్తాన్ భద్రతా పోస్టులపై దాడికి దిగింది. దాడిలో ఒకరు మరణించగా.. 11 మంది గాయపడ్డారు. దీనికి ప్రతిస్పందనగా పాక్ దళాలు ఇద్దరు టీటీపీ ఉగ్రవాదులను హతమార్చాయి. అదే నెలలో కాబూల్‌లోని పాక్ ఎంబసీపై కూడా దాడి జరిగింది. అనంతరం టీటీపీ– పాక్ సైన్యానికి మధ్య పలు మార్లు ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కూడా రెండు దేశాల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగాయి.


2021లో ఇమ్రాన్‌ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు పాక్ అధికారులు టీటీపీతో శాంతి చర్చలు జరిపారు. ఆయన సైన్యంతో విభేదించి 2022 ఏప్రిల్‌లో పదవీచ్యుతుడై జైలు పాలయ్యారు. ఆయన హయాంలో తీసుకున్న కీలక నిర్ణయాన్ని పాక్ సైన్యం తీవ్రంగా విమర్శించింది. తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న ఆఫ్ఘన్ జాతీయులపై చర్యలకు ఉపక్రమించింది. సరైన పత్రాలు లేవనే సాకుతో 8 లక్షల మందిని తిప్పి పంపించేసింది. అలాగే ఆఫ్ఘనిస్తాన్‌పై ఆంక్షలను కూడా విధిస్తోంది.

**పరిణామాలను పరిశీలిస్తున్న భారత్**

పాక్–ఆఫ్ఘన్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఆఫ్ఘన్‌లో కర్జాయి, ఘనీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు భారత్ ఆ దేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను చేపట్టింది. తాలిబన్లు మరోసారి అధికారంలోకి రావడంతో ఇవన్నీ నిలిచిపోయాయి. అయితే అక్కడి ఆహార కొరత దృష్ట్యా మానవతా దృక్పథంతో భారత్ సాయం కొనసాగిస్తోంది. తాలిబన్లు భారత్‌తో సంబంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నారు.

గత ఏడాది కాలంలో భారత ప్రభుత్వం తాలిబన్లతో దౌత్యసంభాషణలను ప్రారంభించింది. ముంబైలోని ఆఫ్ఘన్ కాన్సులేట్ నుండి పని చేయడానికి ఒక తాలిబాన్ ప్రతినిధిని అనుమతిం చింది. తాము భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడబోమని తాలిబన్లు ఇప్పటికే హామీ ఇచ్చారు.

ఈ చర్యలు పాకిస్తాన్‌కు మింగుడుపడటం లేదు. కాబుల్ తమకు దూరమవుతోందని ఇస్లామాబాద్ పాలకులు కుతకుతలాడుతున్నారు. పాక్, ఆఫ్ఘన్‌లు భారత్‌తో సరిహద్దులు పంచుకుంటున్న నేపథ్యంలో యుద్ధం తీవ్రమైతే శరణార్థులు, తీవ్రవాదుల వలస తలెత్తే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భారత్ మరింత జాగరూకతతో వ్యవహరిస్తోంది.



**క్రాంతిదేవ్ మిత్ర**
సీనియర్ జర్నలిస్ట్

న్నారు. వీరు ఆఫ్ఘన్ భూభాగం నుంచి కార్యకలాపాలను నిర్వహించడంతో వీరిని కట్టడి చేయడం అసాధ్యంగా మారిపోయింది. అటు పాకిస్తాన్‌లోని ప్రావిన్స్ ఖైబర్ పఖ్తుంక్వాలోని పర్వత ప్రాంతం వజీరిస్తాన్‌లోని పష్తూన్‌లు దశాబ్దాలుగా పాకిస్తాన్ ప్రభుత్వం మీద తిరుగుబాటు బావుటా ఎగరేశారు. పాక్ పాలకులపై పష్తూన్ తహఫ్ఫుజ్ మూవ్‌మెంట్ (పీటీఎం) పోరాడుతోంది. పష్తూన్ జాతీయులు అటు ఆఫ్ఘనిస్తాన్‌లోనూ ఉన్నారు. వారు ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్‌లో సమాంతర ప్రభుత్వం నడుపుతూ పాక్ పాలకుల కంటి మీద నిద్ర కూడా లేకుండా చేస్తున్నారు. ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం — ఉమామహేశ్వరాలయం - యాగంటి

ఏపీలోని నంద్యాల జిల్లాలో కొలువుదీరిన ప్రముఖ శైవ క్షేత్రమే శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయం. ఆహ్లాదకరమైన ప్రకృతి సౌందర్యంతో పరవశింపచేసే పుణ్యక్షేత్రాలలో యాగంటి కూడా ఒకటి. ఇక్కడ శివపార్వతులిద్దరూ ఒకే లింగరూపంలో కనిపించడం ప్రత్యేకత. 15వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్య పాలకుడైన సంగమ వంశానికి చెందిన హరిహర బుక్కరాయలు దీనిని నిర్మించారు. ఇక్కడ ప్రతిష్ఠించిన నంది విగ్రహానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఇది ప్రతి 20 సంవత్సరాలకు ఒక అంగుళం పెరుగుతుందని పురావస్తు శాఖ సైతం ధృవీకరించింది. ఇక్కడి పుష్కరిణిలోని నీటికి ఎన్నో ఔషధ గుణాలున్నాయని నమ్ముతారు.



## కథ — పంతానికి పోతే..!

రామాపురం అనే ఊరిలో రంగయ్య, సోమయ్య అనే ఇద్దరు వ్యక్తులు ఉండేవారు.

ఇద్దరికీ మితిమీరిన పంతం. నేను గొప్ప అంటే.. నేనే గొప్ప అని వాదించుకునేవారు.

ఒకరితో మరొకరికి అస్సలు పడేది కాదు. ఏదో విధంగా ఎప్పుడూ గొడవపడుతూనే ఉండేవారు.

ఆ ఊళ్లో తాగు నీరు దొరకదు. నీరు కావాలంటే ఊరు చివరన ఉన్న వాగుకు వెళ్లాల్సిందే.

కానీ ఆ వాగుకు వెళ్ళాలంటే మాత్రం ఒక కొండను ఎక్కాలి.

ఊళ్లో వాళ్లందరూ కలిసి వాగుకు వెళ్లేందుకు ఆ కొండపైన ఒక చిన్నదారిని ఏర్పాటు చేసుకున్నారు.

వెళ్లడానికి, రావడానికి అదొక్కటే దారి.

కొంచెం పక్కకు జరిగినా కింద పడిపోయేంత ప్రమాదకరంగా ఆ మార్గం ఉంటుంది.

అయితే.. ఒకరోజు రంగయ్య, సోమయ్య ఇద్దరూ నీళ్ల కోసం వాగుకు



## పద్యం

పని తొడవులు వేరు బంగారమొక్కటి
పరగ ఘటలు వేరు ప్రాణమొక్కటి
అరయ తిండ్లు వేరు ఆకలి యొక్కటి
విశ్వదాభిరామ! వినుర వేమ!

**భావం :** వృత్తి కళాకారుని పనితనంలో రూపొందే ఆభరణాలు ఎన్నో రకాలు, కానీ దానికి వాడే మూల వస్తువు బంగారం ఒక్కటే. శరీరాలు వేరు వేరు కాని వాటిలో కదలాడే ప్రాణం ఒక్కటే. ఆహారాలు అనేకమైనా వాటిని కోరే ఆకలి మాత్రం ఒక్కటే అని అర్థం

## శ్లోకం

ఉద్యమేనహి సిద్ధ్యంతి
కార్యాణి న మనోరథైః
నహిసుప్తస్య సింహస్య
ప్రవిశన్తి ముఖేమృగాః

**భావం :** ప్రయత్నం లేకుండా కోరుకున్న పనులు జరగవు. నిద్రిస్తున్న సింహం నోటిలోకి జంతువులు చేరవు. సింహమైనా, శ్రమ పడి శ్రమించవలసిందే.

## జత పరచండి


ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఏపీ | వీలర్ |
| తమిళనాడు | రామేశ్వరం |
| మహారాష్ట్ర | అలియాబెట్ |
| ఒడిశా | సాల్‌సెట్టి |
| గుజరాత్ | శ్రీహరికోట |

జవాబులు : ఏపీ–శ్రీహరికోట, తమిళనాడు–రామేశ్వరం, మహారాష్ట్ర–సాల్‌సెట్టి, ఒడిశా–వీలర్, గుజరాత్–అలియాబెట్

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు




## చంద్రప్రభ సైకియాని

అస్సాం రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, రచయిత్రి, సంఘ సంస్కర్త. కామరూప్ జిల్లాలోని దోయిసింగారి గ్రామంలో 1901 మార్చి 16న జన్మించారు. చిన్నతనం నుంచే ఉద్యమం పట్ల ఆకర్షితు లయ్యారు. 1920–22 సహాయ నిరాకరణోద్యమంలో, 1930–34 మధ్య జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అస్సాంలో స్త్రీవాద ఉద్యమానికి చంద్రప్రభను మార్గదర్శకురాలిగా పరిగణిస్తారు. ఆల్ అస్సాం మహిళా సమితిని స్థాపించి మహిళాభివృద్ధికి పాటుపడ్డారు. 1972 మార్చి 16న తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. సహస్రధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
2. భారతదేశ మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి ఎవరు?
3. ఇటీవల వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన గుకేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఏ అవార్డును ప్రకటించింది?

సమాధానాలు : 1. మధ్యప్రదేశ్ (నర్మదా నది); 2. ప్రతిభా పాటిల్; 3. ఖేల్‌రత్న



వెళ్లాల్సి వచ్చింది.

అప్పటికే నీళ్లకు వెళ్లిన రంగయ్య తిరుగు ప్రయాణమయ్యాడు.

ఇంతలో సోమయ్య కూడా నీటి కోసం బయలుదేరాడు.

ఇద్దరూ ఆ సన్నని మార్గంలో ఎదురుపడ్డారు. ఒకరిని చూసి ఒకరు పక్కకు జరగమని గొడవకు దిగారు.

మాటామాటా పెరిగి కొట్లాడుకున్నారు. ఒకరినొకరు నెట్టుకోవడంతో ఇద్దరూ కొండపై నుంచి కిందపడి కాళ్లు, చేతులు విరగొట్టుకున్నారు. ఇద్దరిలో ఎవరో ఒకరు పంతం వీడినా కాళ్లు, చేతులు దక్కేవని కుమిలిపోయారు. ★

## మెదడుకు మేత



తోలు తియ్యన్నా..
గుండు మింగన్నా..
ఏమిటది?

జవాబు : అరటి పండు

## మంచిమాట




ఓటమి గురువులాంటిది.. ఏం చెయ్యకూడదో, ఎలా చెయ్యకూడదో అది నేర్పుతుంది!




# వారఫలాలు

13-19 జనవరి 2025




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

చిన్ననాటి విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పరిచయాలు విస్తృతమవుతాయి. కాంట్రాక్టులు పొందుతారు. వ్యాపారులు సంస్థలను విస్తరిస్తారు. ఉద్యోగులకు మరింత పురోగతి కనిపిస్తుంది. పారిశ్రామిక వర్గాలకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం. 17,18 తేదీలలో స్వల్ప శారీరక రుగ్మతలు. కుటుంబంలో చికాకులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరించండి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. వ్యాపారులు లాభాలు ఆశించినంతలేక నిరుత్సాహం చెందుతారు. ఉద్యోగులకు మార్పులు ఉంటాయి. కళారంగం వారి కృషి కొంత ఫలిస్తుంది. రచయితలు, సంగీతకళాకారులకు సామాన్యంగా ఉంటుంది. 16,17 తేదీల్లో వాహనయోగం. శుభవార్తలు. విష్ణుధ్యానం చేయండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయం మరింత పెరిగి అవసరాలు తీరతాయి. బంధువుల నుంచి శుభవర్తమానాలు అందుతాయి. కాంట్రాక్టర్ల యత్నాలు సఫలం. ఇంటి నిర్మాణాలపై దృష్టి సారిస్తారు. మీ పట్టుదలకు స్నేహితులు ఆశ్చర్యపోతారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు విస్తరణ కార్యక్రమాలు ముమ్మరం చేస్తారు. ఉద్యోగులకు విధులు అనుకూలిస్తాయి. 18,19 తేదీల్లో వృథా ఖర్చులు, బంధువిరోధాలు. గణేశ్‌స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

పలుకుబడి మరింత పెరుగుతుంది. ఇంటి నిర్మాణ యత్నాలలో కొంత పురోగతిఉంటుంది. వ్యాపారులు భాగస్వాముల నుంచి సహాయ సహకారాలు అందుతాయి. ఉద్యోగులకు పనిభారం నుంచి విముక్తి లభిస్తుంది. రాజకీయవర్గాలకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. రచయితలు, క్రీడాకారులు లక్ష్యాలు సాధిస్తారు.13,14 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితుల నుంచి ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

చిన్ననాటి స్నేహితులతో కష్టసుఖాలు విచారిస్తారు. విద్యార్థులకు భవిష్యత్తుపై భరోసా కలుగుతుంది. ఉద్యోగార్థులకు శుభవార్తలు అందుతాయి. ఉద్యోగులకు విధులు ప్రశాంతంగా సాగుతాయి. పారిశ్రామికవర్గాలకు అన్నివిధాలా అనుకూలం. రచయితలకు విశేషమైన కాలమని చెప్పాలి. 17,18 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. మానసిక ఆందోళన. హనుమాన్ చాలీసా పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆత్మీయులతో మరిన్ని ముఖ్య విషయాలు చర్చిస్తారు. కుటుంబంలో శుభకార్యాలపై నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులకు లాభాలు మరింత ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులకు కీలక సమాచారం అందుతుంది. రాజకీయవేత్తలకు ఆహ్వానాలు రాగలవు. క్రీడాకారులు, సంగీతకళాకారులకు ఊహించని అవకాశాలు. 15,16 తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో సమస్యలు.. శివాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

మీ నిర్ణయాలపై బంధువులు సంతృప్తి వ్యక్తం చేస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. ఉద్యోగులకు పని ఒత్తిడులు తొలగుతాయి. రాజకీయవర్గాలకు కొత్త ఆశలు చిగురిస్తాయి. క్రీడాకారులు, రచయిత లకు వృథా ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. 14,15 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువిరోధాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

చిన్ననాటి స్నేహితులతో కష్టసుఖాలు పంచుకుంటారు. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. వ్యాపారులకు నూతన పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు కొత్త అవకాశాలు లభించే సూచనలు. పారిశ్రామికవర్గాల కృషి ఫలిస్తుంది. రచయితలు, క్రీడాకారులకు మరింత ఉత్సాహం. 14,15 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువిరోధాలు. దేవీస్తుతి మంచిది.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

రాబడి ఆశాజనకంగా ఉంటుంది. ముఖ్య కార్యక్రమాలను శ్రమకోర్చి పూర్తి చేస్తారు. బంధువులను కలుసుకుని మరింత ఉత్సాహంగా గడుపుతారు. ఉద్యోగులకు అనుకోని బాధ్యతలు లభిస్తాయి. రాజకీయవర్గాల సేవలకు విశేష గుర్తింపు రాగలదు. రచయితలు, సంగీత కళాకారులకు గతం కంటే మెరుగ్గా ఉంటుంది. 16,17 తేదీల్లో ధనవ్యయం. శారీరక రుగ్మతలు. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కుటుంబసభ్యుల ఆరోగ్యం కుదుటపడి ఊరట చెందుతారు. దేవాలయాలు సందర్శిస్తారు. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ఒత్తిడులు తొలగుతాయి. కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. పరిశోధకులు, క్రీడాకారులు గందరగోళం నుంచి బయటపడతారు. 18,19 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్యభంగం. ఆంజనేయ స్వామి దండకం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగార్థులకు సంతోషకర సమాచారం అందుతుంది. జీవితాశయం నెరవేరుతుంది.వ్యాపారులకు ఆశించిన లాభాలు అందుతాయి. పారిశ్రామిక వర్గాలకు అంచనాలు నిజమవుతాయి. కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 14,15 తేదీల్లో కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. లక్ష్మీ నృసింహస్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

మీ గౌరవప్రతిష్ఠలు మరింత పెరుగు తాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆస్తి వ్యవహారాలలో కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. తండ్రి తరఫు వారినుంచి శుభవార్తలు. వ్యాపారులు అవరోధాలు అధిగమిస్తారు. ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుంది. కళాకారులు అనుకున్న అవకాశాలు దక్కించుకుంటారు. క్రీడా కారులకు గతం కంటే మెరుగైన పరిస్థితులు ఉంటాయి. 17,18 తేదీల్లో మానసిక అశాంతి. ఆదిత్య హృదయం పఠించండి.

# పదరసం-496

### ఆధారాలు

**అడ్డం**

1) తాయిలాన్ని గుడ్డలో ఉంచి పళ్లతో కొరికి ఇతర పిల్లలకివ్వడం (5)

4) తిరగబడ్డ దైవం (3)

6) ఏడడుగులు తడబడ్డాయి (4)

8) అటు నుంచి నింద / నేరం మోపుట (4)

9) దుర్యోధనుడు,దుశ్శాసనుడు,కర్ణుడు,శకుని – వీరి నలుగురినీ కలిపి ఇలా అంటారు (6)

11) విశిష్టాద్వైతమును ప్రతిపాదించిన మహనీయులు (అటునుంచి) (5)

12) చక్రవర్తులు తిరగబడ్డారు (4)

13) ప్రణవాక్షరం (1)

14) క్షామం (3)

16) పీచు (2)

18) అంతర్గత విభేదాలు (5)

19) తిరగబడ్డ యశస్సు, గొప్పతనం (2)

20) కేరళకు చెందిన నృత్య కళారీతి (4)

**నిలువు**

1) ప్రత్యేక ప్రయోజనానికై పుట్టిన గొప్పవారు (6)

2) జగద్విఖ్యాతమైన త్యాగరాజ కీర్తన (9)

3) తృటి (2)

4) అంతులేని మూడవ తిథి (2)

5) గుడి (4)

7) తోడుగా ఉండేవారు / పనిచేయువారు (5)

9) వ్యర్థం (3)


10) పైకొచ్చిన పతాక స్థాయి దశ (4)

14) డబ్బు మొదలైన వాటి విషయంలో చూపే అత్యాశ (3)

15) మనిషి మాటలను అనుకరించగలిగే ఒక పక్షి (3)

16) అందరికీ కావలసిన మంచి వ్యక్తిని "తలలో.... వంటివాడు" అంటారు (3)

17) ధ్వని (3)



### పదరసం - 495 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తా[1] | త్సా | రం[2] | | వ[3] | | ఈ[4] | స | డిం | పు[5] |
| ప | | అం | | కో[6] | పె[7] | ల | | | త్త |
| త్ర[8] | యం | బ | కం[9] | | ల | | అం[10] | గ[11] | డి |
| యం | | | క[12] | ర | క్కా | య | | జ | |
| | ని[13] | ద్రా[14] | ణం | | య | | దు[15] | ఈ | రు |
| జ[16] | | క్షా | | అ[17] | | జో[18] | | త | |
| న | | రా[19] | క | ల | | గి[20] | జి | గా | డు |
| ని[21] | య[22] | మం | | క | | జో | | ళ్ళు | |
| | వ్వ | | అ[23] | నం | త | గి | రి[24] | | బ[25] |
| ఆ[26] | నం | దం | | ద | | | క్క[27] | మ్మ | స |





*With Best Compliments from :*

SVC
PROJECTS PRIVATE LIMITED

**SVC Projects Private Limited**

**CIVIL, ELECTRICAL, AIR CONDITIONING ENGINEERS & CONTRACTORS**

No. 402, Dwaraka Plaza, Dwarakanagar, Visakhapatnam-530016
Phone : 2551265, 2793600, 2792346, e-mail : corporate@svcprojects.com




స్వామి వివేకానంద జయంతి
(జనవరి 12) &
మకర సంక్రాంతి
శుభాకాంక్షలు...
DR. R. RAVINDRANATH REDDY
BJP State Executive Member,
Telangana
DR.R.PARIJATHAM
MD.DGO
RAHUL
MULTI SPECIALITY HOSPITAL
DR. MANISHA REDDY
MBBS, MD, IDPCCM
PAEDIATRICS & GOLD MEDALIST
Regd. No. 0471
DR. HARIN REDDY ILLURI
MBBS, MS, FMAS, GENERAL&
Laparoscopic Surgeon)
Regd. No. 08900
SERVING TO THE PEOPLE SINCE 45 YEARS
RAHUL MULTI SPECIALITY HOSPITAL
KOTHAKOTA - 509381 , Wanaparthy Dist.

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 12



# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.300/-





వెల : ₹.300/-





వెల : ₹.100/-





వెల : ₹.360/-




వెల : ₹.200/-





వెల : ₹.499/-





వెల : ₹.300/-





వెల : ₹.120/-





వెల : ₹.300/-




వెల : ₹.250/-





వెల : ₹.350/-




వెల : ₹.799/-




వెల :₹.399/-




వెల : ₹.549/-




వెల : ₹.400/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిస్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ – 2. 8333812687